
RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 29 అక్టోబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:125

## రాష్ట్రంలోని అన్ని డ్యామ్ లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించిన సీఎం





హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ లేఖపై సమీక్షలో ఉన్నతాధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖను పంపిన కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్

లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించిన సీఎం

ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం.

లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి%ొ% ప్రాజెక్టువారీగా అనాలసిస్ చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి

రాష్ట్రంలోని అన్ని డ్యామ్ లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించిన సీఎం

సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సమీక్షలో చర్చించిన సీఎం

బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు సూచించిన సీఎం

ప్రాజెక్టులవారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా%ొ% తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించిన సీఎం.









హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్ నల్లకుంట శంకర మఠంలో శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామి వారిని మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ."ధర్మ విజయ యాత్ర" లో భాగంగా హైదరాబాద్ కు విచ్చేసిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామి వారు.ఈ సందర్భంగా వేములవాడ ఆలయ అభివృద్ధి వివరాలను భారతీస్వామివారికి వివరించిన సీఎం.

పాల్గొన్న భుత్వ విప్ ఆది శ్రీనివాస్.

## మొ0థా తుఫాన్ ప్రభావం తో పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి

.... పత్తి తేమ శాతం 20 వరకు ఉన్నప్పటికి కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి...

....రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల

....సీసీఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభం

....సోమవారం నాడు 72 జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోళ్లు

....784 రైతులకు చెందిన 1623 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు

.....పత్తి క్వింటా మద్దతు ధర 8110 రూపాయలు

.....తేమ శాతం ఎక్కువ ఉన్నప్పటికి పత్తి పంట కొనాలని కేంద్ర ప్రభుత్వానికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి

....తేమ శాతం విషయంలో పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి...మంత్రి తుమ్మల

..... కపాస్ కిసాన్ యాప్ లో పత్తి రైతులు నమోదు చేసుకోవాలి

....సమస్యలు ఉంటే పత్తి రైతులు టోల్ ఫ్రీ నెంబర్ లో సంప్రదించవచ్చు...మంత్రి తుమ్మల



... మొ0థా తుఫాన్ కారణంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు విజ్ఞప్తి చేశారు.సచివాలయంలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో ఖమ్మం మంచిర్యాల కామారెడ్డి నల్గొండ వరంగల్ కరీంనగర్ నిజామాబాద్ రైతులతో మంత్రి తుమ్మల మాట్లాడి వారి సందేహాలు నివృత్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ

తుఫాన్ ప్రభావంతో చేతి కందిన పత్తి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తేమ శాతం 12 శాతం మించకుండా చూడాలని కోరారు.మారిన వాతావరణ పరిస్థితులు దృష్ట్యా తేమ శాతం 20 వరకు ఉన్నప్పటికి పత్తి కొనుగోళ్లు జరపాలని మంత్రి తుమ్మల కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

...ఈ వానాకాలం సీజన్ పత్తి కొనుగోళ్లు సీసీఐ ప్రారంభించింది.సోమవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా 72 జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోళ్లు ప్రారంబించారు.784 మంది రైతులకు చెందిన 1623 క్వింటాళ్ల పత్తి తొలిరోజు కొనుగోలు చేశారు. పత్తి కొనుగోళ్లకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 318 జిన్నింగ్ మిల్లులు నోటిఫై చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా 45 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా 28 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వస్తుందని అంచనాలు.ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా పత్తి దిగుబడులు తగ్గడం ,మారిన వాతావరణ పరిస్థితులు దృష్ట్యా తేమ శాతం విషయంలో 12 శాతం పైగా ఉన్న పత్తినీ కూడా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు జరపాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్ కు లేఖ రాశారు.

...తేమ విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి..

పత్తి రైతులు తేమ విషయంలో 12 శాతం మించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తేమ విషయంలో అప్రమత్తంగా లేకపోతే మద్దతు ధర దక్కక రైతులు నష్ట పోతారని మంత్రి తుమ్మల తెలిపారు.

....రైతులు కపాస్ కిసాన్ యాప్ సద్వినియగం చేసుకోవాలి

....పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారిక బృందాలు జిల్లాలో పర్యటించి ఏ ఈవో లు మార్కెట్ సెక్రటరీలు ,జిల్లా మార్కెటింగ్ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటారని మంత్రి తుమ్మల ప్రకటించారు.రైతులు యాప్ లో నమోదు చేసుకుంటే పత్తి అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని తెలిపారు.

....టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

పత్తి రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా రైతుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 5779 కి కాల్ చేయొచ్చని మంత్రి తుమ్మల ప్రకటించారు.పత్తి రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునేలా ప్రజా ప్రభుత్వం లో అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి రైతులు పత్తి అమ్ముకునేలా సీసీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

....నేటి నుంచి సోయాబీన్ కొనుగోళ్లు

....నేటి నుంచి సోయాబీన్ కొనుగోళ్లు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

ప్రైస్ సపోర్ట్ స్కీమ్ లో మొక్కజొన్న జొన్నలు చేర్చాలని సోయా పై ఉన్న పరిమితులు ఎత్తి వేయాలని మంత్రి తుమ్మల కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు

## తుఫాన్ పై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి ఏపీపై మొంథా తుఫాను ప్రభావంపై ఆర్టీజీఎస్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, వి.అనిత, పి. నారాయణ, సీఎస్ విజయానంద్, వివిధశాఖల అధికారులు హ జరయ్యారు. ప్రస్తుతం తుఫాను తీరానికి దగ్గరగా వస్తోందని.. కోస్తాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం ప్రారంభమైందని అధికారులు వివరించారు. కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీరప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఉందని చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. గతంలో వచ్చిన తుఫానుల నష్టాన్ని బేరీజు వేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుఫాను తీరం దాటే కాకినాడ, ఆ పరిసర ప్రాంతాలకు రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్,ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశాలు ఇచ్చారు. గాలులు, వర్ష తీవ్రతను ముందుగానే అంచనా వేసి అందుకు తగినట్టుగా జాగ్రత్త వహించాలని సూచనలు ఇచ్చారు. విశాఖ, ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సీఎంకు అధికారులు తెలిపారు.ఇప్పటికే తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లను పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని సీఎస్ విజయానంద్ వివరించారు.

## హరీష్ రావును పరామర్శించిన కేసీఆర్



హైదరాబాద్, అక్టోబరు 28 తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కుటుంబంలో విషాదం నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హరీష్ రావు తండ్రి మృతిపై బీఆర్ఎస్ పార్టీ నేతలు సంతాపం తెలుపుతున్నారు. హరీష్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన్నీరు సత్యనారాయణ పార్థివదేహం సందర్శనార్థం హైదరాబాద్‌లోని వారి స్వగృహం క్రిన్స్ విల్లాస్‌లో ఉంచుతున్నట్లు పార్టీ తెలిపింది. ఈ రోజు మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం..

తన బావ తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తన 7వ సోదరి, అక్క లక్ష్మి భర్త.. మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తండ్రి, తన్నీరు సత్యనారాయణ. బావతో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ స్మరించుకుని, వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రార్థించారు.సమాచారం తెలిసిన వెంటనే హరీష్ రావుకు ఫోన్ చేసి పరామర్శించారు. హరీష్ కుటుంబ సభ్యులను కేసీఆర్ ఫోన్లో ఓదార్చి... తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరికాసేపట్లో హరీష్ రావు నివాసానికి వెళ్లి, తన్నీరు సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించనున్నారు. తన సోదరి లక్ష్మిని, హరీష్ రావు కుటుంబ సభ్యులను కేసీఆర్ ఓదార్చనున్నారు

లోకేష్ సంతాపం

తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హరీశ్ రావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ, "తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ గారి మృతి బాధాకరం. వారికి అశ్రు నివాళులు అర్పిస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారుహరీశ్ రావు కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ కష్టకాలంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

జగన్ ఫోన్

తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ సంతాపం తెలియజేశారు. జగన్... హరీశ్ రావుకు ఫోన్ చేసి పరామర్శించారుసత్యనారాయణ కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించారు. హరీశ్ రావును జగన్ ఫోన్‌లో పరామర్శించారని వైసీపీ తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా తెలిపింది. సత్యనారాయణ మృతి విషయం తెలియగానే జగన్ ఉదయం తన 'ఎక్స్' ఖాతా వేదికగా విచారం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాలు రద్దు

తన్నీరు సత్యనారాయణరావు మంగళవారం ఉదయం కన్నుమూశారు. హైదరాబాద్‌లోని క్రిన్స్‌విల్లాస్‌లో ప్రజల సందర్శనార్థం ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. మరోవైపు, సత్యనారాయణ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాలను ఆ పార్టీ రద్దు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు.

ప్రజాబలం

29 అక్టోబర్ 2025 బుధవారం

# సెక్స్ వార్ ఫేర్...

టెక్నాలజీ పెరిగేకొద్దీ.. శత్రువుని దెబ్బతీసేందుకు.. వారి రహస్యాలను దొంగిలించే పద్ధతి మారుతుంది. అలా.. ఇప్పుడు కొత్తగా ట్రెండింగ్‌లోకి వచ్చిందే.. సెక్స్ వార్ ఫేర్. ఎస్.. సిలికాన్ వ్యాలీలో నడుస్తున్న సరికొత్త గూఢచర్యం ఇది. వలపు వల విసిరి.. దిగ్గజ టెక్ కంపెనీల ట్రేడ్ సీక్రెట్లని దొంగిలించేస్తున్నారు. దిగ్గజ టెక్ కంపెనీలన్నీ ఉండే.. సిలికాన్ వ్యాలీలో.. అకస్మాత్తుగా సెక్స్ వార్‌ఫేర్ పెరిగిపోయింది. చైనా, రష్యాకు చెందిన ఆపరేటర్లు.. టెక్ కంపెనీల్లోకి చొరబడేందుకు, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను ప్రలోభ పెట్టేందుకు, అక్కడి ట్రేడ్ సీక్రెట్స్‌ని.. దొంగిలించేందుకు అందమైన, ఆకర్షణీయమైన మహిళలను వాడుతున్నట్లు తేలింది. ఇదే.. ఇప్పుడు అందరినీ షాక్‌కి గురిచేస్తోంది. అంతేకాదు.. ఓ గూఢచారి మహిళ.. ఓ టెకీని పెళ్లి కూడా చేసుకుంది. ఆమెను.. అతను ఓ మీటింగ్‌లో కలిశాడు. ఆమె అందమైనదే కాదు.. ఎంతో తెలివైంది కూడా. అతనంటే నిజంగానే ఎంతో ప్రేమ ఉన్నట్లు, ఇష్టం ఉన్నట్లు నమ్మించింది. కొన్నేళ్ల తర్వాత.. ఆమె ఓ ఇంటలిజెన్స్ ఆపరేషన్‌లో భాగమని, అమెరికా వాడే టెక్నాలజీ నుంచి అనేక రహస్యాలను తెలుసుకునేందుకు వచ్చిందని.. తెలుసుకున్నాడు. ఇదే.. ఇప్పుడు సిలికాన్ వ్యాలీలో నడుస్తున్న లేటెస్ట్ స్పై ఆపరేషన్. ఎరగా అందమైన, ఆకర్షణీయమైన మహిళలు. చైనా, రష్యాకు చెందిన కొందరు ఆపరేటర్లు.. అమెరికా టెక్ కంపెనీల్లోకి చొరబడి, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను ప్రలోభపెట్టేందుకు అందమైన మహిళల్ని ఎరగా వాడుతున్నట్లు తేలింది. కొన్ని సందర్భాల్లో.. ఆ గూఢచారి మహిళలు.. తమ టార్గెట్లను పెళ్లి కూడా చేసుకుంటారు. టెక్నాలజీపరమైన రహస్యాలను దొంగిలించే క్రమంలో.. ఎక్కువ కాలం వారితో ఉండాల్సి వచ్చినప్పుడు.. పిల్లలను కూడా కంటారు. అందుకోసమే.. ఇంటలిజెన్స్ ఎక్స్‌పర్ట్స్ దీనిని సెక్స్ వార్‌ఫేర్ అని పిలుస్తున్నారు. ఇదంతా.. టెక్ ప్రపంచంలో పెరుగుతున్న అమెరికా ఆధిపత్యానికి ముప్పును సూచిస్తోందని చెబుతున్నారు. చైనాలో పెట్టుబడులు పెట్టే.. అమెరికా కంపెనీలకు సలహాలు ఇచ్చే నిపుణులు.. దీనిని గమనించారు. లింక్డ్ ఇన్ లాంటి ప్లాట్ ఫామ్స్‌లో.. అందమైన యువతుల నుంచి తమకు రిక్వెస్ట్‌లు వస్తున్నాయంటున్నారు. ఈ మధ్యకాలంలో సిలికాన్ వ్యాలీలో ఈ తరహా గూఢచర్యం బాగా పెరిగిందని కౌంటర్ ఇంటలిజెన్స్ నిపుణులు చెబుతున్నారు. ఇటీవల.. చైనా పెట్టుబడి నష్టాలపై వర్జీనియాలో జరిగిన వ్యాపార సమావేశంలోనూ.. ఇద్దరు ఆకర్షణీయమైన చైనీస్ లేడీస్ ప్రవేశించడానికి ప్రయత్నించినట్లు గుర్తించారు. ఇది.. కచ్చితంగా అమెరికా ఇంటలిజెన్స్ వైఫల్యమే అంటున్నారు. టెక్ కంపెనీల సీక్రెట్స్ దొంగిలిస్తున్న గూఢచారులు. అయితే.. సెక్స్ బేస్డ్ గూఢచర్యం ఇప్పుడున్న ముప్పులో ఓ పార్ట్ మాత్రమే. యూఎస్ బిజినెస్ ప్లాన్స్‌ని సేకరించేందుకు.. చైనా అమెరికా గడ్డపై స్టార్టప్ కాంపిటీషన్స్ నిర్వహిస్తోంది. ఈ ఆపరేషన్‌కి.. రష్యా, చైనా.. తమ దేశ పౌరులు, పెట్టుబడిదారులు, విద్యావేత్తలు, క్రిప్టో అనలిస్టులను.. అనధికార నిఘా ఏజెంట్లుగా వాడుతుండటం వల్ల.. ఈ కార్యకలాపాలను గుర్తించడం కష్టతరమవుతోందని నిపుణులు అంటున్నారు. మరోవైపు.. అందమైన తమ దేశపు మహిళలకు.. ఓ టార్గెట్‌ని సెలక్ట్ చేయడం, వారిని పెళ్లి చేసుకోవడం.. ఓ లక్ష్యంతో పిల్లల్ని కనడం, జీవితాంతం.. టెక్ సీక్రెట్స్ సేకరించే ఆపరేషన్ నిర్వహించడం లాంటివి చేస్తున్నారు. ఈ రకంగా చేయడం వల్ల.. అస్సలు అనుమానమే వచ్చే పరిస్థితి లేదంటున్నారు. ఈ విధంగా.. మేధో సంపత్తిని దొంగిలించేందుకు.. ఏడాదికి 600 బిలియన్ డాలర్ల దాకా ఖర్చవుతోంది. ఇదంతా.. ఎక్కువగా చైనా నుంచే జరుగుతోంది. స్టార్టప్‌లు.. చైనా ఇన్వెస్టర్లతో తమ బిజినెస్ ప్లాన్స్‌ని పంచుకుంటే.. రహస్యాలను కోల్పోయే ప్రమాదం ఉంది. లేనిపక్షంలో.. వాళ్లు చైనాకే వెళ్లాల్సి వచ్చే ప్రమాదం కూడా ఉంది. భవిష్యత్తుల్లో అమెరికా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదా? సిలికాన్ వ్యాలీ.. ఇప్పుడు సాఫ్ట్ ఎకనమిక్ గూఢచర్యానికి కేంద్రంగా మారింది. టెక్నాలజీతో పాటు ట్రేడ్ సీక్రెట్స్‌ని కూడా టార్గెట్‌గా చేసుకుంది. చైనా దీనిని.. డ్రాఫ్ట్‌గా పిలుస్తోంది. యూఎస్ యాక్సెస్‌ని నిరోధించేందుకు.. డీవోడీ నిధులతో కూడిన స్టార్టప్‌లలో వాటాలు కొనుగోలు చేస్తోంది. సిలికాన్ వ్యాలీ ఓపెన్ కల్చర్ కూడా గూఢచారులు ఎంట్రీ ఇచ్చేందుకు.. రూట్ క్లియర్ చేస్తోంది. సౌత్ కొరియా, ఇజ్రాయెల్ లాంటి అమెరికా మిత్రదేశాలు కూడా.. సైలెంట్‌గా తమకు కావాల్సిన సమాచారాన్ని సేకరిస్తుంటాయని.. ఇంటలిజెన్స్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. 2017లో రష్యన్ కాన్సులేట్ మూసివేసిన తర్వాత కూడా.. రష్యా హనీపాట్స్, మధ్యవర్తులను ఉపయోగిస్తోంది. ఇక.. చైనా అయితే.. టెక్నాలజీ, ఐపీ అడ్రస్‌ల కోసం.. ఓ భారీ వలనే విసురుతోంది. ఈ విషయంలో.. యూఎస్ కౌంటర్ ఇంటలిజెన్స్ అనేక అడ్డంకులను ఎదుర్కొంటోంది. ఎందుకంటే.. స్టార్టప్స్ తరచుగా బెదిరింపులను తక్కువగా రిపోర్ట్ చేస్తాయ్. మరోవైపు.. సిలికాన్ వ్యాలీలోని ఓపెన్ కల్చర్.. స్పై ఆపరేషన్లను సులభతరం చేస్తోంది. అందువల్లే.. చైనా, రష్యా.. హనీ ట్రాప్ పద్ధతుల్లో.. దిగ్గజ టెక్ కంపెనీల నుంచి ట్రేడ్ సీక్రెట్స్ దొంగిలిస్తున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయ్. బడా టెక్ కంపెనీల్లో.. విలువైన సమాచారాన్ని యాక్సెస్ చేయగలిగే వారిని.. ప్రేమలోకి దించడం గానీ, వలపు వల విసరడం గానీ చేసి.. తమకు కావాల్సిన సమాచారాన్ని రాబట్టుకుంటున్నారు. తమ సంబంధాలతో.. మేధో సంపత్తి, మిలటరీ టెక్నాలజీతో పాటు ఇతర రహస్య సమాచారాన్ని దొంగిలించడమే లక్ష్యంగా.. గూఢచర్యం చేస్తున్నారు. చైనా, రష్యా సిలికాన్ వ్యాలీనే సెలక్ట్ చేసుకోవడానికి ఓ రీజన్ ఉంది. ఇక్కడ.. సెమీ కండక్టర్ల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ దాకా.. కీలకమైన టెక్నాలజీలన్నింటిని.. సిలికాన్ వ్యాలీ సెంటర్‌గా ఉంది. ఇలా.. మేధో సంపత్తి దొంగతనం ద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థకు.. ఏడాదికి కొన్ని వందల బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతోందని చెబుతున్నారు. చైనాకు చెందిన వారి వీసాలను రద్దు చేస్తున్న అమెరికా. హనీ ట్రాప్, సెక్స్ వార్‌ఫేర్ లాంటి గూఢచర్య పద్ధతులు.. టెక్ కంపెనీల్లో ఇంటర్నల్ టెన్షన్స్‌ని పెంచుతాయ్. సంస్థలకు తీవ్రమైన ఆర్థిక, జాతీయ భద్రతా నష్టాలను కలిగిస్తాయ్. ఇలాంటి ఎన్నో రిపోర్ట్స్, న్యూస్.. పబ్లిక్ డొమైన్‌లో ఉన్నప్పటికీ.. జనంలో చర్చ జరిగినప్పటికీ.. గూఢచర్యాన్ని ఆపడం కష్టమవుతుంది. ఎందుకంటే.. స్పై ఆపరేషన్లన్నీ.. చాలా సీక్రెట్‌గా జరుగుతుంటాయ్. దొంగిలించబడిన మేధో సంపత్తితో.. విదేశీ ప్రత్యర్థులు.. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఖర్చు లేకుండా.. దాదాపు ఒకే తరహా ఉత్పత్తులను తక్కువ ధరకు విక్రయిస్తారు. దీనివల్ల.. అమెరికన్ కంపెనీల మార్కెట్ వాటా తగ్గిపోతుంది. మిలటరీకి సంబంధించిన సున్నితమైన టెక్నాలజీ దొంగిలించడం వల్ల.. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతుంది. ఎఫ్ బీఐ తో పాటు ఇతర గూఢచార సంస్థలు.. సిలికాన్ వ్యాలీతో పాటు తమ డిఫెన్స్ పరిశ్రమలపైనా నిఘా పెంచాయి. ముఖ్యంగా.. ఈ తరహా సరికొత్త వార్‌ఫేర్‌ని నిరోధించేందుకు చురుగ్గా పనిచేస్తున్నాయ్. ఇప్పటికే.. చైనాకు చెందిన విద్యార్థులు, పరిశోధకులు గూఢచార కార్యకలాపాలు చేస్తున్నారని అనుమానం వచ్చిన వారి వీసాలను అమెరికా రద్దు చేసింది. విదేశీ గూఢచారుల నుంచి అమెరికన్ ఆస్తులను కాపాడుకునేందుకు ప్రయత్నాలు. మరోవైపు.. దిగ్గజ టెక్ కంపెనీలన్నీ.. ఉద్యోగులతో పాటు కొత్తగా జాబ్స్ కోసం అప్లై చేసిన వారికి సంబంధించి.. తనిఖీలను కఠినతరం చేశాయ్. చైనా లింకులున్న వారి పట్ల మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయ్. ముఖ్యంగా.. సైబర్ చొరబాట్లను అరికట్టేందుకు.. కంప్యూటర్ భద్రతా వ్యవస్థలను పటిష్టం చేస్తున్నాయ్. తమ సిబ్బందికి కూడా హనీ ట్రాప్ లాంటి గూఢచర్య వ్యూహాలపై అవగాహన కల్పించేందుకు.. ప్రత్యేక సెషన్స్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో హనీ ట్రాప్ ప్రయత్నాలను గుర్తించేందుకు ఏఐ, మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను డెలవప్ చేస్తున్నారు. విదేశీ గూఢచారుల నుంచి అమెరికన్ ఆస్తులను, మేధో సంపత్తిని, టెక్నాలజీని కాపాడుకునేందుకు.. అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు

# మీ దృష్టి, మీ తెలంగాణ:

## తెలంగాణ రైజింగ్ విజన్ 2047

## రాష్ట్ర భవిష్యత్తు రూపకల్పనలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం

హైదరాబాద్, అక్టోబర్ 2025 : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు రూపకల్పనలో ప్రతి పౌరుడి స్వరాన్ని ప్రతిబింబించే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వే'ను ప్రారంభించింది. ఈ సర్వే ప్రజల ఆలోచనలు, కలలు, ప్రాధాన్యతలను సేకరించి, రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధికి పునాదులు వేయాలన్న సంకల్పంతో రూపొందించబడింది.

గత వారం ప్రారంభమైన ఈ సర్వేకు రాష్ట్రవ్యాప్తంగా విశేషమైన స్పందన లభిస్తోంది. వేలాది మంది ఇప్పటికే తమ అభిప్రాయాలు, సూచనలు పంచుకొని, భారత స్వాతంత్ర్యానికి 100 సంవత్సరాలు పూర్తికానున్న 2047 నాటికి తెలంగాణ ఎలా ఉండాలి అన్న దానిపై తమ దృష్టిని తెలియజేశారు.

ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం :

ప్రతి గ్రామం, పట్టణం, నగరంలోని ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా ఒక ప్రగతిశీల, సుస్థిర, సమానత్వ తెలంగాణ కోసం సమగ్ర మార్గపటాన్ని రూపొందించడం.సర్వే ద్వారా ప్రజలు విద్య, ఉపాధి, ఆవిష్కరణ, మహిళా సాధికారత, ఆరోగ్యం, పచ్చదనం, జీవన ప్రమాణాలు వంటి కీలక రంగాలపై తమ ఆలోచనలు పంచుకుంటున్నారు.

అధికారుల నివేదన:

"ఇది కేవలం పాలసీ ప్రణాళిక మాత్రమే కాదు ఇ తెలంగాణ భవిష్యత్తును ప్రజలే ఊహించి నిర్మించుకునే ఉద్యమం. ఇప్పటికే పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఇంకా పాల్గొనని పౌరులు తప్పక తమ ఆలోచనలు, సూచనలు పంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం."

ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సులభంగా అందుబాటులో ఉంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు, మెట్రో స్టేషన్లు, విద్యాసంస్థలు, పౌర ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన QR కోడ్‌లను స్కాన్ చేసి లేదా www.telangana.gov.in/telanganarising వెబ్‌సైట్‌ను సందర్శించి పాల్గొనవచ్చు.

సర్వేలో పాల్గొనడానికి గడువు నవంబర్ 1, 2025 వరకు పొడిగించబడింది.

మీ ఆలోచన, మీ స్వరం ఇ తెలంగాణ 2047 దిశను నిర్ణయించగల శక్తి మీ చేతుల్లోనే ఉంది. ఈరోజే పాల్గొని, భవిష్యత్తు తెలంగాణ నిర్మాణంలో మీ ముద్ర వేయండి

# మేము నరేంద్ర మోదీ తో పాటే ఉంటాము

## మా ఆత్మగౌరవాన్ని కాపాడింది ఆయనే

## మా ఆత్మగౌరవం పై దాడిచేస్తే మేము ఎవరినైనా వ్యతిరేకిస్తాము

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కామెంట్స్

సుప్రీం కోర్ట్ జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ నవంబర్ 1వ తేదీనాడు హైదరాబాదులో జరగబోయే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన విజయవంతం చేయాలని కోరుతూ మల్కాజిగిరి నియోజకవర్గం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత న్యాయమూర్తి జస్టిస్ గావాయి పై దాడి జరిగినప్పుడు సుప్రీంకోర్టు దీన్ని సుమోటోగా ఎందుకు తీసుకోలేదని పోలీసులు ఎందుకు సుమోటో కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. దాడిని ఖండించిన రాజకీయ పక్షాలు దాడి చేసిన వ్యక్తిపై చేయాలని ఎందుకు డిమాండ్ చేయడం లేదని, ఇలాంటి రాజకీయానికి మేము వ్యతిరేకమని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ పై నేషనల్ రాల్ కేసులు అయినప్పుడు దేశవ్యాప్తంగా నిరసనలు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీ, జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఎందుకు నిరసనలు చేయడం లేదు అని ప్రశ్నించారు.

# తుఫాన్ ముంపు బాధితులకు అక్షయ పాత్ర ఆహారం పంపిణీ కి సన్నద్ధం..

## పునరావాస కేంద్రాలకు అన్న క్యాంటీన్ ద్వార ఆహారం పంపిణీ.




సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు మంగళగిరి హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ , అన్నా కాంటీన్ ద్వారా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఆహార పంపిణీ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆంధ్ర రీజియన్ ఉపాధ్యక్షులు విలాస దాస తెలిపారు. మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు అక్షయ పాత్ర అవరణ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రాలు కృష్ణా, ఎన్టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఏలూరు, కోనసీమ జిల్లాల్లో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ ఆహార సేవా కార్యక్రమాలు ప్రభుత్వము చేపట్టిన ముందస్తు చర్యలు (మంథా) లో భాగం గా తుఫాన్ ప్రభావం ఎదురయ్యే అవకాశం నేపథ్యంలో పునరావాస కేంద్రాల్లో ప్రజలకు సమయానికి పోషకమైన ఆహారం పంపిణీ ప్రారంభించటం జరిగింది అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆహార పంపిణీ కార్యక్రమాలను మరింత విస్తరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# తుఫాను పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే యార్లగడ్డ

గన్నవరం మండలం కేసరపల్లి లోని ఎస్టి కాలనీలో ఎంపీపీ స్కూల్లో ఏర్పాటుచేసిన తుఫాను పునరావాస కేంద్రంలోని పునరావాసం పొందుతున్న మోంతా తుఫాను బాధితులను శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా తుఫాను బాధితులతో మాట్లాడుతూ తుఫాన్ ఎన్ని రోజులు వచ్చినా గవర్నమెంట్ నిధులతోపాటు నా సొంత నిధులతో మీ అందరికీ కావాల్సిన ఏర్పాట్లు భోజన వసతి సదుపాయాలు కల్పిస్తానని తుఫాన్ పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు ఎమ్మెల్యే యార్లగడ్డ హామీ ఇచ్చారు.తరువాత అనంతరం పునరావాసం పొందుతున్న ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ

నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన తుఫాను పునరావస కేంద్రాలను పరిశీలించడం జరిగింది. దేవుడి దయవల్ల మన నియోజకవర్గానికి తుఫాన్ ప్రభావం అంతగా లేదు. నియోజకవర్గంలో జడ్పీ హైస్కూలు, గౌడ్ పేట, కేసరపల్లి, చనుపల్లి వారి గూడెం ఏరియాలలో తుఫాను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు వసతి భోజనం త్రాగునీరు వైద్యము అందించబడుతుంది..

గతంలో వరదలు సంభవించినప్పుడు నా సొంత నిధులు సుమారు 2 కోట్లు వెచ్చించి వరద బాధితులకు భోజన సదుపాయాలు కల్పించాను.. తుఫాను తీవ్రత బహుశా ఎక్కువైతే ఎదుర్కొనే దిశగా అధికారులను ముమ్మరం చేయడం జరిగింది. ఎటువంటి ప్రాణ నష్టము జరగకుండా అన్ని భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

# మొంథా తుఫాను తీవ్రతపై క్షేత్రస్థాయి పరిస్థితులను ఆరా తీసిన మంత్రి నారా లోకేష్

అమరావతి మంత్రి లోకేష్ వివిధ నియోజకవర్గ ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి క్షేతస్థాయి పరిస్థితులను వాకబు చేసారు. ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో ఫోన్లో మాట్లాడారు.

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణతో ఫోన్లో మాట్లాడారు.

మొంథా తీవ్ర తుఫానుగా మారిన నేపథ్యంలో ఈ రోజు చాలా ముఖ్యమని, మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. అన్నిరకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎలాంటి సాయం కావాలన్నా తమను సంప్రదించాలని శాసనసభ్యులకు సూచించారు. సంక్షోభ సమయంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి బాధితులకు అవసరమైన సహాయక, పునరావాస చర్యలు చేపట్టాలని ఆదేశించారుఏ. అలెర్ట్స్ ట్రాకింగ్ మెకానిజం ద్వారా ప్రతి రెండు గంటలకోసారి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించాలని అధికారులను ఆదేశించారుర.

## పేదవాడికి విద్యను, వైద్యాన్ని ఉచితంగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే-

## ---వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్

రాయచోటి రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మరియు ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటీకరణ చేయకుండా నిలబెట్టిన కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు.గురువారం మీడియాతో మాట్లాడుతూ... ఇప్పుడు అదే ఉత్సాహంతో,మిగతా మెడికల్ కాలేజీ మరియు ప్రభుత్వ ఆసుపత్రిని కూడా ప్రైవేటీకరణ నుండి కాపాడేందుకు మన పోరాటాన్ని మరింత మెరుగు పరుస్తు ఉధృతం చేద్దామని వైసీపీ శ్రేణులను కోరారు. చంద్రబాబు నాయుడు తన బినామీలకు కట్టబెట్టేందుకే ప్రైవేటీకరణ అని పేదలకు విద్యా వైద్యాన్ని దూరం చేసే కుట్ర,పేదవాడి ప్రాణాల్ని గాలిలో దీపంగా చేస్తున్నారన్నారు. అందుకే పేదవాడి సంజీవిని అయిన ఆరోగ్యశ్రీని, అనారోగ్య శ్రీగా మార్చిన ఘనుడు చంద్రబాబు బాబు నాయుడన్నారు. అందుకే ప్రైవేట్ మెడికల్ కాలేజీ యాజమాన్యం ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించక సమ్మె చేపట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు 3000 వేల కోట్లకు పైగా ప్రభుత్వం బకాయి పడిందని, ఆ బిల్లుల కోసం చరిత్రలో ఎన్నడు లేని విధంగా యాజమాన్యం ధర్నా చేస్తూ రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించి పేదవాడి వైద్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు. పేదవాడిని మరింత పేదవాడిగా చేస్తున్న కూటమి సర్కారు, కేంద్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర ప్రజలందరూ కూడా కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ఎంతో కష్టపడి పేదలు విద్యకు వైద్యానికి ఇబ్బందులు పడకూడదని ఆ రోజు 17 మెడికల్ కాలేజీలు తెస్తే నేడు ఆ కాలేజీ లన్నీ చంద్రబాబు బాబు నాయుడు ప్రైవేటీకరణ చేయాలని చూశారని కానీ కేంద్ర ప్రభుత్వం కలగజేసుకొని అలా చేయకూడదని నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యను వైద్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని లేదనుకుంటే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

# అప్రమత్తమైన విద్యుత్ శాఖ.

ఆలమూరు (కొత్తపేట) ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మరింత తీవ్ర రూపం దాల్చి పెను తుఫాన్ గా మారనుంది. సోమవారం ఉదయం 9 గంటల నుండి వర్షాలు మొదలయ్యాయి. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ఈ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైల ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించడంతో ఏపీఎస్ డిసిఎల్ ఉన్నతాధికారులు, ఏడిఈ శ్రీధర్ ఆదేశాల మేరకు ఆలమూరు మండలంలో ఎలక్ట్రికల్ ఏఈ ప్రసాద్, లైన్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. విద్యుత్ తీగలపై ఉన్న కొమ్మలను ఇప్పటికే తొలగించారు. విద్యుత్ స్తంభాలతో పాటు క్రేన్లను కూడా అందుబాటులో ఉంచారు. విపరీతమైన గాలులు వీస్తున్నప్పుడు ఎవ్వరూ బయటకు రావొద్దు. చెట్లు కింద, కరెంటు స్తంభాలు వద్ద ఉండవద్దని, తడి చేతులతో స్విచ్లు వెయ్యవద్దని వారు హెచ్చరించారు. ఏ క్షణంలోనైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో అందించనునట్లు వారు వెల్లడించారు. మీ మీ గ్రామాల్లో ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడితే వెంటనే సమీపంలో గల లైన్ మేన్ లకు సమాచారం అందించాలని అన్నారు. కొన్ని సమయాల్లో విద్యుత్కు అంతరాయం ఏర్పడవచ్చునని ముందుగా కొవ్వొత్తులు ఉంచుకోవాలని తెలిపారు.

# చంద్రబాబు పార్టీ అంశాలపై దృష్టి

## వార్నింగా... యాక్షనా...

విజయవాడ, అక్టోబరు 28, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనను ముగించుకుని అమరావతికి చేరుకున్నారు. కృష్ణా జిల్లాలో నేతల మధ్య విభేదాలపై చంద్రబాబు ఫోకస్ పెట్టే అవకాశముంది.

ప్రధానంగా తిరువూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదం రోడ్డున పడింది. ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడంతో పార్టీని బాగా డ్యామేజీ చేసింది. విదేశాల్లో ఉన్నప్పుడే చంద్రబాబు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఫోన్ చేసి ఎవరినీ పిలిపించి మాట్లాడవద్దని, తాను వచ్చిన తర్వాత ఇద్దరి విషయంలో చర్యలు తీసుకుంటానని చెప్పారు. దీంతో చంద్రబాబు రాకతో ఎవరిపై చర్య చంద్రబాబు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. చంద్రబాబు స్టయిల్ ఆఫ్ యాక్షన్స్ దగ్గర నుంచి చూసిన వారికి ఎవరికైనా .. ఎవరిపైనా చర్యలు ఉండే అవకాశాలు ఉండవన్నది ఒక వాదన.

ఆయన పార్టీ అధినేతగా ఇప్పటి వరకూ పార్టీ నుంచి సస్పెన్షన్ చేసిన నేతలు చాలా తక్కువ. పార్టీలు మారినప్పుడే వారిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు తప్పించి, ఇలాంటి వివాదాల విషయంలో ఆయన నేరుగా యాక్షన్ కు దిగే అవకాశం లేదన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై పార్టీ సస్పెన్షన్ వేటు వేయడానికి లైంగిక వేధింపులే కారణం తప్ప పార్టీ విషయంలో రచ్చ కెక్కడం మాత్రం కాదు. ఇప్పుడు తిరువూరు విషయంలోనూ ఇద్దరు నేతలకు హెచ్చరికలతో సరిపెడతారన్నది ఎక్కువ మంది నేతల అభిప్రాయంగా కనిపిస్తుంది.ఎందుకంటే ఇద్దరు నేతలు.. సామాజికవర్గం పరంగా చూస్తే గట్టి వారే. ఇటు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు దళిత వర్గానికి చెందినవారు. ఆయనపై చర్య తీసుకుంటే అది తప్పుడు సంకేతాలు వెళతాయని చంద్రబాబు భావించే అవకాశాలున్నాయి. ఇప్పటికే పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్న కొలికపూడి శ్రీనివాసరావును హెచ్చరించి పంపారు తప్పించి చర్యలకు దిగకపోవడాన్ని కొందరు ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు కూడా యాక్షన్ ఇలాగే ఉంటుందని అంటున్నారు. ఇక విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కృష్ణా జిల్లాలో బలమైన సామాజికవర్గానికి చెందిన వారు కావడం, అందులోనూ ఆయన ఎంపీగా ఉండటంతో ఆయనకు కూడా హెచ్చరికలతో సరిపెడతారంటున్నారు. చంద్రబాబు కేవలం ప్రకటనల్లో మాత్రమే సస్పెన్షన్ అంటూ హెచ్చరిస్తారని, చేతలకు వచ్చేసరికి కమిటీ వేసి ఆ వివాదం సమసిపోయేలా చేయడంలో దిట్ట అని సీనియర్ నేతలే అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు దృష్టి పెట్టి తిరువూరు సమస్యకు చెక్ పెట్టే అవకాశాలున్నాయి. అంతే తప్ప యాక్షన్ కు దిగే అవకాశాలు మాత్రం లేవన్నది వాస్తవం.

# రిజర్వ్డ్ నియోజకవర్గాలపై ఫోకస్..

విజయవాడ, అక్టోబరు 28, ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్ లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సరే.. రిజర్వ్ డ్ నియోజకవర్గాలపై అగ్రవర్ణాల ఆధిపత్యం కొనసాగుతుంది. అది వైసీపీ కావచ్చు. టీడీపీ కావచ్చు. మరేదైనా పార్టీ కావచ్చు. గత కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నదిదే. రాజ్యాంగం ప్రకారం రిజర్వ్ డ్ నియోజకవర్గాల్లో వారిని మాత్రమే అభ్యర్థిగా ఎంపిక చేయాల్సి ఉన్నందున వారిని తప్పనిసరి పరిస్థితుల్లో ఎంపిక చేస్తున్నారు. గెలిచిన తర్వాత అధికారంలో ఉన్న పార్టీకి చెందిన అగ్రకులానికి చెందిన నేతల ఆధిపత్యం ఆ నియోజకవర్గాల్లో ఉండటం, ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు నామమాత్రంగా మిగిలిపోవడం కొన్ని దశాబ్దాల నుంచి జరుగుతున్న తంతు ఇదే. దీనికి ఏ ఒక్క రాజకీయ పార్టీ మినహాయింపు కాదు. ఎన్నికల ప్రచారంలో మాత్రం ఎస్సీ, ఎస్టీ ఓట్ల కోసం వారి వెంట పరుగులు తీస్తారు. గెలిచిన తర్వాత మాత్రం అక్కడ వారిని నామమాత్రంగానే మిగిలేలా చేస్తారు నాడు వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో కర్నూలు జిల్లాలోని నందికొట్కూరులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, కోడుమూరులో కోట్ల విష్ణువర్థన్ రెడ్డి, పాడేరు, రంపచోడవరంలో అనంతబాబు కావచ్చు.. ఇలా అనేక చోట్ల నాడు ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు ఇబ్బందులు పడ్డారు. తమ గోడును అధినాయకత్వానికి చెప్పుకున్నా కూడా ఫలితం కనిపించ లేదు. జగన్ జోక్యం చేసుకున్నప్పటికీ, అక్కడ వారిదే ఆధిపత్యం కావడంతో ఎమ్మెల్యేలనే సర్దుకు పోవాలని బుజ్జగించి పంపారని చెబుతారు. నామినేటెడ్ పదవులు, కాంట్రాక్టులు, ఇతర విషయాల్లో అక్కడి అగ్రకులాలకు చెందిన నేతలు చెప్పిన మాటే చెల్లుబాటు అవుతుంది. అధికారులు కూడా వారి మాటలనే శిరోధార్యంగా భావిస్తారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలను లెక్క చేయరు. ఇక టీడీపీ కూడా ఇందుకు మినహాయింపు కాదు. కొవ్వూరు నియోజకవర్గంలో జవహర్ కు టీడీపీకి చెందిన అక్కడ అగ్రకులానికి చెందిన నేతలు ఆధిపత్యం వహించారు. చివరకు ఆయనకు టిక్కెట్ దక్కకుండా చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో నాటి మంత్రి, ఎమ్మెల్యేగా ఎన్నికైన ఐఆర్ఎస్ అధికారి రావెల కిశోర్ బాబుపై అక్కడ కమ్మ సామాజికవర్గం నేతలు పట్టుబట్టి బయటకు పంపారు. ఎవరో ఒకరో ఇద్దరో తప్పించి ఎవరూ ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు వారిని కాదని ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. తాజాగా తిరువూరు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై కూడా ఇదే కోవకు చెందినవిగా భావిస్తున్నారు. కొలికపూడి శ్రీనివాసరావుపై ఎంపి కేశినేని చిన్ని ఆధిపత్యం చూస్తుంటే స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు కావస్తున్నా దీనికి మాత్రం తెరపడే అవకాశం కనిపించడం లేదన్న ఆవేదన అందరిలోనూ వ్యక్తమవుతుంది.

# కునుకు లేకుండా చేస్తున్న నకిలీ మద్యం కేసు

తిరుపతి, అక్టోబరు 28, : ఎవరైనా తప్పు చేయకపోతే నిశ్చింతగా ఉంటారు. తమ తప్పు లేదనుకుంటే దాని గురించి మాట్లాడరు. అయితే ఒకవేళ తప్పు చేసి దొరికిపోతామన్న వారు మాత్రం సందడి చేస్తుంటారు. ఇప్పుడు అటువంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నారు మాజీ మంత్రి జోగి రమేష్. నకిలీ మద్యం కుంభకోణంలో అసలు నిందితుడు అద్దేపల్లి జనార్దన్ రావు మాజీ మంత్రి జోగి రమేష్ పేరు ప్రస్తావించిన నాటి నుంచి ఆయన చేస్తున్న హడావిడి అంతా కాదు. జోగి రమేష్ ప్రోత్సాహంతోనే తాము కల్తీ మద్యం తయారు చేసినట్లు అద్దేపల్లి జనార్దన్ రావు స్పష్టం చేశారు. కానీ తనకు ఆయన ఎవరో తెలియదని బుకాయించారు జోగి రమేష్. కానీ అదే జనార్దన్ రావుతో సన్నిహితంగా ఉన్న ఫోటోలు ఒక్కొక్కటి బయటకు రావడంతో జోగి రమేష్ లో ఆందోళన ప్రారంభం అయింది. అయితే ఇప్పుడు దేవుడి ఎదుట ప్రమాణాలతో బయటపడేందుకు జోగి రమేష్ ప్రయత్నిస్తున్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం డంప్ వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ నేతృత్వంలోనే ఎక్సైజ్ శాఖ అక్కడ డంపును పట్టుకుంది. దాంతో తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జు సంబంధం ఉందన్న ఆరోపణలు వచ్చిన గంటల వ్యవధిలోనే హై కమాండ్ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. ఆ మరుసటి రోజు ఇబ్రహీంపట్నంలో సాక్షి మీడియా వేదికగా చేసుకుని నకిలీ మద్యం డంపును బయట ప్రపంచానికి చూపించారు జోగి రమేష్. అయితే అదంతా ఒక వ్యూహం ప్రకారం చేసిందంటూ నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు బయట పెట్టడంతో ట్విస్ట్ మొదలైంది. అప్పటినుంచి జోగి రమేష్ హడావిడి ప్రారంభం అయింది.తనకు సన్నిహితుడు అద్దేపల్లి జనార్దన్ రావు అని జోగి రమేష్ మరిచిపోయారు. తిరిగి ఆయన ఎవరు అంటూ ప్రశ్నించారు. తంబళ్లపల్లె కల్తీ మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జనార్దన్ రావు డంపు బయటపడే సరికి ఆఫ్రికాలో ఉన్నారు. అయితే తన పేరు బయట పెట్టడాన్ని సహించుకోలేక ఆయన తనకు తాను లొంగిపోయేందుకు వచ్చారు. గన్నవరం ఎయిర్పోర్ట్ లో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే కల్తీ మద్యం తనతో తయారు చేయించి.. ఇప్పుడు వారు పక్కకు తప్పుకొని తనను కేసుల్లో ఇరికించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు జనార్దన్ రావు. ఒక సెల్ఫీ వీడియో కూడా విడుదల చేశారు. వైసీపీ హయాంలో జోగి రమేష్ ప్రోత్సాహంతో ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం చేసిన విషయాన్ని కూడా వెల్లడించారు. ఇప్పుడు కూడా తంబళ్లపల్లెలో మద్యం తయారు చేయించి.. చంద్రబాబుతో పాటు లోకేష్ కు చెడ్డ పేరు తేవాలన్నదే ప్లాన్ అని బయటకు వెల్లడించారు అద్దేపల్లి జనార్దన్ రావు.ఈ కేసులో ఇప్పుడు ప్రధాన నిందితుడిగా మాజీ మంత్రి జోగి రమేష్ మారిపోయే అవకాశం ఉంది. అప్పటి నుంచి తనకు ఆ అద్దేపల్లి జనార్దన్ రావు ఎవరో తెలియదు అంటూ చెప్పుకొస్తున్నారు. కానీ అద్దేపల్లి జనార్దన్ రావు మనవాడే అని స్వయంగా జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలు.. చాలా సందర్భాల్లో ఆయనతో సన్నిహితంగా ఉన్న ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. అయినా సరే తనకు జనార్దన్ రావు తో సంబంధం లేదని.. దుర్గామాత వద్ద ప్రమాణం చేస్తానని చెప్పి ఈరోజు విజయవాడ వచ్చారు. తనకు సంబంధం లేదని ప్రమాణం చేశారు. తన సవాల్ ను చంద్రబాబు, లోకేష్ స్వీకరించలేదని చెప్పుకొచ్చారు. కానీ ఇప్పటికే నకిలీ మద్యం వ్యవహారంలో జోగి రమేష్ పాత్రను పోలీసులు పూర్తిస్థాయిలో అద్దేపల్లి జనార్దన్ రావు నుంచి సేకరించినట్లు తెలుస్తోంది. తన అరెస్టు తప్పదన్న భయంతోనే జోగి రమేష్ ఇలా ప్రమాణాల పాటు పట్టినట్లు ప్రచారం సాగుతోంది.

# అమరావతి కేంద్రంగా మరో జిల్లా

విజయవాడ, అక్టోబరు 28, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటుతో పాటు పేర్ల మార్పుపై ప్రభుత్వం చేపట్టిన కసరత్తు చివరి దశకు వచ్చింది. ఈ అంశాలపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం మధ్యాహ్నం సీఎం చంద్రబాబుతో సమావేశం కానుంది. ఈ కీలక భేటీలో జిల్లాల సరిహద్దులు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు, పేర్ల మార్పుపై రాష్ట్రవ్యాప్తంగా అందిన అర్జీలు, వినతులపై చర్చిస్తారు. సీఎం చంద్రబాబు సూచనలు తీసుకుని మంత్రివర్గ ఉపసంఘం తుది నివేదికను రూపొందించనుంది. కొత్త జిల్లాలు, మండలాలు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించిన ఈ నివేదికను నవంబరు 7వ తేదీన జరిగే ఏపీ కేబినెట్ భేటీలో చర్చించి ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. ఆ తరువాత ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, చివరగా గెజిట్‌ను విడుదల చేస్తారు. జనగణన ప్రక్రియ ఉన్న కారణంగ ఈ మొత్తం ప్రక్రియను డిసెంబరు 31వ తేదీ లోగానే పూర్తిచేయాలని కూటమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్, మండల, గ్రామ సరిహద్దులు, పేర్ల మార్పుపై ప్రభుత్వం ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆగస్టు 13న తొలి సమావేశం నిర్వహించి, అనంతరం జిల్లాల వారీగా ప్రజలు, వివిధ వర్గాలు, ప్రజాసంఘాల నుంచి వినతులు స్వీకరించింది. ఇటీవల జరిగిన భేటీలో అందిన అన్ని అర్జీలపై చర్చించి, జిల్లాల అధికారుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో కొత్త జిల్లా ఏర్పాటుకు సీఎం చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీ మేరకు రంపచోడవరం, చింతూరు డివిజన్లతోపాటు 4 విలీన మండలాలతో జిల్లా ఏర్పాటుకు ప్రతిపాదన సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడవరం నుంచి జిల్లా కేంద్రమైన పాడేరుకు 187 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. అలాగే, అమరావతి కేంద్రంగా పల్నాడు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు ప్రతిపాదన ఉంది. సచివాలయం, అసెంబ్లీ, కొత్త భవనాల నిర్మాణం పూర్తవుతున్న నేపథ్యంలో శాంతిభద్రతల నిర్వహణ, ప్రొటోకాల్ విధుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని అమరావతిని కొత్త జిల్లా ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. వీటితో పాటు మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాల నివేదికను కూడా సమర్పించనున్నారు. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని చంద్రబాబు గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అందులో భాగంగా మార్కాపురం కేంద్రంగా కనిగిరి, గిద్దలూరు, దర్శి, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గా లతో జిల్లా ఏర్పాటుకు ఉపసంఘం సిఫార్సు చేసింది. అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే అంశంపై స్థానిక ప్రజా ప్రతినిధులు హామీ ఇచ్చారు. కందుకూరు నియోజక వర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలనే ప్రతి పాదన ఉంది. రామాయపట్నం పోర్టు ఏర్పాటు చేస్తున్నారు కనుక కందుకూరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కొనసాగిం చాలా? లేక ప్రకాశం జిల్లాలో చేర్చాలా? అనే అంశంపై రేపు సమావేశంలో డిసైడ్ చేయనున్నారు.

అద్దంకి, మడకశిర సహా సుమారు 10 కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పరిపాలనా సౌలభ్యం మేరకు, ఒక నియోజకవర్గం రెండు, 3 రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఉంటే ఒకే నియోజకవర్గ పరిధిలోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆదోని మండలంలో జనాభా ఎక్కువగా ఉన్నందున, ఈ మండలాన్ని విభజించాలని ప్రజల వినతులపైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మండపేట, కొత్తపేట, ఎస్.కోట సహా కొన్ని నియోజకవర్గాలను మరో జిల్లాకు మార్చాలనే ప్రతిపాదనలు ఉపసంఘం సీఎం దృష్టికి తీసుకెళ్లనుంది.

న్యూఇయర్ కు ముందే ప్రకటన

న్యూఇయర్‌కు కొత్తగా ఆరు జిల్లాలు. తెలంగాణ నుంచి ఏపీ విడిపోయిన తర్వాత 13 జిల్లాలు ఉండేవి. దాన్ని జగన్ సర్కార్ 26 జిల్లాలుగా మార్చింది. జిల్లా కేంద్రాలు, సరిహద్దులు, జిల్లాల పేర్లపై వివాదం రగడ నలుగుతూనే ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి వివిధ జిల్లాల నుంచి ఎక్కువగా వినతులు వచ్చాయి. వాటిలో కొత్త జిల్లాల ఏర్పాటు వ్యవహారం ఉంది. దీనిపై చంద్రబాబు ప్రభుత్వం దృష్టి సారించిందని తెలుస్తోంది. ఇందుకు కారణాలు లేకపోలేదు. వచ్చే ఏడాది నుంచి కేంద్రప్రభుత్వం జనగణన చేపట్టనుంది. ఈ నేపథ్యంలో 2026 జనవరి ఒకటి నుంచి 2027 మార్చి చివరకు వరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్ల మార్పుకు ఎలాంటి అవకాశం ఉండదు. ఈ పని చేసినా ఈ ఏడాది డిసెంబర్ 31లోగా చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఎన్నికల హడావుడి నెలకొననుంది, ఆ తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటు చేయడం దాదాపు అసాధ్యం. ఉత్తరాంధ్ర-సీమలో ఒకొక్కటి. ఈలోగా ఆ పని చేయాలన్నది కూటమి ప్రభుత్వం ఆలోచన. దీని ఆధారంగా చకచకా అడుగులు వేస్తోంది. తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్.. జనాభా, భౌగోళికంగా పెద్దది. ప్రస్తుతం 26 జిల్లాలు ఉన్నాయి. వీటిని 32 జిల్లాలుగా చేయాలని ప్లాన్ చేస్తోంది కూటమి సర్కార్. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త జిల్లాలపై సాధ్యాసాధ్యాలపై దృష్టి సారించింది. ఇప్పటికే వివిధ జిల్లాల ప్రజల నుంచి వినతులు స్వీకరించింది కేబినెట్ సబ్ కమిటీ. కొన్ని జిల్లాలు విస్తీర్ణ పరంగా పెద్దదిగా ఉన్నాయి. జిల్లా కేంద్రాలకు రాకపోకలకు సుదూరంగా ఉండడం దీనికి కారణమైంది. వాటిపై ఇప్పుడు చంద్రబాబు సర్కార్ ఫోకస్ చేసింది. న్యూఇయర్ లోపు కొత్తగా ఆరు జిల్లాలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఉమ్మడి శ్రీకాకుళం నుంచి పలాస, ప్రకాశం నుంచి మార్కాపురం, చిత్తూరు జిల్లా మదనపల్లె, నెల్లూరు నుంచి గూడూరు, కడప నుంచి రాజంపేట, గుంటూరు నుంచి అమరావతి కొత్త జిల్లాలుగా ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోంది. దీనిపై కొన్నాళ్లు ప్రచారం సాగుతోంది కూడా. ఈ రెండు నెలల్లో మంత్రివర్గం ఉప సంఘం ఇచ్చే నివేదికను కేబినెట్‌లో పెట్టి చర్చించనుంది. ఈ రెండు నెలల్లో కొత్త జిల్లాల వ్యవహారానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని భావిస్తోంది. లేకుంటే మరో 15 నెలలు ఆగాల్సి వుంటుంది. ఈలోగా ఎన్నికలకు సమయం ముంచుకొస్తుంది. ఈ ఏడాది డిసెంబర్ మూడో వారానికి వాటిని పూర్తి చేయాలని ఆలోచన చేస్తోంది. వచ్చే ఏడాది జనవరి 26 నుంచి కొత్త జిల్లాలను అమల్లోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు ప్రభుత్వం వర్గాలు చెబుతున్నారు

# కడపలో ఐటీ క్లస్టర్ పార్క్..

కడప, అక్టోబరు 28, ఏపీని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే కడపలో ఐటీ పార్కు ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఈ విషయాన్ని కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి వెల్లడించారు. కడపలో ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటు కోసం ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని.. ఇప్పటికే భూమిని కూడా గుర్తించినట్లు మాధవిరెడ్డి తెలిపారు. గుర్తించిన భూమిలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై స్థానిక కలెక్టర్‌ను ఆదేశించినట్లు వివరించారు.రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించడంతో పాటుగా పరిపాలనా పరమైన అనుమతులు కూడా వేగంగా మంజూరయ్యేలా చూస్తోంది. ఈ క్రమంలోనే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకువస్తున్నాయి. దీంతో ఆర్థిక రాజధాని విశాఖపట్నం ఐటీ, ఏఐ హబ్‌గా రూపుదిద్దుకుంటోంది. అయితే ఇదే సమయంలో రాయలసీమ జిల్లాల్లో అభివృద్ధిపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలోనే వైఎస్సార్ కడప జిల్లాల ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు రచిస్తోంది. కడపలో ఈ ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవిరెడ్డి వెల్లడించారు. ప్రతిపాదిత ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటుకు కావాల్సిన భూమిని జిల్లా యంత్రాంగం ఇప్పటికే గుర్తించిందని వివరించారు.టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తోందని మాధవి రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నాన్ని ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో ఉన్నట్లు వివరించారు. అలాగే తిరుపతి. శ్రీసిటీ, కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌లను ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. కర్నూలు, అనంతపురం సహా మిగతా రాయలసీమ జిల్లాల్లో డిఫెన్స్ , సోలార్ ఎనర్జీ, డ్రోన్ టెక్నాలజీకు సంబంధించిన కంపెనీలు పెట్టుబడులు పెట్టనున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్నారు. అలాగే రాష్ట్రంలో ఎంపిక చేసిన నియోజకవర్గాలలో ఐటీ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ క్రమంలోనే కడపలో ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం ప్రాథమికంగా అనుమతులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే మాధవి రెడ్డి వెల్లడించారు. ఐటీ కంపెనీలు, స్టార్టప్‌లు, ఎంటర్‌ప్రెన్యూయర్లను ఆకర్షించి, ఈ ప్రాంతంలో ఐటీ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు వివరించారు.ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ (ఐటీఈ అండ్ సీ) విభాగం ఇప్పటికే కడప జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. కడపలో ఐటీ పార్కు ఏర్పాటు కోసం గుర్తించిన 10 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పగించాలని, ప్రతిపాదిత ఐటీ పార్క్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆదేశించినట్లు కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డి వెల్లడించారు.

# బ్యాంకుల ప్రారంభానికి తుఫాను అడ్డంకి

గుంటూరు, అక్టోబరు 28, భారీ తుఫాన్ ఏపీని భయపెడుతోంది. ప్రచండ వాయుగుండం తీరానికి దగ్గరవుతోంది. 13 కిలోమీటర్ల వేగంతో తీరం వైపు దూసుకొస్తోంది. వాయుగుండం ప్రభావంతో ఏపీవ్యాప్తంగా వర్షాలు ప్రారంభం అయ్యాయి. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు భారీ వర్షాలు దంచి కొడుతున్నాయి. ఏపీ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అన్ని జిల్లాలను అప్రమత్తం చేసింది. అయితే కీలకమైన కొన్ని కార్యక్రమాలను వాయిదా వేసింది ఏపీ ప్రభుత్వం. ముఖ్యంగా అమరావతి రాజధానిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఒక కార్యక్రమం వాయిదా పడడం కాస్త ఇబ్బందికరమే. ఇప్పటివరకు అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తుందనగా తుఫాను ప్రభావంతో కార్యక్రమం నిలిచిపోయింది.అమరావతి రాజధాని లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాలుగు ఎకరాల స్థలంలో ప్రధాన కార్యాలయం నిర్మాణానికి ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వద్ద 12 కోట్ల రూపాయలకు భూమిని కొనుగోలు చేసింది. మరోవైపు ప్రధానమైన 12 బ్యాంకులు తమ ప్రాంతీయ కార్యాలయ భవనాలను ఒకే చోట నిర్మాణం చేపట్టాలని భావించాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమక్షంలో శంకుస్థాపన పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అనుకున్నాయి. ఇది ఒక విధంగా చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం అమరావతి రాజధానికి పూర్తిగా భరోసా ఇచ్చినట్టు అవుతుంది. బ్యాంకు కార్యాలయాలు అంటే కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తాయి. అందునా రిజర్వ్ బ్యాంకు అమరావతిలో భవన నిర్మాణానికి దిగిందంటే.. ఇక రాజధానిని ఎవరు కదిలించలేరన్న ధీమా వచ్చేది. ఈ బ్యాంకుల ద్వారా అమరావతికి తమ మద్దతు సంపూర్ణ స్థాయిలో ఉందని కేంద్రం సంకేతాలు పంపింది. అయితే తుఫాను పుణ్యమా అని ఈ కార్యక్రమం వాయిదా పడింది.అమరావతిలో రిజర్వు బ్యాంకు తో పాటు 12 ప్రధాన బ్యాంకుల కార్యాలయాల నిర్మాణం పనులను వేడుకగా ప్రారంభించి సరికొత్తగా సంకేతాలు పంపాలని చూసింది కేంద్ర ప్రభుత్వం. ఇది పూర్తిగా కేంద్రం ఆధీనంలో జరుగుతున్న కార్యక్రమం. కానీ అమరావతికి చంద్రబాబు సర్కార్ ఎనలేని ప్రాధాన్యమిస్తున్న దృష్ట్యా.. ఇప్పటికీ అమరావతిపై వైసీపీ విషం చిమ్ముతూనే ఉంది. దాని దూకుడుకు కళ్లెం వేయాలంటే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు గా ఉన్న బ్యాంకింగ్ వ్యవస్థలను ప్రారంభించి.. సరైన సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. గాని దానికి తీవ్ర తుఫాను అడ్డంకిగా నిలిచింది.

# బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీపై చెరో దారి

విజయనగరం, అక్టోబరు 28,నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కు రాజకీయ రంగు పులుముకుంటుంది. 48 రోజులుగా బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయొద్దు అంటూ రాజయ్యపేట మత్స్యకారులు తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తుంటే పట్టించుకునే వారే కరువయ్యారు.

ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా బతకడం కోసం మత్స్యకారులు బల్క్ డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా చేస్తున్న అలుపెరగని పోరాటానికి రాజకీయ పార్టీల మద్దతు కరువు అవుతోంది. అసలు నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటులో రాజకీయ పార్టీల ప్రమేయం ఏంటి? రాజయ్యపేట పరిసరాల్లో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట సహా పరిసర గ్రామాల్లో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు శరవేగంగా జరుగుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఏపీఐఐసీ రాజయ్యపేటలో 453 ఎకరాల భూమిని సమీకరించింది. ఆ భూమిని ప్రస్తుతం నిర్మాణానికి ఇవ్వడంతో వేగంగా పనులు జరుగుతున్నాయి.

భూములను తీసుకున్న సమయంలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పలేదని, ఇతర పరిశ్రమల ఏర్పాటు మాత్రమే చేస్తామని చెప్పడంతో భూములు ఇచ్చామని, కానీ ఇప్పుడు ప్రాణాలు తీసే బల్క్ డ్రగ్ పార్క్ నిర్మాణం చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ 38 రోజులుగా రాజయ్యపేట గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో బల్క్ డ్రగ్ పార్క్ నిర్మాణానికి అంగీకారం. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో బల్క్ డ్రగ్ పార్క్ నిర్మాణానికి అంగీకారం తెలిపారు.. ప్రభుత్వ మారడంతో అధికారంలోకి వచ్చిన కూటమి బల్క్ డ్రగ్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు పనులు కూడా వేగంగా జరిగేలాగా చర్యలు చేపట్టడంతో వివిధ సంస్థలు ముందుకొచ్చాయి. పరిశ్రమల స్థాపన జరుగుతుండడంతో అసలు విషయం బయటపడింది. ఇప్పటికే హెటిరో డ్రగ్ పరిశ్రమ వల్ల సముద్రంలో కాలుష్యం పెరిగిపోయి, మత్స్య సంపద పూర్తిగా నాశనం అయిపోవడంతో పాటు, సముద్ర తీరంలో ఉన్న మత్స్యకార గ్రామాల్లోని ప్రజలు ఊపిరితిత్తులు క్యాన్సర్ లాంటి వ్యాధులతో బాధపడుతూ ప్రాణాలు కోల్పోతున్నామని బల్క్ డ్రగ్ పార్క్ వద్దని ఆందోళన చేయడం మొదలుపెట్టారు. రాజయ్యపేట మత్స్యకారుల ఆందోళన ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అనుమతులు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అన్ని అనుమతులు ఇవ్వడంతో పాటు ఫైల్స్ ని క్షణాల్లో క్లియర్ చేస్తుండడంతో వివిధ డ్రగ్ కంపెనీలు కార్యాలయాలతో పాటు పరిశ్రమల ఏర్పాటు కూడా చేసేస్తున్నాయి. పాయికరావుపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆందోళన చేస్తున్న మత్స్యకారులతో మాట్లాడే ప్రయత్నం చేసిన విఫలమైంది. హోం మంత్రి వాహనాన్ని సైతం రాజయ్యపేట మత్స్యకారులు అడ్డుకున్నారు. అంతేకాకుండా జాతీయ రహదారిని నాలుగు గంటలకు పైగా దిగ్బంధించారు.

జాతీయ రహదారి దిగ్బంధనం. ప్రభుత్వంతోపాటు పోలీసులు కూడా రాజయ్యపేట మత్స్యకారులు చేస్తున్న ఆందోళనను సీరియస్ గా తీసుకున్నారు . హోం మంత్రిని మత్స్యకారులు అడ్డుకున్న తర్వాత మళ్లీ మత్స్యకారులతో మాట్లాడే ప్రయత్నం చేయలేదు. జాతీయ రహదారిని దిగ్బంధించిన తర్వాత రాజయ్యపేట సహా 8 గ్రామాల్లో వేల మంది పోలీసులను కవాతు చేయిస్తూ మత్స్యకారులు భయం కలిగేలా చేస్తున్నారు అధికారులు.దీంతో మత్స్యకారులు చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ వ్యతిరేక ఉద్యమం అధికార పార్టీ నుండి ప్రతిపక్షాల చేతుల్లోకి రోజురోజుకి వెళ్ళిపోతున్నట్లు కనిపిస్తుంది. ఆందోళనకు దిగి బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్. బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్, కమ్యూనిస్టు పార్టీల నాయకులు రాజయ్యపేట వెళ్లే ప్రయత్నం చేసినప్పుడు, పోలీసులు అడ్డుకోవడంతో ఆ ఉద్యమంలోకి వైసీపీ ఎంటర్ అయింది. నర్సీపట్నం మెడికల్ కాలేజీని పరిశీలించడానికి వచ్చిన మాజీ సీఎం జగన్ ను కలిసిన రాజయ్యపేట మత్స్యకారులు బల్క్ డ్రగ్ పార్క్ ని వ్యతిరేకిస్తున్నామని తమకు మద్దతుగా ఉండాలని కోరడంతో జగన్ సూచనలతో వైసిపి బల్క్ డ్రగ్ పార్కు వ్యతిరేకంగా రాజయ్యపేట గ్రామస్తులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపింది. ఛలో రాజయ్యపేటకు ఎలాంటి పర్మిషన్ లేదంటున్న పోలీసులు. వైసీపీ ఉత్తరాంధ్ర వైసీపీ నాయకులు చలో రాజయ్యపేటకు పిలుపును ఇవ్వడంతో బల్క్ డ్రగ్ పార్కు వ్యతిరేకంగా వైసిపి చేస్తున్న ఉద్యమం ఏ స్థాయిలో ముందుకు వెళ్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది? మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సహా ఉత్తరాంధ్రలోని కీలకమైన వైసీపీ నాయకులు ఛలో రాజయ్యపేట వెళ్లడానికి సిద్ధమయ్యారు.

ఇప్పటికే పోలీసులు ఛలో రాజయ్యపేటకు ఎలాంటి పర్మిషన్ లేదు అని చెప్పడంతో వైసిపి నాయకులు ఏం చేస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఉత్తరాంధ్రలో డిపాజిట్లు కోల్పోయిన వైసీపీ. ఇప్పటికే ఉత్తరాంధ్రలో దాదాపుగా గత గత ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయిన వైసీపీ రాజయ్యపేట బల్క్ డ్రగ్ పార్కును భుజాన వేసుకుని మద్దతుగా నిలబడి పోరాటం చేస్తే సముద్ర తీర ప్రాంతాల్లో నివాసం ఉండే మత్స్యకార వర్గాల మద్దతు కూడగట్టుకోవచ్చని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే వైసిపి చేలో రాజయ్యపేటకు పిలుపునిచ్చినట్లు అర్థమవుతుంది. వైసీపీ వేసిన ప్లాన్ మరికూటమి ప్రభుత్వం ఏ విధంగా ఎదుర్కొంటుందో వేచి చూడాలి.

# తొక్కిసలాట కుటుంబాలకు అండగా విజయ్



చెన్నై, అక్టోబరు 28, (న్యూస్ పల్స్) కరూర్ ప్రాంతంలో జరిగిన తొక్కిసలాట తర్వాత టీవీ కె పార్టీ అధినేత విజయ్ తీవ్రమైన ఒత్తిడి ఎదురుకున్నారు. అధికార డిఎంకె రకరకాలుగా విమర్శలు చేయడంతో ఆయన కొద్ది రోజులపాటు ఇంటికి మాత్రమే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో టీవీకే పార్టీ సుప్రీంకోర్టు దాకా వెళ్లడం.. డీఎంకే పార్టీ ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం పట్ల అనుమానాలు వ్యక్త చేయడంతో.. సుప్రీంకోర్టు కల్పించుకుంది. ఈ కేసును విచారించే బాధ్యతను సిబిఐకి అప్పగిస్తూ తీర్పు చెప్పింది. దీంతో డిఎంకె కు షాక్ తగిలింది.డీఎంకేకు ఇప్పుడు విజయ్ మరో షాక్ ఇచ్చారు. కరూర్ ప్రాంతంలో జరిగిన తొక్కిసలాటలో 41 చనిపోయిన నేపథ్యంలో.. ఈ ఘటన జరిగిన నెల రోజుల తర్వాత బాధిత కుటుంబాలను టీవీ కే పార్టీ అధినేత విజయ్ కలిశారు. మహాబలిపురం ప్రాంతంలోని ఓ రిసార్ట్ లో 50 గదులను బుక్ చేశారు. ఆ తర్వాత బాధిత కుటుంబాలను ప్రత్యేక బస్సులలో అక్కడికి తీసుకెళ్లారు. బాధిత కుటుంబ సభ్యులతో విజయ్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. స్వయంగా వారు చెబుతున్న వివరాలను విజయ్ నోట్ చేసుకున్నారు. విజయ్ వెంట పార్టీ ప్రధాన కార్యదర్శులు బుస్సీ ఆనంద్ కుమార్, అర్జున్ ఉన్నారు. పార్టీపరంగా అండగా ఉంటామని వారికి హామీ ఇచ్చారు. పిల్లల చదువులు.. వైద్య ఖర్చులు.. ఇతర విషయాలలో కూడా పార్టీ మీకు సపోర్ట్ గా ఉంటుందని వారికి భరోసా కల్పించారు.41 మంది కుటుంబాలతో కలిసి విజయ్ భోజనం కూడా చేశారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని విజయ్ వారితో వాపోయారు. ప్రజల కోసమే తాను పార్టీ పెట్టానని.. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేశానని.. ప్రజల భద్రత తన మొదటి ప్రాధాన్యత అని విజయ్ పేర్కొన్నారు. అయితే అనూహ్యంగా జరిగిన ఈ సంఘటన తనను ఎంతో బాధించిందని బాధిత కుటుంబాలతో విజయ్ వాపోయారు. ఈ సందర్భంగా విజయ్ కన్నీటి పర్యంతమయ్యారు."నాకు తీవ్రమైన దుఃఖం కలుగుతున్నది. తీవ్ర ఆవేదనలో నేను కనిపిస్తున్న. గడిచిన నెల రోజుల నుంచి నేను మానసికంగా సిద్ధంగా లేను. మిమ్మల్ని కలుసుకునే అవకాశం కోసమే ఎదురు చూస్తున్నాను. నాకు అన్ని విధాలుగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అన్ని జాగ్రత్తలు తీసుకున్న తర్వాతే మిమ్మల్ని ఇక్కడిదాక తీసుకొచ్చాను. నాకు ఇంతకుమించి వేరే ప్రత్యామ్నాయం లేదు. అందువల్లే మీతో ఇక్కడ ఒక వేదిక ఏర్పాటు చేసుకొని మాట్లాడాల్సి వస్తోంది. మీకు కన్నీటిని తుడిచే సామర్థ్యం లేకపోవచ్చు గాని.. భరోసా కల్పించే ధైర్యం మాత్రం ఉందని" విజయ్ వారితో పేర్కొన్నాడు.కరూర్ ఘటన జరిగిన తర్వాత మృతుల కుటుంబాలకు 20 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని విజయ్ ప్రకటించాడు. త్వరలోనే ఆ కుటుంబాలకు చెక్కులు ఇస్తారని తెలుస్తోంది. మరోవైపు తమిళనాడు ప్రభుత్వం కూడా పరిహారం ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ ఘటనపై ప్రస్తుతం సిబిఐ విచారణ మొదలైంది. ఇప్పటికే ఈ విషయంపై అటు డీఎంకే.. ఇటు టీవీకే పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి.

# రేవంత్ రెడ్డిపై ఆర్టీఐ ఆయుధం ప్రయోగిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, అక్టోబరు 28, తెలంగాణ రాష్ట్రంలో మంత్రుల మధ్య వివాదాలు రోజుకో తీరుగా మారుతున్నాయి. ఓ మంత్రి తన సహచర మంత్రిని దున్నపోతు అని ఇటీవల విమర్శించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయన ఇంటికి వెళ్లి క్షమాపణ కూడా చెప్పిన విషయం తెలిసిందే. దానిని మర్చిపోకముందే ఇద్దరు మంత్రుల మధ్య కాంట్రాక్టుల విషయంలో వివాదాలు జరిగాయి.

ఈ నేపథ్యంలోనే ఓ మంత్రి ఓ ఎస్ డి ని పోలీసులు అదుపులోకి తీసుకోవడానికి వచ్చారు. అది కాస్త వివాదంగా మారింది. పైగా ఆ మంత్రి కుమార్తె తెరమీదకి వచ్చి అడ్డగోలుగా విమర్శలు చేసింది. ఏకంగా ముఖ్యమంత్రిని ఉద్దేశించి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసింది. ఓ సిమెంట్ కంపెనీలో వాటాల విషయంలో గొడవలు కూడా జరిగాయని.. తుపాకీ ఎక్కుపెట్టి బెదిరించారని ఆ మంత్రి కుమార్తె సంచలన ఆరోపణలు చేసింది.ఈ పరిణామాలు సహజంగానే ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి కల్పించుకొని ఆ మంత్రితో ముఖ్యమంత్రికి క్షమాపణ కూడా చెప్పించారు. ఇదంతా జరిపిన తర్వాత ఇప్పుడు మరొక విషయం వెలుగులోకి వచ్చింది. గులాబీ పార్టీ అనుబంధ సోషల్ మీడియా గ్రూపులలో.. సోషల్ మీడియా హ్యాండిల్స్ లో దీని గురించి విపరీతంగా ప్రచారం నడుస్తోంది. ఈ ప్రకారం ఓ మంత్రి ఆర్టీఐ అస్త్రాన్ని ఉపయోగించుకుంటున్నారు. తన అనుచరులతో ఆర్టీఐ ద్వారా ప్రభుత్వంలో జరుగుతున్న కేటాయింపులు.. నిధుల ఖర్చు.. ఇతర వ్యవహారాల గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా కెసిఆర్ ప్రభుత్వంలో భూముల కేటాయింపు.. పెట్టిన ఖర్చు.. ఇతర వ్యవహారాల గురించి తెలుసుకుంటున్నట్టు సమాచారం. మంత్రి అనుచరులు భారీగా ఆర్టీఐ దరఖాస్తులు చేస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. తన శాఖ నుంచి మొదలు పెడితే ముఖ్యమంత్రి పర్యవేక్షించే శాఖల వరకు వీటిని కూడా మంత్రి వదిలిపెట్టడం లేదని సమాచారం.అయితే కొన్ని శాఖల సిబ్బంది వివరాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో మంత్రి స్వయంగా వారికి ఫోన్ చేసి.. వివరాలు ఇవ్వకపోతే మందలిస్తున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై అసలు విషయాలు తెలుసుకోవడానికి ఆ మంత్రి ఆర్టీఐ దరఖాస్తులు చేయిస్తుంటే.. గులాబీ మీడియా మాత్రం మరో విధంగా దీనిని డైవర్ట్ చేస్తోంది. తెలంగాణ మంత్రివర్గంలో మరో ముసలం మొదలైందని.. అందువల్లే ఇలాంటి పనిని ఆ మంత్రి చేస్తున్నారని ఆరోపించడం మొదలుపెట్టింది. సహజంగానే కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఈ విషయంలో నిశ్శబ్దాన్ని పాటిస్తోంది. ఇన్ని జరుగుతున్నా కూడా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నిశ్శబ్దంగా ఉండడం పట్ల ప్రజల్లో రకరకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# అద్దెకు పాకిస్తాన్ సైన్యం...

లాహోర్, అక్టోబరు 28, (న్యూస్ పల్స్) ఆర్థికంగా సంక్షోభంలో కూరుకుపోయిన దాయాది దేశం పాకిస్తాన్.. ఇప్పుడు కొత్త వ్యాపారం మొదలు పెట్టింది. ఇప్పటికే ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్ తమ దేశంలోని రేర్ ఎర్త్ మినరల్స్ పట్టుకుని విదేశాల్లో పర్యటిస్తున్నారు. అమెరికాతో ఒప్పందం కూడా చేసుకున్నారు. ఇక ఇప్పుడు సైన్యంతో మునీర్ పత్తేపారం మొదలు పెట్టారు. తమ సైన్యాన్ని కూడా డబ్బున్న దేశాలకు అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నాడు. ఈ క్రమంలోనే ఇటీవల పాకిస్తాన్?సౌదీ అరేబియా రక్షణ ఒప్పందం అంతర్జాతీయ వేదికల్లో చర్చకు దారితీసింది. పైకి ఇది పరస్పర భద్రతా కూటమిలా కనిపించినా, అంతర్గతంగా ఇది సైన్య అద్దె ఒప్పందంగా మారిపోయిందని వ్యూహ నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రకారం, పాక్ సుమారు మారింది. 25 వేల మంది సైనికులను సౌదీ భూభాగానికి పంపాలనుకుంటోంది. ఇదిలా చేయడానికి ప్రతిగా సౌదీ, పాకిస్తాన్‌కు 88 వేల కోట్ల పాకిస్తాన్ రూపాయలు చెల్లించనుంది.పాకిస్తాన్ ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన ఆర్థిక పరిస్థితిలో ఉంది. ఐఎంఎఫ్ సహాయ ప్యాకేజీలతో కూడా వృద్ధి సాధ్యం కాలేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఖజానా ఖాళీ అయిపోవడం, అంతర్జాతీయ రుణదాతల ఒత్తిడి వలన, ఇస్లామాబాద్ 'సైన్యాన్ని ఆదాయ వనరుగా' ఉపయోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒకప్పుడు సైన్యాన్ని దేశ రక్షణ కోసం ఉపయోగించిన పాక్, ఇప్పుడు ఆర్థిక ఆదాయానికి సైనికులను ప్రత్యేక కాంట్రాక్టు విభాగాల్లా వాడబోతుంది. ఇది ప్రపంచ రక్షణ చరిత్రలో కొత్త ఉదాహరణగా చెప్పవచ్చు.సౌదీ అరేబియా ఈ ఒప్పందం ద్వారా తన భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. ఇరాన్ ఉద్రిక్తతలు, యెమెన్ సరిహద్దు ఘర్షణలు, హజ్ సీజన్ భద్రత వంటి సందర్భాల్లో అనుభవజ్ఞులైన పాక్ సైన్యం అవసరమవుతుంది. తద్వారా సౌదీకి స్వీయ రక్షణ శక్తిని పెంచుకోవడమే కాకుండా, అంతర్గత భద్రతను కూడా పాక్ మద్దతుతో బలోపేతం చేసుకోవాలనుకుంటోంది.

పాక్ ప్రభుత్వానికి ఈ ఒప్పందం ద్వారా తాత్కాలిక ఆర్థిక ఊతం లభించినా, దీర్ఘకాల వ్యూహాత్మక పరువు నష్టం కలుగుతుందనే అభిప్రాయం వ్యాపిస్తోంది. సైన్యాన్ని అద్దెకు ఇవ్వడం జాతీయ రక్షణ భావాన్ని బలహీనపరుస్తుంది. విదేశీ యుద్ధాల్లో పాల్గొన్నప్పుడు పాక్ అంతర్జాతీయ నిష్పాక్షికత కోల్పోతుంది. సౌదీ?ఇరాన్ సంబంధాలు మళ్లీ ఉద్రిక్తమైతే పాక్ సైన్యం ఇరుక్కుపోవచ్చు. ఇదంతా చూస్తుంటే పాక్‌ను ఓ రక్షణ కాంట్రాక్టర్ దేశంగా మలచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 1980లలో సోవియట్?ఆఫ్గాన్ యుద్ధం సమయంలో కూడా పాక్, అమెరికా సూచనలతో మత ఉగ్రవాదులకు శిక్షణ కేంద్రంగా మారింది. ఇప్పుడు అదే దేశం మరోసారి విదేశీ యుద్ధాల కోసం సైన్యాన్ని అద్దెకు పెట్టడం అది ఎంతవరకు బయటపడగలదన్న ప్రశ్నను తెస్తోంది. సౌదీతో జరిగిన ఈ రక్షణ ఒప్పందం పాకిస్తాన్ ఆర్థిక పునరుద్ధరణకు తాత్కాలిక ఉపశమనం ఇస్తుందేమో కానీ, దీని భద్రతా స్వతంత్రతను ప్రశ్నించే దశకు తీసుకువెళు ంది. సైనిక బలం ఒక దేశ ఆస్తి, కానీ దానిని "అద్దె వ్యవస్థ"గా మార్చడం అంతర్జాతీయ స్థాయిలో పాక్ ప్రతిష్టను దెబ్బతీసే అవకాశం ఉంది.

# వందల కోట్ల నుంచి 15 కోట్లకు... పడిపోయిన గులాబీ విరాళాలు

హైదరాబాద్, అక్టోబరు 28,బెంగాల్లో మమతకు.. తమిళనాడులో స్టాలిన్ కు, ఏపీలో చంద్రబాబుకు.. అంతకుముందు జగన్మోహన్ రెడ్డికి ఎవరికీ చేతకాలేదు. వాళ్ల వల్ల కాలేదు.. వాస్తవానికి కుటుంబ పార్టీలలో.. కనివిని ఎరుగని స్థాయిలో ట్రెండ్ సృష్టించారు కేసీఆర్. అధికారంలో ఉన్నప్పుడు తన పార్టీని ఏకంగా జాతీయస్థాయిలో నిలబెట్టాలని ప్రయత్నం చేశాడు. గాలి మోటార్ లో దేశ మొత్తం తిరిగాడు. అసలు ప్రతిపక్ష కూటమికి తానే ఫండింగ్ చేస్తానని చెప్పాడు. అటువంటి కెసిఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కు పరిమితమయ్యాడు. బిడ్డను పార్టీ నుంచి బయటికి పంపించాడు. అసెంబ్లీ ఎన్నికల్లో దారుణమైన ఫలితాలు.. పార్లమెంట్ ఎన్నికలు 0 ఫలితాలు.. అంతే ఇప్పుడు కారు పార్టీని దేకే వాడు లేదు. ఈ మాట అంటున్నది మేం కాదు. ఎన్నికల సంఘానికి స్వయంగా భారత రాష్ట్ర సమితి ఇచ్చిన రిపోర్టు.2023 -2024 కాలానికి భారత రాష్ట్ర సమితికి ఏకంగా 580.52 కోట్లు విరాళాల రూపంలో వచ్చాయి.. ఇందులో ఎలక్టోరల్ బాండ్ల ద్వారానే భారత రాష్ట్ర సమితికి 495.52 కోట్లు వచ్చాయి. ఇందులో ప్రడెంట్ ఎలక్టో రల్ ట్రస్టు ద్వారా ఏకంగా 85 కోట్లు లభించాయి.

2022 -23 సంవత్సరానికి సంబంధించి భారత రాష్ట్ర సమితికి 683.06 కోట్లు వచ్చాయి. ఇందులో బాండ్ల రూపంలో 529 కోట్లు, ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి 90 కోట్లు.. వివిధ వ్యక్తుల నుంచి 64.3 కోట్లు వచ్చాయి.అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు.. పార్లమెంట్ ఎన్నికల్లో 0 ఫలితాలు రావడంతో కారు పార్టీ పరిస్థితి దారుణంగా మారిపోయింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన ఉప ఎన్నికలో కారు పార్టీ దారుణంగా బోల్తా పడింది. దీనికి తోడు ఆ పార్టీ నుంచి కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత వెళ్లిపోయింది.

ఈ క్రమంలో ఆ పార్టీని పెద్దగా పట్టించుకునే వారు లేకుండా పోయారు. 2024 -25 లో పార్టీకి 15,09,08,141 మాత్రమే వచ్చాయని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.. ఇప్పుడు గులాబీ పార్టీ అధికారంలో లేకపోవడంతో.. కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. అజ్ఞాత వ్యక్తులు విరాళాలు ప్రకటించడం లేదు.. రాజ్యసభ సభ్యత్వం పొందినవారు.. ఇంకా అనేక రకాల మేళ్ళు పొందినవారు పార్టీని పట్టించుకోవడం లేదు. అందువల్లే గులాబీ పార్టీకి విరాళాలు ఏకంగా 97 శాతానికి పడిపోయాయి.గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విరాళాలు ఇవ్వడానికి కాంట్రాక్టర్లు పోటీపడ్డారు. నాయకులు కూడా పోటీపడ్డారు. దీంతో తిరుమల తిరుపతి దేవస్థానం హుండీ మాదిరిగా భారత రాష్ట్ర సమితి అధికారిక ఖాతా నిండుగా ఉండేది.

నిత్యం డబ్బులు రాకతో కళ కళ లాడుతూ కనిపించేది.

ఇప్పుడు అధికారం పోయిన తర్వాత కెసిఆర్ వ్యవసాయ క్షేత్రానికి పరిమితమయ్యారు. పార్టీ మొత్తం కేటీఆర్ చేతుల్లోకి వెళ్లిపోయింది. కల్వకుంట్ల కవిత బయటికి వెళ్లిపోయింది. ఒకవేళ ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీకి సానుకూల ఫలితం రాకపోతే పరిస్థితి మరో విధంగా ఉంటుంది.

# జనగామలో పగటి వేషగాళ్లు కోతుల కట్టడికి చింపాంజీలు

వరంగల్ అక్టోబరు 28, కోతుల బెడద నుండి విముక్తి కోసం మున్సిపల్ అధికారులు మెదడుకు పదును పెడుతున్నారు..ఇంతకు మించిన మార్గం లేదని సరికొత్త ఆలోచనలతో కోతులను భయపెట్టి తరిమేందుకు వింత వింత వేషాలు వేయాల్సి వస్తుంది..ఈ మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా కోతులను తరిమేసేందుకు సిబ్బందిని నియమించి వారికి చింపాంజీ వేషం వేసి పట్టణమంతా తిప్పుతున్నారు.. చింపాంజీ వేషధారణతో కోతులను తరిమేసి తాత్కాలిక ఉపశమనం పొందుతున్నారు.. మున్సిపల్ సిబ్బంది పగటి వేషాలు, చింపాంజీ వేషధారణ అక్కడ పట్టణమంతా హాట్ టాపిక్ గా మారింది.. ఇప్పటివరకు మనుషులను భయపెట్టే చింపాంజీలని మాత్రమే చూశాం.. కానీ ఇక్కడ మాత్రం కోతులను భయపెట్టేందుకు మున్సిపల్ సిబ్బంది పగటివేషాలు వేయాల్సి వచ్చింది.. చింపాంజీ మాస్కుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి మాస్కులు ధరించాల్సిన దుస్థితి ఏర్పడింది.. చింపాంజీ వేషాలు వేసుకున్న జనగామ మున్సిపల్ సిబ్బంది కోతులను పరుగులు పెట్టిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నానా తంటాలు పడుతున్నారు.జనగామ పట్టణం చుట్టూ గుట్టలు ఎక్కువగా ఉండటంతో కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయింది. వేలాది కోతులు పట్టణ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.. ఇళ్లలోకి చొరబడి రక్కి గాయపరుస్తున్నాయి.. ఒంటరిగా తిరగలేని పరిస్థితి నెలకొంది.. ఈ నేపథ్యంలో ప్రజల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తాయి.. కోతుల నుండి మా ప్రాణాలు కాపాడండి మొర్రో అని వేడుకుంటున్నారు.. వానరసేనల దాడుల నుండి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు జనగామ మున్సిపల్ శాఖ అధికారులు ఇంతకు మించిన మార్గం కనిపించలేదు.. వినూత్న ప్రయోగం సత్ఫలితాలను ఇస్తుంది.. మున్సిపల్ కమిషనర్ కు వచ్చిన ఆలోచనతో కోతులను భయపెట్టేందుకు చింపాంజీ రూపంలో సిబ్బందికి వేషాలు వేయించారు.. ప్రత్యేకంగా నిధులు వెచ్చించి చింపాంజీ మాస్క్ లు తెప్పించారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులు ఇలా చింపాంజీ వేషాలు ధరించి కోతులను పరుగులు పెట్టిస్తున్నారు.. ఎక్కువగా కోతులు సంచరించే బతుకమ్మకుంటతో పాటు, అన్ని కాలనీలో ఇలా చింపాంజీ వేషాలు ధరించి కోతుల వెంట పడుతున్నారు.చివరకు మున్సిపల్ అధికారుల ప్రయత్నం ఫలించింది.. చింపాంజీ వేషధారణలో సిబ్బంది పరుగులు పెడుతూ.. కోతులను హడలెత్తిపోయేలా చేస్తున్నాయి.. చింపాంజీ వేషధారణలో మున్సిపల్ సిబ్బంది చేస్తున్న హావభావాలు.. చేష్టలు చూసి భయంతో కోతులు తుర్రుమని పారిపోతున్నాయి.. సిబ్బందికి వేషాలు ధరించడం కాస్త ఇబ్బందిగా ఉన్న కోతుల నుండి ప్రజలకు విముక్తి లభించడంతో అధికారులు సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు.. ఈ ఐడియా అదుర్స్ అని ప్రజలు అంటుంటే?కోతుల సమస్య పరిష్కారానికి మాకు ఇంతకు మించిన మార్గం కనిపించలేదని మున్సిపల్ అధికారులు చెప్తున్నారు.

## రెండు ఆర్టీసీ బస్సులు ఢీ.. ప్రయాణికులకు గాయాలు

చిత్తూరు పుంగనూరు గూడూరు పల్లె వద్ద రెండు ఆర్టీసీ బస్ లు ఎదురెదురు గా ఢీ కొన్నాయి. ఈ రోడ్డు ప్రమాదం లో పది మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. గాయపడిన ప్రయాణికులను 108 ద్వారా పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.

## కాంగ్రెస్ రివర్స్ పాలసీ..

# భూముల వేలం వేస్తే తప్పు ప్రభుత్వం నడవదా?

హైదరాబాద్, అక్టోబరు 28, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కోకాపేట నియోపోలిస్ స్థలాలను బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం వేసినప్పుడు వ్యతిరేకించారు. బావి అవసరాలకు స్థలాలు ఉంచకుండా ఇష్టం వచ్చినట్లుగా వేలం వేయడం ఏమిటని ఆదోళనలు చేశారు. హైకోర్టుకు కూడా వెళ్లారు. తాము వచ్చాక ల్యాండ్ ఆక్షన్స్ రద్దు చేస్తామని కూడా హెచ్చరించారు. కానీ సీఎంగా రేవంత్ బాధ్యతలు చేపట్టిన భూముల వేలం మరింత ఊపందుకుంది. ప్రభుత్వానికి అసరమైన నిధులు భూముల ద్వారానే వస్తాయని అనుకుంటున్నారు. తెలంగాణలో అత్యంత ఖరీదైన భూముల్ని వేలం వేయకూడదన్నది రేవంత్రెడ్డి పాలసీ.కానీ అది ప్రతిపక్ష నేతగా ఉన్నపుడే. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు అమ్ముతోందని..ఆ భూముల్లో హైరైజ్ భవనాలకు అనుమతులు ఇచ్చి అధికార దుర్వినియోగం, పర్యావరణ నిబంధనలు ఉల్లంఘన చేస్తోందని తీవ్రంగా విమర్శించేవారు. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్.. అంటే.. అపార్టుమెంట్లు ఎన్ని అంతస్తులు ఉండాలన్నదానిపై నియంత్రణ లేకపోవడంపైనా రేవంత్ విమర్శలు గుపపించేవారు. హైరైజ్ అపార్ట్‌మెంట్లు "పర్యావరణ వ్యవస్థ , మౌలిక సదుపాయాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి." అనే అభిప్రాయంతో ఉండేవారు. "3,000 చదరపు గజాల టవర్‌లో 500 కార్లు, 1,000 బైక్‌లు ఉంటాయి. ఇవన్నీ రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌కు ఏమవుతుంది?" అని ఓ టీవీ చానల్ తో చెప్పిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. సాధారణంగా ముఖ్యమంత్రి కాక ముందు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలపై అవగాహన ఉన్న వారు.. భూముల అమ్మకాన్ని పరిమితం చేస్తారని.. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ పరిమితులు పెట్టి హైరైజ్‌లపై పరిమితులు విధిస్తారని అనుకున్నారు. కొన్నాళ్లు హై రైజ్‌లకు అనుమతులు ఇవ్వకపోవడంతో అదే జరుగుతుందని అనుకున్నారు.కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. భూముల వేలం చురుగ్గా సాగుతోంది. అత్యధిక ఫ్లోర్లు ఉన్న అపార్టుమెంట్లకు అనుమతులు ఇస్తున్నారు. రాయదుర్గంలో భూమల వేలంలో ఎకరానికి రూ. 177కోట్ల చొప్పున వచ్చాయి.గతంలో నియోపోలిస్‌లో రూ. వంద కోట్లకు అమ్ముడు అయితే రేవంత్ విమర్శలు చేశారు. కానీ ఇలా అమ్ముడు కావడం రికార్డు అని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. రాయదుర్గంలో లభించిన ఆదాయంతో తెలంగాణ ప్రభుత్వం మరింత ఉత్సాహంగా ఇతర భూమలను వేలం వేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అత్యంత ఖరీదైన భూములుగా మారిన కోకాపేట నియోపోలిస్ ప్రాంతంలో ఉన్న 25 ఎకరాలను వేలం వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ వేలం ద్వారా ప్రభుత్వ ఖజనాకు సుమారు రూ.3,000 కోట్ల ఆదాయం సమకూర్చాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో గత ప్రభుత్వం రెండు దశల్లో ఇక్కడి భూములను వేలం వేసింది. అప్పట్లో రూ.5,300 కోట్లు వచ్చాయి. ఈ వేలం ఫేజ్–3గా జరగనుంది. నవంబర్ మొదటి వారంలో లేదా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత ఊఓఆం నోటిఫికేషన్ జారీ చేయనుంది. అనుకున్న ప్రకారం జరిగితే, నవంబర్ చివరి వారంలో ఈ–వేలం ప్రక్రియ పూర్తవుతుంది. కంచ గచ్చిబౌలి ల్యాండ్స్ వేలం విషయంలో రేగిన దుమార సంగతి అందరికీ తెలుసు. మరో వైపు చాలా కొద్ది ప్రదేశంలో అత్యంత ఎత్తున నిర్మించే ఆకాశహర్మ్యాలకు గత ప్రభుత్వంలో కంటే ఎక్కువగా అనుమతులు ఇస్తున్నారు. నేషనల్ బిల్డింగ్ కోడ్ ప్రకారం, ఎకరానికి 30 నుంచి 100 నివాస యూనిట్లు మాత్రమే అనుమతించవచ్చు. మహానగరాల్లో 200 వరకు అనుమతిస్తారు. కానీ హైదరాబాద్‌లో ఏడున్నర ఎకరాల్లో 3,500 యూనిట్లు నిర్మిస్తున్నారు. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నియోపోలిస్ ప్రాంతాల్లో ఒక కిలోమీటరులో 60కి పైగా టవర్లు నిర్మిస్తున్నారు.ఇందులో వేల కొద్దీ ప్లాట్లు ఉంటున్నాయి. ఈ కారణంగా ట్రాఫిక్ ఉదయం, సాయంత్రం 2–3 కిలోమీటర్ల దూరానికి అరగంట నుంచి గంట సమయం పడుతోంది. తాగునీరు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలపై విపరీత ఒత్తిడి పెరిగిందన్న నివేదికలు ఉన్నాయి. అయితే అత్యధిక ఆదాయం వస్తోందని ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. ఇటీవలి కాలంలో హెచ్ఎండీతో పాటు, తెలంగాణ హౌసింగ్ బోర్డు ఎక్కడ ఖాళీ స్థలాలు ఉంటే అక్కడ వేలం వేసేందుకు వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. కొన్ని చోట్ల అత్యశకుపోయి అత్యధిక ధర నిర్ణయించడంతో ఒక్క ప్లాట్ కూడా అమ్ముడుకాని సందర్భాలు ఉన్నాయి. అయినా ప్రభుత్వం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ప్రభుత్వ పథకాలు అమలు చేయాలంటే.. భూముల అమ్మకం తప్పదని.. హై రైజ్ భవనాలను ప్రోత్సహించక తప్పదని అనుకుంటున్నారు. కానీ ముఖ్యమంత్రి అధికారంలోకి రాక ముందు చెప్పిన మాటలకు..ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలకు పొంతన లేకపోవడం ప్రజల్ని ఆశ్చర్య పరుస్తోంది.

## హైదరాబాద్, వరంగల్ లో రూకో ఆయిల్ యూనిట్లు

## వాడేసిన నూనెతో డీజిల్

వరంగల్, అక్టోబరు 28, మీరు రోజూ వంటలో వాడే నూనె ఒకసారి వేయించడానికి వాడాక దాన్ని ఏం చేస్తారు? పారబోస్తారా? లేక పదేపదే వాడుతుంటారా? పదే పదే వాడితే అనారోగ్య సమస్యలు.. పారబోయాలంటే మనసు ఒప్పుకోదు. ఇకపై ఆ టెన్షన్ లేదు. పూరీలు వేయించిన నూనెతో లారీలు నడుస్తాయి.. బజ్జీలు, వడలు చేసిన నూనెతో బస్సులు, బైకులు వడివడిగా పరుగులు పెడతాయి. అదెలా అనుకుంటున్నారా...? నమ్మలేకపోతున్నారా? నిజమండీ బాబు! ఇదేదో కట్టుకథ కాదు... ప్రజల ఆరోగ్యాన్ని కాపాడి, దేశానికి ఇంధన భద్రతను అందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం చేపట్టిన ఒక అద్భుతమైన ఉద్యమం. ఆహార భద్రత సంస్థ ప్రవేశపెట్టిన ఈ వినూత్న కార్యక్రమం వెనుక ఉన్న అద్భుతమైన సైన్స్, దాని వల్ల మనకు కలిగే లాభాలు ఏంటో తెలుసుకుంటే మీరు ఖచ్చితంగా ఆశ్చర్యపోతారు.ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు, ఇంధన భద్రతను పెంచే లక్ష్యంతో ఈూాంఎ చేపట్టిన వినూత్న కార్యక్రమమే 'ఖీజఅూ' రుకో అంటే.. ఒకసారి వాడి, పదేపదే వినియోగానికి పనికిరాని వంట నూనెను సేకరించి, దానిని బయోడీజిల్‌గా మార్చటం. ఈ 'ఈట్ రైట్' పథకాన్ని ట్రిపుల్ 'ఇ' నినాదంతో సమర్థవంతంగా అమలు చేస్తోంది.ఒకసారి వేడి చేసిన నూనెను పదేపదే వంట కోసం వాడితే, అందులో టోటల్ పోలార్ కాంపౌండ్స్ అనే విష పదార్థాలు అధికమవుతాయి. నిబంధనల ప్రకారం.. నూనెలో టీపీసీ స్థాయి 25 శాతం దాటితే అది వినియోగానికి అనర్హం. ఇలాంటి నూనెను వాడటం వల్ల ప్రజల్లో అధిక రక్తపోటు , కాలేయ వ్యాధులు, గుండె జబ్బులు, అల్జీమర్స్, చివరికి క్యాన్సర్‌ల వంటి తీవ్ర అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రీయ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.ఈ దుష్ప్రభావాలను నియంత్రించేందుకు, వాడేసిన నూనెను ఆహార సరఫరా గొలుసు నుంచి శాశ్వతంగా తొలగించే లక్ష్యంతో 2018లో 'రుకో' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇది ప్రస్తుతం దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో అమలులో ఉంది. తెలంగాణలో 'రుకో' కార్యక్రమంపై ఇటీవల కాలంలో అవగాహన పెరుగుతోంది. వైద్యారోగ్యశాఖ పరిధిలోని ఆహార భద్రత తనిఖీ విభాగం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ఏజెన్సీలను నియమించారు. హైదరాబాద్‌లో దాదాపు 500 రెస్టారెంట్ల నుంచి వేల లీటర్ల వాడిన నూనెను సేకరించి బయోడీజిల్ ప్లాంట్లకు తరలిస్తున్నారు.ప్రస్తుతానికి హైదరాబాద్, వరంగల్ ప్రాంతాల్లో రెండు నుంచి మూడు బయోడీజిల్ పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పథకంలో రెస్టారెంట్లు, ఇతర ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు లాభం కూడా ఉంది. లైసెన్స్‌డ్ ఏజెన్సీలు వాడిన నూనెను రెస్టారెంట్ల నుంచి లీటరుకు రూ.65 చొప్పున చెల్లించి కొనుగోలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఏజెన్సీ నిర్వాహకుడు ఫణీంద్రగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. కనీసం 50 లీటర్ల నూనె ఉంటే ఏజెన్సీ వారే వచ్చి తీసుకువెళతారు.ఆరోగ్యాన్ని కాపాడటం, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడం, విలువైన ఇంధనాన్ని ఉత్పత్తి చేయడం అనే త్రిముఖ లక్ష్యాలతో 'రుకో' ఒక అద్భుతమైన కార్యక్రమంగా నిలుస్తోంది. హైదరాబాద్‌లోని రెస్టారెంట్ల వారు ఈ పథకంలో చేరడానికి జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారి భానును 83283 78502 నంబరులో సంప్రదించవచ్చునని ఫణీంద్రగౌడ్ తెలిపారు.

# హై సెక్యూరిటీ స్మార్ట్ హైవే...

# మీరు ఏఐ నిఘాలో ఉన్నారు

హైదరాబాద్, అక్టోబరు 28, దేశంలో అత్యంత రద్దీగా ఉండే రహదారుల్లో ఒకటైన హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారి త్వరలో 'హై సెక్యూరిటీ స్మార్ట్ హైవే'గా రూపుదిద్దుకోనుంది. ప్రస్తుతం ఉన్న నాలుగు వరుసల రోడ్డును ఆరు వరుసలుగా విస్తరించడంతోపాటు అత్యంత ఆధునిక సాంకేతికతతో డిజిటల్ రోడ్డుగా మార్చనున్నారు. తెలంగాణ పరిధిలోని మల్కాపూర్ అందోల్ మైసమ్మ ఆలయం వద్ద నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ కనకదుర్గమ్మ గుడి వరకు వరకు దాదాపు 231.32 కిలోమీటర్ల మేర ఈ విస్తరణ జరగనుంది.ఈ భారీ విస్తరణ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 10,391.53 కోట్లు నిధులు అవసరమవుతాయని సమగ్ర ప్రాజెక్టు నివేదికలో అంచనా వేశారు. ఇందులో నిర్మాణ వ్యయం కోసం రూ. 6,775.47 కోట్లు, ఇతర అవసరాల కోసం రూ. 3,616.06 కోట్లు కేటాయించారు. డీపీఆర్ రూపకల్పన దాదాపు పూర్తికావడంతో, వచ్చే ఏడాది ఏప్రిల్ లేదా మే నెలలో పనులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.రహదారి భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ఈ రోడ్డును పూర్తిస్థాయిలో స్మార్ట్ హైవేగా తీర్చిదిద్దనున్నారు. దీనికోసం హైవేపై ప్రతి కిలోమీటర్‌కు రెండు వైపులా ఒకటి చొప్పున మొత్తం 231 అత్యాధునిక 360 డిగ్రీల సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అనుసంధానం చేస్తారు. స్పీడ్ డిటెక్షన్, రాంగ్ రూట్ వంటి నిబంధనల అతిక్రమణతో పాటు ప్రమాదాలు వంటివి జరిగితే వెంటనే లొకేషన్, కిలోమీటర్ నంబర్‌తో సహా వీడియో వివరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు పంపుతాయి. దీని పర్యవేక్షణకు ప్రత్యేక మానిటరింగ్ కేంద్రాలను హైవేపై ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవస్థను రాష్ట్ర పోలీసు, రవాణా శాఖకు అనుసంధానం చేయడం వల్ల రోడ్డుపై నిరంతరం 24 గంటలు నిఘా ఉంటుంది.ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్టు గుర్తించిన 38 చోట్ల ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు. అలాగే 17 బ్లాక్‌స్పాట్‌ల వద్ద రోడ్ ఓవర్‌బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. రహదారికి ఇరువైపులా వాహనాలు కిందికి పడిపోకుండా బారికేడ్లు ఏర్పాటు చేస్తారు. సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేయడంతోపాటు, వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. భవిష్యత్తులో రోడ్డును తవ్వకుండా ఉండేందుకు వీలుగా మంచినీటి సరఫరా, గ్యాస్ పైప్‌లైన్లు, ఆప్టికల్ ఫైబర్ కేబుల్ లైన్లు వంటి అన్ని మౌలిక వసతులను నిర్మాణ సమయంలోనే ఏర్పాటు చేస్తున్నారు.ఈ స్మార్ట్ హైవే విస్తరణ వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలకు గణనీయమైన ఊతమివ్వనుంది. ఈ రహదారి దాదాపు 50 ఇండస్ట్రియల్ పార్కులు, 20 ఎకనామిక్ నోడ్స్, 4 నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ లకు అనుసంధానం కానుంది. ఇది రెండు మేజర్ రైల్వే స్టేషన్లు, రెండు విమానాశ్రయాలకు కూడా అనుసంధానంగా మారనుంది. ప్రస్తుతం ఈ రోడ్డుపై రోజుకు 43,742 వాహనాలు తిరుగుతుండగా.. 2048 నాటికి ఈ సంఖ్య 1,71,251కి పెరుగుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది.

## జోగిపేటలో భారీ వర్షం..

## తడిసి ముద్దయిన ధాన్యం

సంగారెడ్డి ఆందోల్ మండల్ జోగిపేట మార్కెట్ యార్డులో నిన్న రాత్రి కురిసిన భారీ అకాలవర్షానికి ఆరబెట్టిన రైతన్నల వరి ధాన్యం తడిసి భారీ నష్టం వాటిల్లింది. సమయానికి టాపర్లు అందక భారీగా నష్టపోయామని రైతన్నలు అంటున్నారు. నోటికి వచ్చిన ధాన్యం కాస్త అకాల వర్షానికి నీటి పాలైంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతన్నల కష్టం తెలుసుకొని సరైన మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పర్యటన

విశాఖపట్నం తుపాను నేపథ్యంలో విశాఖ జిల్లా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు రుషికొండ, సీతకొండ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా అధికారులు, పార్టీ శ్రేణులు నిరంతరం అప్రమత్తతతో సహాయ క చర్యలకు సిద్ధంగా సూచించారు. బీచ్ లలోకి సందర్శకులను వెళ్లని వ్వకుండా కట్టడి చేయాలన్నారు. రాళ్లు రోడ్డుపైకి పడే కొండ ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రభుత్వం అన్ని రకాలు గా ప్రజలకు అండగా ఉంటుందని, తుపాను తీవ్రత ఎక్కువగా ఉన్నం దున అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తెలి పారు. జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, జీవీఎంసీ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జగన్ ప్రయాణం వాయిదా

తాడేపల్లి: తుపాను కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో మాజీ సీఎం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్.జగన్ తాడేపల్లి ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. ఈమేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. తుపాను ప్రభావంతో గన్నవరం విమానాశ్రయానికి విమాన సర్వీసులు రద్దుచేశారు. విమాన సర్వీసులు పునరుద్ధరిస్తే బుధవారం ఆయన వస్తారని ప్రకటనలో వెల్లడించింది. తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ముందుజాగ్రత్త, సహాయ పునరావాస చర్యల్లో ప్రజలకు తోడుగా నిలవాలని పార్టీ శ్రేణులకు, నాయకులకు ఆయన ఇప్పటికే పిలుపునిచ్చారు.

## గన్నవరం ఎయిర్ పోర్టు లో అగ్ని ప్రమాదం



గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్లో మంగళవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఎయిర్పోర్ట్ లోని కస్టమ్స్ అధికారుల గదిలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో సాఫ్ వేర్ బాక్సులు, ఇమ్మిగ్రేషన్ గదిలోని స్లిట్ ఏసీ, కస్టమ్స్ అధికారుల లగేజీ బ్యాగులు మంటల్లో దగ్ధమయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన ఎయిర్ పోర్ట్ ఫైర్ సిబ్బంది, మంటలను అదుపులోకి తేవడంతో పెను ప్రమాదం తృటిలో తప్పింది.

## మొంతా తుఫాన్ నేపథ్యంలో గుడివాడ విపత్తు స్పందన �à అగ్నిమాపక శాఖ ముందస్తు సన్నాహకాలు

### ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం: అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు



మొంతా తుఫాన్ నేపథ్యంలో గుడివాడ విపత్తు స్పందన à అగ్నిమాపక శాఖ ముందస్తు సన్నాహకాలు చేపట్టింది. గుడివాడ అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు నేతృత్వంలో మంగళవారం ఉదయం సన్నాహక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా అత్యవసర వేళల్లో వెలుగును అందించే ఆస్కా లైటింగ్ యంత్రాన్ని అధికారులు పరీక్షించారు.ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు అవసరమైన యంత్ర, సహాయక పనిముట్లను బృందాల వారీగా సిబ్బంది సిద్ధం చేసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ... తుఫాను సమీపిస్తున్న వేళ ప్రజలకు సహాయంగా గుడివాడలో ఎనిమిది బృందాలను సిద్ధం చేసామన్నారు. ఈ బృందాలు ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ప్రజలకు సమస్యలు తలెత్తితే ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం అందిస్తే వేగవంతంగా ఘటన స్థలానికి చేరుకునేలా సిద్ధంగా ఉన్నట్లు ఆంజనేయులు పేర్కొన్నారు. తుఫాన్ విపత్తు వివరాలను ప్రభుత్వ బులిటెన్ ద్వారా ఎప్పటికప్పుడు గుర్తింపు పొందిన చానల్స్, మీడియా సంస్థల ద్వారా సమాచారం అందిస్తుందని, సోషల్ మీడియాలో వ్యాప్తి అవుతున్న నకిలీ పోస్టులను ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా ప్రభుత్వ సూచనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు అగ్నిమాపక శాఖ అన్ని విధాలుగా సహాయంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆంజనేయులు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ మహబూబ్ సుభాని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎటువంటి అపోహాలను నమ్మొద్దు





విజయవాడ బుడమేరు పొంగుతుందని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడానికి కొంతమంది ఫెక్ సమాచారాన్ని స్ప్రెడ్ చేస్తున్నారని ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు అన్నారు. ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిదిలోని మున్నేరు, బుడమేరు మొదలైన అన్నీ వాగులు, కాలువల పరిసర ప్రాంతాలను నిరంతరం డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుంది. ప్రస్తుతం ఎక్కడా ఎటువంటి అలజడులు లేవు. జిల్లా యంత్రాంగం అందరూ అప్రమత్తంగా ఉన్నారని అయన అన్నారు.

## మేడారంలో జరుగుతున్న అభివృద్ధి

## పనులను పరిశీలించిన మంత్రి సీతక్క

### త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో మంత్రి సీతక్క పర్యటించారు.మేడారం సమ్మక్క సారలమ్మ లను ములుగు ఎస్పీ శబరిష్ తో కలసి మంత్రి సీతక్క దర్శించుకున్నారు.మేడారంలో జరుగుతున్న జరుగుతున్న దేవాలయ నిర్మాణ విస్తరణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. మహా జాతరకు సమయం దగ్గర పడుతుండడంతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని మంత్రి సీతక్క అన్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీతక్క మాట్లాడుతూ జంపన్న వాగు వద్ద భక్తుల కు బాథింగ్ గాడ్స్ పనులను పూర్తి చేయాలని, జాతర ప్రాంగణంలో పారిశుధ్య పనుల పై అధికారులు దృష్టి సారించాలని మంత్రి అన్నారు. పార్కింగ్ , రోడ్డు భద్రత , జాతరలో ట్రాఫిక్ నియంత్రణ పై పోలీస్ అధికారులు దృష్టి సారించాలని ములుగు ఎస్పీ శబరిష్ తో మంత్రి చర్చించారు.

# ఎల్ అండ్ టీ స్వాధీనం వెనుక... బ్యాక్ డోర్ పాలిటిక్స్

హైదరాబాద్, అక్టోబరు 28, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉండగా పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ఆర్థిక విధానాలపై తీవ్ర విమర్శలు చేసింది. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగానే మిగులు బడ్జె ట్‌తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ఆరోపించింది. కానీ 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పరిపాలన.. తీసుకుంటున్న నిర్ణయాలు అటు రాజకీయ విశ్లేషకుల నుంచి, ఇటు ప్రజల నుంచి విమర్శలకు తావిస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ధోరణి ఆర్థిక నియంత్రణ లేమి, రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు అద్దం పడుతుంది. ఈ దిశగా హైదరాబాద్ మెట్రో రైల్ అంశంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవలి వరకు లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్‌అండ్‌టీ) ఆధ్వర్యంలో కొనసాగిన మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.దీంతో రాష్ట్ర ప్రజలపై సుమారు రూ. 30 వేల కోట్ల అప్పుల భారాన్ని మోపిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే మెట్రో రైల్ స్వాధీనం చేసుకోవడంతో పరోక్షంగా ప్రజలపై వేల కోట్ల అప్పుల భారాన్ని మోపిన ప్రభుత్వం త్వరలోనే ప్రత్యక్షంగా ప్రజల జేబులు గుల్ల చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల బస్సు ఛార్జీలు పెంచిన రేవంత్‌రెడ్డి సర్కార్, ప్రస్తుతం అనివార్యంగా మెట్రో టికెట్ ఛార్జీలను పెంచనున్నట్టు అధికార వర్గాల నుంచి సంకేతాలు వస్తున్నాయి.

2017లో పబ్లిక్- ప్రైవేట్ పార్టనర్‌షిప్(పీపీపీ) పద్ధతిలో ఒప్పందం కుదుర్చుకున్న ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ఆపరేషన్లు చేపట్టింది. కానీ ఇప్పుడు ఆ ఒప్పందాన్ని రద్దు చేసి, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం పట్ల అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదొక 'బ్యాక్‌డోర్ డీల్' అని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే మెట్రో రైల్ నుంచి ఎల్ అండ్ టీ సంస్థను తప్పించడం ద్వారా ప్రజలపై వేల కోట్ల భారం తప్పదంటున్నారుప్రభుత్వం మొత్తం ప్రాజెక్ట్‌ను స్వాధీనం చేసుకుంటే భయంకర నష్టాలు తప్పవని, ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ఒక వారం ముందే సూచించింది. కానీ ఆ హెచ్చరికలను ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఎల్ అండ్ టీ భారీ నష్టాల్లో ఉన్నప్పటికీ పెనాల్టీ లేకుండా ఒప్పందాన్ని ముందుగానే ముగించుకోవడమంటే కార్పొరేట్ సంస్థకు నష్టం రాకుండా ప్రభుత్వమే కాపాడిందని విజయక్రాంతి విమర్శించింది. ప్రజల సొమ్ముతో ప్రైవేట్ సంస్థలను కాపాడే కొత్త మోడల్ ఇది అని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. సచివాలయ అధికారుల సమాచారం ప్రకారం.. ఎల్ అండ్ టీ లాభాలు కరోనా తర్వాత కూలిపోయాయి. మెట్రో ప్రయాణికుల సంఖ్య కూడా కరోనా పరిస్థితి ముందు కంటే ప్రస్తుతం 30 శాతం తగ్గింది. పైగా కొత్త మార్గాల విస్తరణలో జాప్యం జరగడం, అధిక నిర్వహణ వ్యయాలు ఎల్ అండ్ టీ సంస్థను ఆర్థికంగా భయపెట్టాయి. మెట్రో ప్రాజెక్ట్‌లో ఎల్ అండ్ టీ పెట్టిన రూ. 14,000 కోట్ల ఈక్విటీ జాప్యం, భూసేకరణ వివాదాలు, టికెట్ ధరల పరిమితి కారణంగా క్రమంగా నష్టాలబాట మొదలైంది.2025 మధ్య నాటికి సంస్థ నష్టాలు భరించలేమంటూ ప్రాజెక్ట్ నుంచి బయటకు రావడానికి ప్రభుత్వంతో సంప్రదింపులు మొదలుపెట్టింది. ఈ క్రమంలో అక్టోబర్ 18న కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా ఆస్తిని ప్రజలకే తిరిగి ఇవ్వడమంటూ ప్రాజెక్ట్ స్వాధీనం చేసుకుంది. కానీ ఒప్పందంలోని షరతులు పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. ఎల్ అండ్ టీ లాభాలను తిరిగి వసూళ్లు, పనితీరు లోపాలపై జరిమానా వంటి అంశాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి.దీంతో ఎల్ అండ్ టీ సంస్థ పెద్దగా నష్టమేమీ లేకుండా, పరిహారం కూడా తీసుకుని ప్రాజెక్టు నుంచి వైదొలగింది. ప్రభుత్వం మాత్రం మొత్తం నష్టాన్ని భరించేందుకు అంగీకరించింది. ఇది ప్రైవేట్ సంస్థల లాభాలకు ప్రజల డబ్బుతో రక్షణ కల్పించడమేనని, ఇది ఆ సంస్థకు ప్రభుత్వమే ఇచ్చిన గోల్డెన్ ఎగ్జిట్ అని విశ్లేషకులు చెబుతున్నారు.

మెట్రో నష్టం.. ప్రజలపై భారం...

రవాణా శాఖ అధికారుల సమాచారం ప్రకారం జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ప్రజలకు ప్రభుత్వం భారీ షాక్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు రూ.10-60 మ ధ్య ఉన్న మెట్రో ఛార్జీలు డిసెంబర్ నాటికి 50- 100 శాతం పెరగవచ్చని సమాచారం. దీం తో 10 కిలోమీటర్ల ప్రయాణం ఇప్పటి రూ. 40 నుంచి నేరుగా రూ. 80కు ఎగబాకే అవకాశం ఉంది. మెట్రోలో రోజూ ప్రయాణించే 5 లక్షల ప్రయాణికులకు ఇది పెద్ద దెబ్బగా మారుతుంది.రోజువారీ కూలీలు, విద్యార్థులు, ఐటీ ఉద్యోగులందరూ ఈ భా రాన్ని మోయాల్సిందే. 'ద్రవ్యోల్బణం పేరిట సెప్టెంబర్‌లో ఇప్పటికే బస్సు ఛార్జీలు 25 శాతం పెం చారు. ఇప్పుడు మెట్రో కూడా పెంచితే మే మేం చేయాల'ని ఒక ప్రయాణికురాలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధనవం తుల రక్షణ కో సం పేదల జేబులు కొల్లగొడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. 2023లో ఎన్నికల సమయంలో 'ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యం..అని అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు అదే ప్రజలపై మెట్రో అప్పుల భారం మోపుతున్నారని విమర్శకులు చెబుతున్నారు. 69 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్--1, ట్రాఫిక్ జామ్‌లతో ఉక్కిరిబిక్కిరవుతున్న నగరానికి ఊపిరి అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైంది. కానీ ఎల్ అండ్ టీ నిర్వహణలో అది 'నష్టాల కేంద్రం'గా మారింది.కేసీఆర్ హయాం లో భూ స్కాంలు, కరోనా సమయంలో పనులు ఆగిపోవడంతో రూ.14,000 కోట్లు గా ప్రారంభమైన ప్రాజెక్ట్ వ్యయం, క్రమంగా రూ. 18,000 కోట్లకు ఎగబాకింది. పీపీపీ మోడల్‌ను 'ఇన్నోవేటివ్ సొల్యూషన్'గా మొ దట్లో కొనియాడినప్పటికీ వాస్తవానికి అదే ఈ ప్రాజెక్ట్‌ను కుదేలుచేసింది. ఎల్ అండ్ టీకి ఆదాయంలో 90 శాతం వాటా ఇస్తూ 'బ్రేక్ ఈవెన్' అయిన తర్వాత 70-30 నిష్పత్తిలో వాటా అనే షరతు పెట్టారు. కానీ ఆ బ్రే క్ ఈవెన్ అసలు రాలేదు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ స్వాధీనం చేసుకోవాలనే నిర్ణయం తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టంగా మారబోతోందని నిపుణుల హెచ్చరిస్తున్నారు. ఈ టేకోవర్ ద్వారా ఎల్ అండ్ టీ సంస్థ నష్టాలను ప్రభుత్వం భరిస్తోంది. అయితే దీని ద్వారా రూ. 55 వేల కోట్ల నష్టం వాటిల్లుతుందని అంచనా కాగా, అదనంగా ఎల్ అండ్ టీ తీసుకున్న రూ. 13,000 కోట్ల రుణభారం కూడా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ భుజాలపై పడనుంది.దీనికి తోడు ఒప్పందం ముందుగానే రద్దు చేసుకున్నందుకుగాను ఎల్ అండ్ టీ సంస్థకు ప్రభుత్వం మరో రూ. 2,000 కోట్లు పరిహారంగా చెల్లించనుంది. మొత్తం మీద, మొదటి దశలోనే రూ. 70 వేల కోట్లకు పైగా భారమని అధికారులు వెల్లడిస్తున్నారు. కానీ ఈ నష్టం ఇంతటితో ఆగదని, ప్రాజెక్ట్ నిర్వహణ, సంరక్షణ, వడ్డీ చెల్లింపులు, ఖర్చులు కలిపి రాబోయే 40 ఏళ్లలో అదనంగా మరో రూ. 50 వేల కోట్లకు పైగా భారమయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. దీనిని ఒక తరం ప్రజలపై నెమ్మదిగా అమలయ్యే ఆర్థిక దోపిడీగా విమర్శకులు అభివర్ణిస్తున్నారు. మెట్రో ప్రాజెక్టును స్వాధీనం చేసుకోవడం ద్వారా ఎదురయ్యే ఆర్థిక ప్రతికూలతలు తక్షణమే కనిపిస్తున్నాయి. మెట్రో రైళ్లు కొనసాగించడమే కాకుండా, ఓల్డ్ సిటీ, శంషాబాద్ వరకు ఫేజ్--2 విస్తరణకు కావాల్సిన నిధుల కోసం ప్రభుత్వం 2026 నాటికి మరో రూ. 15,000 కోట్లు అప్పు తీసుకోవాల్సి వస్తుంది. కానీ ఇక్కడే అసలు సమస్య ఉంది. ఎల్ అండ్ టీ తన ఏఏఏ క్రెడిట్ రేటింగ్, బ్రాండ్ వాల్యూతో కేవలం 6.5 శాతం వడ్డీతోనే రుణాలు పొందేది.కానీ ఇప్పటికే రూ. 3 లక్షల కోట్లకు చేరుకున్న రాష్ట్ర అప్పులు కారణంగా బ్యాంకులు ఇప్పుడు 11 శాతం వడ్డీని ప్రభుత్వం నుంచి డిమాండ్ చేస్తున్నాయి. వడ్డీ రేటులో ఉన్న 4.5 శాతం తేడాతో ప్రతి ఏడాది రాష్ట్ర ఖజానా నుంచి రూ. 700 కోట్లు అదనపు వడ్డీగా చెల్లించాల్సి ఉంటుంది. అయితే లోపాలున్నప్పటికీ ఎల్ అండ్ టీ సంస్థలో మెట్రో రైల్ నిర్వహణ వ్యవస్థను సాంకేతికత ఆధారంగా, క్రమపద్ధతిలో, తక్కువ సిబ్బందితో నడిచేది.కానీ ఇప్పుడు ప్రభుత్వ ఆధీనంలోకి రావడంతో పాలన ఆలస్యం, అధికారుల జోక్యం వంటి అంశాలు నిర్వహణను మరింత కష్టతరం చేస్తాయని నిపుణుల అంచనా వేస్తున్నారు. ప్రాథమిక ఆడిట్ నివేదికల ప్రకారం.. ప్రభుత్వ నిర్వహణలో 20-25 శాతం అదనంగా నిర్వహణ నష్టం వాటిల్లుతుందని స్పష్టమవుతున్నది. అంటే ప్రతి ఏడాది రూ. 1,500 కోట్ల నష్టం వస్తుంది. కానీ మెట్రో ఆదాయం మాత్రం రూ. 800 కోట్ల వద్దే స్థిరంగా ఉంది. జీహెచ్ఎంసీ ఎన్నికలు నవంబర్ 2025లో జరగనున్న తరుణం లో ఈ టేకోవర్ ప్రకటించడం రాజకీయంగా పెద్ద వ్యూహం అని విశ్లేష కులు అంటున్నారు. నాయకత్వం బలంగా ఉందనే మేసేజ్ ఇవ్వడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నా రు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఓట్లు వేసిన తర్వాత టికెట్ ధరల పెంపు నిర్ణయాన్ని వెల్లడించనున్నారు. కానీ ఓటర్లు మౌనంగా లేరు. సోషల్ మీ డియా అంతా మెట్రోస్కామ్ హ్యాష్‌ట్యాగ్‌లతో వైరల్ అవుతున్నది. ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రంలో ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ సమస్య కాదని, ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికల వైఫల్యానికి ప్రతీక అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర అప్పు-జీఎస్‌డీపీ నిష్పత్తి 35 శాతం దాటే దశలో ఉంది. ఈ టేకోవర్ తరువాత ఆ నిష్పత్తి మరింత పెరుగుతుంది. సామాజిక సంక్షేమ పథ కాలకు కేటాయింపులు తగ్గిపోవడం, మెట్రోవిస్తరణ కలలు వాయిదా పడడం తప్పదని హెచ్చరిస్తున్నారు.మెట్రో ప్రాజెక్టు కింద ఇప్పుడున్న ఆస్తులు ఏమౌతాయోనన్న ఆందోళన కూడా నగరవాసుల్లో వ్యక్తమవు తున్నది. కానీ మరోవైపు ఎల్‌అండ్ టీ మాత్రం లాభపడింది. మెట్రో ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ప్రకటన వెలువడగానే ఎల్‌అండ్‌టీ కంపెనీ షేర్ విలు వ 2 శాతం పెరిగింది. దీనిని క్లీన్ ఎగ్జిట్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ప్రజలకు ప్రభుత్వం భారీ షాక్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు రూ. 10-60 మధ్య ఉన్న మెట్రో ఛార్జీలు డిసెంబర్ నాటికి 50-100 శాతం పెరగవచ్చని సమాచారం. దీంతో 10 కిలోమీటర్ల ప్రయాణం ఇప్పటి రూ. 40 నుంచి నేరుగా రూ. 80కు ఎగబాకే అవకాశం ఉంది. మెట్రోలో రోజూ ప్రయాణించే 5 లక్షల ప్రయాణికులకు ఇది పెద్ద దెబ్బగా మారుతుంది. రోజువారీ కూలీలు, విద్యార్థులు, ఐటీ ఉద్యోగులందరూ ఈ భారాన్ని మోయాల్సిందే.ద్రవ్యోల్బణం పేరిట, సెప్టెంబర్‌లో ఇప్పటికే బస్సు ఛార్జీలు 25 శాతం పెంచారు. ఇప్పుడు మెట్రో కూడా పెంచితే మేమేం చేయాల'ని ఒక ప్రయాణికురాలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధనవంతుల రక్షణ కోసం పేదల జేబులు కొల్లగొడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.2023లో ఎన్నికల సమయంలో 'ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యం.. అని అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు అదే ప్రజలపై మెట్రో అప్పుల భారం మోపుతున్నారని విమర్శకులు అంటున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు నవంబర్ 2025లో జరగనున్న తరుణంలో ప్రభుత్వం మెట్రో టేకోవర్ ప్రకటించడం రాజకీయంగా పెద్ద వ్యూహం అని విశ్లేషకులు అంటున్నారు.

## ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలి

## పీజీ ఆర్ ఎస్ ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు నేనుసైతం:ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి హౌసింగ్, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలు వేగంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..ఏదైనా మండలంలో ఇళ్ళ నిర్మాణాలు సక్రమంగా జరగకుంటే, సంబంధిత మండలాలకు వెళ్ళి పనులు ఎందుకు జరగడం లేదు, సమస్య ఏంటి అని పరిశీలించి, సమస్యను పరిష్కరించి పురోగతి తీసుకొని వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు..

పీజీ ఆర్ ఎస్ ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆడిట్ పెండింగ్ ఎక్కువగా ఉందని, పెండింగ్ లో ఉన్న ఆడిట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు..... సిఎమ్ఓ గ్రీవెన్స్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... పంచాయతీ రాజ్, అండ్ అండ్ బి శాఖలకు సంబంధించి ఎక్కువగా గుంతలు పడిన రోడ్లు, బాగాలేని రోడ్ల వివరాలు పంపాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపాలిటీలలో పారిశుద్యం సరిగా లేదని చేస్తున్నందున, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు..వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## బోరబండ ప్రచార సభలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వ్యాఖ్యలు

బోరబండ, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బోరబండ ప్రాంతంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలు ఇప్పుడు ఎంతో అవగాహన కలిగినవారు. ఎవరు నిజంగా సేవ చేస్తున్నారు, ఎవరు మాయమాటలు చెబుతున్నారు అన్నది గుర్తించగలుగుతున్నారు," అని పేర్కొన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసిఉద్దీన్ దంపతులు, వరంగల్ నుంచి వచ్చిన ఉద్యమకారులు సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మోసం చేయడమే కాకుండా, ఉద్యమం పేరుతో కోట్ల రూపాయలు సంపాదించి వైట్ కాలర్ క్రిమినల్స్గా మారిపోయారు. గూండాలు, రౌడీలు అని మాట్లాడే వారు అసలు ప్రజాసేవ భావన లేకుండా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేని పరిస్థితికి చేరుకున్నారు," అని విమర్శించారు.

తనపై 52 కేసులు పెట్టినా ప్రజా సేవను ఆపలేదని ఆయన స్పష్టం చేశారు. "గతంలో దళిత బంధు వంటి పథకాలు కొందరికే పరిమితమయ్యాయి. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకున్నాం. అభివృద్ధి, సంక్షేమం అన్నీ ప్రజల ఇళ్లదాకా చేరుతున్నాయి," అని చెప్పారు.

అలాగే, "సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారాలు చేయడమే బీఆర్ఎస్ నాయకుల పని అయింది. ప్రజలు ఇక మోసపోవరు. బోరబండ ప్రజలు తెలివిగా ఆలోచించి నిజాయితీగా పనిచేసే వారిని ఆశీర్వదించాలి," అని పిలుపునిచ్చారు.

రాజేందర్ రెడ్డి చివరిగా, "త్వరలోనే దొకే బాస్ కార్డులు పంపిణీ చేయనున్నాం," అని తెలిపారు

## రంగంలోకి దిగిన జీరో రిస్క్

విజయవాడ, అక్టోబరు28 బంగాళాఖాతంలో ఏర్పడిన సైక్లోన్ మొంథా ప్రభావాన్ని వీలైనంత తక్కువ చేసి.. ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా ఉండేందుకు సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ కమాండ్ సెంటర్‌లో . మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ప్రత్యేక అధికారులతో కలిసి తుఫాను పరిస్థితి, సన్నద్ధతలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. గంటకు గంట పెరుగుతున్న తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, 'జీరో రిస్క్' చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు తీర, లోతట్టు ప్రాంతాల నుంచి ప్రజలను రిలీఫ్ క్యాంపులకు మార్చారు. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, అవసరాలు పంపిణీ చేయాలని ఆదేశించారు. మొత్తం 2,707 తుపాను ప్రభావిత గ్రామాలను గుర్తించారు. 3,211 జెనరేటర్లను ఆయా ప్రాంతాలకు పంపించారు. మండల్ స్థాయి స్టాక్ పాయింట్లలో బియ్యం, నిత్యావసరాలను రెడీగా ఉంచారు. 11 ఔఆఖీఈ, 12 ౨ఆఖీఈ టీమ్స్, ఫైర్ సర్వీసెస్, స్విమ్మర్లు, ౨ఃఓ బోట్లు, లైఫ్ జాకెట్లు అవసరమైన ప్రాంతాలకు పంపించారు. 108/104 అంబులెన్స్ నెట్‌వర్క్, మెడికల్ క్యాంపులు సిద్ధంగా ఉంచారు. ఎమర్జెన్సీ మెడిసిన్స్, బోట్ క్లినిక్స్, ర్యాపిడ్ రెస్పాన్స్ మెడికల్ టీమ్స్ ను మొబిలైజ్ చేశారు.

వార్ రూమ్ 24ీ7 ఆపరేషనల్ గా ఉంటుంది. శాటిలైట్ ఫోన్లు, ఎ-౨ాయిలు, డిజిటల్ రేడియోల ద్వారా గంట వారీ బులెటిన్లు మంగళవారం ఉదయం నుంచి ప్రకటిస్తారు. రిజర్వాయర్లు, డ్రైనేజ్ సిస్టమ్స్ మానిటరింగ్ చేస్తారు. తుపాను వల్ల చెట్లు పడిపోతే.. రోడ్లు ధ్వంసం అయితే వెంటనే బాగు చేసేందుకు 851 ఏఅఃలు, 757 పవర్ సాస్, డీవాటరింగ్ పంపులు. ఎనర్జీ ర్యాపిడ్ రెస్టోరేషన్ టీమ్స్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్స్, జనరేటర్లు సిద్ధం చేశారు. ఖీచీ ట్యాంకర్లు, క్లోరిన్ టాబ్లెట్లు, బ్లీచింగ్ పౌడర్, సేఫ్ డ్రింకింగ్ వాటర్ బ్యాకప్ ఉంచేలా జాగ్రత్తలు తీసుకున్నారు'మొంథా' ప్రస్తుతం 560 కి.మీ. దూరంలో విశాఖపట్నం నుంచి, 18 కి.మీ./గం వేగంతో కోస్ట్ వైపు పయనిస్తోంది. 90-100 కి.మీవేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. మచిలీపట్నం-కాకినాడ మధ్య తీరం దాటనుంది. కృష్ణ, గుంటూరు, బాపట్ల, ఎన్‌టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ-అతి భారీ వర్షాలు, గాలులు ఉంటాయి. ఆంధ్ర, ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్‌లో వర్షాలు పడతాయి.

## వెంటాడుతున్న ప్రమాదాలు

నెల్లూరు, అక్టోబరు 28 కర్నూలు జిల్లాలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన రమేష్ కుటుంబ సభ్యులను రోడ్డు ప్రమాదాలు వెంటాడుతున్నాయి. రమేష్ కుటుంబానికి సమీప బంధువులు రమేష్ కుటుంబ సభ్యుల అంత్యక్రియలకు హాజరై తిరిగి వెళ్తుండగా.. నెల్లూరు జిల్లా జలదంకి వద్ద రోడ్డు ప్రమాదానికి గురై ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. దీంతో రమేష్ కుటుంబంలో నలుగురు మృతి చెంది నాలుగు రోజులైనా గడవక ముందే.. వారి అంత్యక్రియలకు వచ్చిన మరో కుటుంబం ఐసీయూ చికిత్స పొందుతుండడం ఆ కుటంబాన్ని భయాందోళనలకి గురిచేస్తుంది. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైన ఘటన తెలిసిందే.. ఈ ప్రమాదంలో 19 మంది చనిపోగా ఈ ఘటనలో నెల్లూరు జిల్లా వింజమూరు మండలానికి చెందిన రమేష్ కుటుంబం కూడా సజీవ దహనమైంది. రమేష్‌తో పాటుగా అతని భార్య, కొడుకు, కూతురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం రోజున వీరి అంత్యక్రియలను నిర్వహించారు. అయితే, అంత్యక్రియల్లో పాల్గొని తిరిగి విజయవాడకు వెళ్తున్న రమేష్ బంధువులు కావలి సమీపంలోని జలదంకి వద్ద కారు ప్రమాదానికి గురయ్యారు. వీరు ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం జరగ్గా.. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.వింజమూరు మండలం గోళ్లవారిపల్లెలో రమేష్, అతని భార్యాపిల్లల మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు పూర్తైన అనంతరం వారి బంధువులు కారులో విజయవాడకు తిరిగి వెళ్తుండగా.. జలదంకి వద్ద వారు ప్రయాణిస్తున్న కారు.. ప్రమాదానికి గురైంది. టైరు పంక్చర్ కావటంతో అదుపు తప్పింది. ఈ క్రమంలోనే కల్వర్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వీరిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆ కుటుంబంలో వరుసగా ప్రమాదాలు జరుగుతుండటంతో.. అంతా ఆందోళన చెందుతున్నారు

# తీరం దాటనున్న తుఫాను

విశాఖపట్టణం, అక్టోబరు 28, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తుపాన్ తీవ్రరూపం దాల్చుతోంది. నిన్న తీవ్ర వాయుగుండం తుపానుగా మారగా, మంగళవారం ఉదయం తీవ్ర తుపానుగా బలపడుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. మొంథా తుపాన్ గడిచిన 6 గంటల్లో గంటకు 17 కి.మీ వేగంతో కదిలింది. ప్రస్తుతానికి మచిలీపట్నంకి 230 కి.మీ, కాకినాడకి 310 కి.మీ, విశాఖపట్నంకి 370 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిందని ఎంఖూఆఓం పేర్కొంది. మొంథా తుపాను మంగళవారం రాత్రి మచిలీపట్నం- కాకినాడ మధ్య తీరం దాటే అవకాశంఉంది. దీని ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురవనున్నాయి. తీరం వెంబడి గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, నెల్లూరు, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో రెండు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. 95 ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు రికార్డు అయ్యాయి. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని, అత్యవసరమైతేనే ఇండ్ల నుంచి నేడు బయటకు రావాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.మొంథా తుపాను ప్రభావంతో మంగళవారం నాడు శ్రీకాకుళం జిల్లా నుండి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయి. భారీ వర్షాలు కురిసే ప్రాంతాల్లో ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోను బయటకు రావొద్దని హెచ్చరించింది. అత్యవసరమైతే కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉత్తర కోస్తాంధ్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. బలమైన ఈదురుగాలులకు చెట్లు కూలిపోతున్నాయి. వర్షం కురిసే సమయంలో పాత భవనాల కింద గానీ, చెట్ల కిందకు వెళ్లి తలదాచుకోవడం ప్రమాదకరమని అధికారులు తెలిపారు. రాత్రికి తీరం దాటనున్న మొంథా తుపాను.. నేడు ఏపీలో ఈ జిల్లాల్లో అతిభారీ వర్షాలుజిల్లాల కంట్రోల్ రూమ్ నెంబర్లు..

1. ఒఖూఆఓం రాష్ట్ర కంట్రోల్ రూమ్ నెంబర్లు - 112, 1070, 1800 425 0101
2. శ్రీకాకుళం - 08942-240557
3. విజయనగరం - 08922-236947
4. విశాఖపట్నం - 0891-2590102/100
5. అనకాపల్లి - 089242 22888
6. కాకినాడ - 0884-2356801
7. ఃఖీ అంబేద్కర్ కోనసీమ- 08856-293104
8. వెస్ట్ గోదావరి - 08816-299181
9. కృష్ణుడు - 08672-252572
10. బాపట్ల - 08643-220226
11. ప్రకాశం - తి/ఇ 9849764896
12. నెల్లూరు - 0861-2331261, 7995576699
13. తిరుపతి - 0877-2236007

రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ (ఖీఉూ) కమాండ్ సెంటర్ నుంచి ఏపీ సీఎం చంద్రబాబు.. మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ప్రత్యేక అధికారులతో కలిసి తుఫాను పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, జీరో రిస్క్ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. తీర, లోతట్టు ప్రాంతాల ప్రజలను రిలీఫ్ క్యాంపులకు తరలించారు. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. మొత్తం 2,707 తుపాను ప్రభావిత గ్రామాలను గుర్తించి, 11 ఔఆఖీఈ, 12 ౧ాఆఖీఈ టీమ్స్, ఫైర్ సర్వీసెస్, స్విమ్మర్లు, ౧ాఓ బోట్లు, లైఫ్ జాకెట్లు పంపించారు. 108/104 అంబులెన్స్ నెట్‌వర్క్, మెడికల్ క్యాంపులు రెడీ చేసి.. ఎమర్జెన్సీ మెడిసిన్స్, బోట్ క్లినిక్స్, ర్యాపిడ్ రెస్పాన్స్ మెడికల్ టీమ్స్ ను మొబిలైజ్ చేశారు.

ఇళ్లలోకి నీళ్లు

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పాములు ఇళ్లలోకి వస్తుండడం భయాందోళన కలిగిస్తోంది. తాజాగా విశాఖపట్నంలోని ఆరిలోవ ప్రాంతంలో ఓ భారీ కొండచిలువ స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. ఆరిలోవ పరిధిలోని క్రాంతినగర్‌లో సుమారు 12 అడుగుల పొడవున్న కొండచిలువ ఓ ఇంటి ముందున్న కాలువలో కనిపించడంతో కలకలం రేగింది.వివరాల్లోకి వెళితే, గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి ఈ కొండచిలువ క్రాంతినగర్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఓ ఇంటి ముందున్న మురుగు కాలువలో పామును గమనించిన స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ కొండచిలువను చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే కొందరు యువకులు ధైర్యం చేసి, దానిని సురక్షితంగా పట్టుకున్నారు.ఆ తర్వాత కొండచిలువకు ఎలాంటి హానీ తలపెట్టకుండా, దానిని బంధించి సమీపంలోని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వర్షాకాలంలో పాములు, ఇతర విష కీటకాలు ఇళ్లలోకి వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## రూ.3 వేల కోట్లు కొల్లగొట్టి ముంబయికి పారిపోయిన నిందితుడు

## నిందితుడితో 2 కోట్ల డీల్..

హైదరాబాద్, అక్టోబరు28 క్రైమ్ చేసే వాళ్లను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి పోలీస్ శాఖ ఉంది. ఖాకీలంటే ప్రజల్లో భయం ఉన్నప్పటికీ, న్యాయం కావాలంటే పోలీసులనే ఆశ్రయిస్తారు. కేసుల్లో బాధితులకు బదులుగా నిందితులకు సాయం చేసి విమర్శల పాలవుతున్నారు కొందరు పోలీసులు. పెద్ద మొత్తంలో నగదు తీసుకుని నిందితులు పారిపోయేందుకు సాయం చేస్తున్నారని కొన్ని కేసుల్లో ఆరోపణలు వస్తుంటాయి. తాజాగా అలాంటి ఘటనే హైదరాబాద్ సిటీలో ఒకటి జరిగింది. ఏకంగా రూ.2 కోట్లు తీసుకొని, రూ.3 వేల కోట్ల ఆర్థిక నేరం చేసిన నిందితుడిని హైదరాబాద్‌కు చెందిన ఎస్ఐ వదిలేశాడని వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.దాదాపు రూ.3000 కోట్లు విలువైన ఆర్థిక నేరానికి పాల్పడ్డ వ్యక్తిపై పోలీసు శాఖ నిఘా పెట్టింది. పెట్టుబడి పెడితే భారీగా లాభాలని ఆశపెట్టి, వేల కోట్లు కొల్లగొట్టాక జెండా ఎత్తేశాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. అతడ్ని అరెస్ట్ చేసి ఆట కట్టించాలని ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశారు.నిందితుడు మహారాష్ట్రలోని ముంబయిలో తలదాచుకున్నట్లు టాస్క్ ఫోర్స్ టీం గుర్తించింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎస్ఐ టీమ్ ముంబయికి వెళ్లింది. ఎలాగోలా శ్రమించి నిందితుడ్ని ముంబయిలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. తాను మాత్రం నిందితుడితో వాహనంలో వస్తూ, మిగతా పోలీసులను వేరే వాహనంలో పంపించాడు ఆ ఎస్సై. రెండు పోలీస్ వాహనాల మధ్య గ్యాప్ పెరిగేలా ప్లాన్ చేశాడు. నిందితుడ్ని హైదరాబాద్ తీసుకొస్తున్న సమయంలో రూ.2 కోట్ల డీల్ కుదుర్చుకున్నాడు ఎస్ఐ. తనకు నగదు ఇస్తే వదిలేస్తానని చెప్పడంతో నిందితుడు టీం ఓ హోటల్ వద్దకు వచ్చింది. రూ.2 కోట్లు తీసుకుని డీల్ ప్రకారం నిందితుడ్ని ఎస్ఐ వదిలేశాడు. సినిమా సీన్ తరహాలో ఈ డీల్ జరిగిందంటే మాటలు కాదు. మార్గం మధ్యలో వాహనం ఆపిన సమయంలో నిందితుడు తప్పించు?న్నాడని ఉన్నతాధికారులకు ఎస్ఐ కట్టు కథ చెప్పాడని సమాచారం. పోలీసులు వెంట వెళ్లగా నిందితుడు ఎలా తప్పించుకున్నాడా అని పోలీస్ శాఖ విచారణ చేపట్టింది. నిందితుడ్ని పట్టుకునేందుకు కొన్ని టీంలకు రంగంలోకి దించింది. ఎస్ఐ భారీగా నగదు తీసుకుని నిందితుడ్ని వదిలేశాడని డిపార్ట్‌మెంట్ ఎంక్వైరీలో తేలినట్లు ప్రచారం జరుగుతోంది. ఆ ఎస్ఐ 2020 బ్యాచ్‌కు చెందిన వాడని, గత కొన్నేళ్లుగా తనపై ఇలాంటి ఆరోపణలు వస్తున్నాయని దర్యాప్తు బృందాలు గుర్తించాయి. ఆ ఎస్ఐ మామూలోడు కాదంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై పోలీస్ శాఖ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. నిందితుడు ఎవరు, సాయం చేసిన ఎస్ఐ ఎవరు అనే విషయాలపై త్వరలో క్లారిటీ రానుంది.

# ట్రంప్ కు పుతిన్ షాక్..

# ప్లుటోనియం ఒప్పందం రద్దు



న్యూయార్క్ అక్టోబరు 28 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టాడని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉన్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో గతంలో రష్యా కుదుర్చుకున్న ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ రద్దు చేసుకున్నారు. దీనికి సంబంధించిన చట్టంపై తాజాగా పుతిన్ సంతకం చేశారు. ఈ పరిణామం మళ్లీ అణు ఉద్రిక్తతలకు దారితీస్తుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.2000 సంవత్సరంలో అమెరికా, రష్యాల మధ్య ప్లుటోనియం నిర్వహణపై ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత 2010లో ఈ ఒప్పందాన్ని సవరించారు. దీని ప్రకారం.. రష్యా తమ వద్ద నిల్వ ఉన్న 34 మెట్రిక్ టన్నుల ప్లుటోనియంను అణ్వాయుధాల తయారీకి వాడకూడదు. ఈ నిల్వలను పౌర అణు విద్యుత్ తయారీ కోసం వినియోగించుకోవాలని ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. దీంతో దాదాపు 17 వేల అణ్వాయుధాల తయారీని అడ్డుకున్నట్లు అప్పట్లో అమెరికా అధికారులు పేర్కొన్నారు. అయితే, ఒబామా హయాంలో 2016 సంవత్సరం అమెరికా, రష్యాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీంతో ప్లుటోనియం ఒప్పందాన్ని పుతిన్ నిలిపివేశారు. తాజాగా ఈ అగ్రిమెంట్‌ను పూర్తిగా రద్దు చేసుకుంటూ చట్టంపై సంతకం చేశారు.

# నవీన్ యాదవ్ తండ్రి బైండోవర్

హైదరాబాద్, అక్టోబరు 28 జూబ్లీహిల్స్ బైపోల్ ఎన్నికల్లో రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తండ్రి సహా 100 మందిని బైండోవర్ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఇఅఎ) సూచనల మేరకు పోలీసులు ఎన్నికల సమయంలో శాంతి, భద్రతా పరంపరలు కాపాడేందుకు పోలీసులు రౌడీషీటర్ల కదలికలపై కఠిన నిఘా ఉంచుతున్నారు. ఏదైనా కేసు నమోదైతే, వారిపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇది ఎన్నికల ప్రక్రియను భద్రంగా నిర్వహించేందుకు తీసుకున్న జాగ్రత్త చర్యలో భాగం. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో మొత్తం రౌడీషీటర్లు 100 మందికిపైగానే ఉన్నారు. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 74 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేశారు. మధురానగర్ పోలీస్ స్టేషన్ 19 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేశారు. వీరిలో కాంగ్రెస్ అభ్యర్థి తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్, ఆయన సోదరుడు రమేష్ యాదవ్ కూడా ఉన్నారు. ఎన్నికల సమయంలో రౌడీషీటర్లు ఎటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడకుండా చూడాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. వారి కదలికలపై పూర్తి నిఘా ఉంచామని అని పోలీసు అధికారులు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో పేరు మోసిన రె?డీలు చాలా మంది ఉన్నారు. ఒకప్పుడు రౌడీ రాజ్యం నడిచేది. కాంగ్రెస్ అభ్యర్థి చిన్న నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్ పై అనేక కేసులు ఉన్నాయి. రెండు, మూడు దశాబ్దాల కిందట.. జూబ్లిహిల్స్ లో ఏం జరిగినా ఆయన కనుసన్నల్లోనే జరగాల్సి ఉండేదని చెబుతారు. సినిమా షూటింగులు కూడా ఆయన అనుమతితోనే జరగాలని లేకపోతే.. అడ్డుకునేవారని అంటారు. అదే సమయంలో ఇతర గ్యాంగుల నుంచి సినిమా వాళ్లకు.. అండగా శ్రీశైలం యాదవ్ ఉండేవారని చెబుతారు. టాలీవుడ్ లో ఉన్న అగ్ర హీరోలందరికీ శ్రీశైలం యాదవ్ తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెబుతారుఅయితే వారి రౌడీ నేపథ్యాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో ఎక్కువగా ఉపయోగించుకుంటోంది. నవీన్ యాదవ్ నామినేషన్ కార్యక్రమంలో అంతా రౌడీలే పాల్గొన్నారని అంటున్నారు. వారిని గెలిపిస్తే.. చిన్న చిన్న టిఫిన్ బండ్లను కూడా వదిలి పెట్టరని నెలవారీ మామూళ్లు వసూలు చేస్తారని బీఆర్ఎస్ నేతలు భయపెడుతున్నారు. అయితే తాము పేదలకు అండగా ఉంటామని.. ఆ విషయం జూబ్లిహిల్స్ లో ఉండే పేదలందరికీ తెలుసని .. నవీన్ యాదవ్ అంటున్నారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థిపై నవీన్ యాదవ్ పై రౌడీషీట్ లేదు. కానీ ఇప్పుడు స్వయంగా అభ్యర్థి తండ్రినే బైండోవర్ చేయడంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు మరింత ఎక్కువగా రౌడీల గురించి ప్రచారం చేసే అవకాశం ఉంది. ఇటీవల ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో .. జూబ్లిహిల్స్ ఎన్నికల గురించి దిశానిర్దేశం చేసిన కేసీఆర్.. చైతన్యవంతులైన హైదరాబాద్ ప్రజలు.. చూస్తూ చూస్తూ రౌడీలను తమ ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోరని .. అదే విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

# మైనర్ బాలిక పై సామూహిక అత్యాచారం

విజయవాడ, అక్టోబరు 28 ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో దారుణం జరిగింది. నలుగురు యువకులు ఒక మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేశారు. చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు, మరో యువకుడితో కలిసి బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారని బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ముప్పాళ్ల గ్రామానికి చెందిన ముగ్గురు యువకులతో పాటు విజయవాడకు చెందిన మరో యువకుడు బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని తెలుస్తోంది. బాలిక శరీరంలో నిందితులు కొరికిన గాయాలు ఉన్నాయని బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదులో వెల్లడించారు. ప్రస్తుతం బాధితురాలిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.తల్లి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు వేగంగా స్పందించారు. మైనర్ బాలిక కావడంతో పోలీసులు పోక్సో (ఖూఊూ), ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కేసులు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసులు కావాలనే ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని బాలిక కుటుంబ సభ్యులు ఆరోపించారు. పోలీసులు ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. నాల్గవ నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.తాము పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేరని గమనించి నలుగురు యువకులు తన కూతురిపై పశువులా ప్రవర్తించారని బాధితురాలి తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి వచ్చి చూడగా చాలా మంది అక్కడ ఉన్నారని, లోపలికి వెళ్లి చూడగా కూతురు భయపడుతూ గాయాలతో కనిపించిందన్నారు. కింద పడి దెబ్బలు తగిలాయని చెప్పే ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూతురి శరీరంపై గాయాలు చూస్తే ఎంతగానో వేధించారని తెలుస్తుందని, నిందితులను అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాలికకు న్యాయం చేయాలని ఆమె మేనమామ డిమాండ్ చేశారు. ఆసుపత్రికి తీసుకెళ్లిన కొన్ని గంటల తరువాత డాక్టర్లు ఆమెకు చికిత్స చేశారని తెలిపారు.

# కొలిక్కి వచ్చిన యాసిడ్ దాడి కేసు

న్యూఢిల్లీ అక్టోబరు 28 దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర చర్చనీయాంశమైన యాసిడ్ దాడి కేసు ఊహించని మలుపు తిరిగింది. 20 ఏళ్ల ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థినిపై జరిగిన దాడి వెనుక అసలు కుట్రదారు ఆ విద్యార్థిని తండ్రేనని పోలీసులు వెల్లడించారు. జితేందర్ అనే వ్యక్తిని ఇరికించడానికే ఈ దాడికి ప్లాన్ చేశానని తండ్రి అఖిల్ ఖాన్ అంగీకరించారు. దీంతో అఖిల్ ఖాన్‌ను పోలీసులు అత్యాచారం కేసులో అరెస్టు చేశారు. అఖిల్ తనను లైంగికంగా హింసిస్తున్నాడంటూ జితేందర్ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ అత్యాచారం కేసు నుండి తప్పించుకునే ప్రయత్నంలో అఖిల్ ఖాన్, అతడి కూతురు కలిసి ఒక యాసిడ్ దాడి కథను కల్పించినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో జితేందర్‌తో పాటు అతని ఇద్దరు సహచరులు ఇషాన్, అర్మాన్‌లను ఇరికించాలని ప్లాన్ చేశారు.జితేందర్ భార్య అత్యాచారం కేసు పెట్టబోతోందన్న విషయం తెలుసుకున్న అఖిల్ ఖాన్.. ప్రతీకారం తీర్చుకునేందుకు జితేందర్‌ను నకిలీ యాసిడ్ దాడి కేసులో ఇరికించేందుకు కుట్ర పన్నినట్లు తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ దాడి కోసం టాయిలెట్ శుభ్రం చేసే యాసిడ్‌ను కొనుగోలు చేసి, తన తండ్రి సహాయంతో యువతి ఈ దాడికి పాల్పడింది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులకు సదరు యువతిపై అనుమానం కలిగింది. యువతి చెప్పిన టైమ్‌లో జితేందర్ వేరే ప్లేస్‌లో ఉన్నట్లు విచారణలో తేల్చారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ సైతం జితేందర్ నిజం చెప్పినట్లు నిరూపించాయి.

దీంతో పోలీసులు యువతి తండ్రిని తమదైన శైలిలో విచారించగా అసలు విషయం బయటపడింది.యాసిడ్ దాడి జరిగినట్లు ఆరోపించిన రెండు రోజుల ముందు.. అక్టోబర్ 24న జితేందర్ భార్య పిసిఆర్ కాల్ చేసి.. అఖిల్ తనను లైంగికంగా వేధించాడని, బ్లాక్ మెయిల్ చేశాడని ఫిర్యాదు చేసింది. 2021-2024 మధ్య కాలంలో అఖిల్ తన ఫ్యాక్టరీలో పనిచేస్తున్నప్పుడు ఈ వేధింపులు జరిగినట్లు ఆమె ఆరోపించింది. ప్రస్తుతం జితేందర్‌ను ఇరికించడానికి కుట్ర పన్నినందుకు, అత్యాచారం ఆరోపణల నేపథ్యంలో అఖిల్ ఖాన్‌ను అరెస్టు చేశారు. యాసిడ్ దాడికి ఉపయోగించిన మోటార్‌బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

## ఆరెస్సెస్ కార్యకలాపాలపై ఆంక్షలు..

## సిద్ధరామయ్య ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు

బె?ంగళూరు అక్టోబరు 28 రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాల వ్యవహారంలో కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో ఆరెస్సెస్ తదితర సంస్థల కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ సిద్ధరామయ్య ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు మంగళవారం మధ్యంతర స్టే విధించింది. తదుపరి విచారణను హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ నవంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.ఆరెస్సెస్ ఏర్పడి వందేళ్లయిన నేపథ్యంలో భారీస్థాయిలో కవాతులు నిర్వహించేందుకు రాష్ట్ర బీజేపీ నాయకులు సిద్ధమయ్యారు. ఈ తరుణంలో సిద్ధరామయ్య ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రైవేటు సంస్థలు, సంఘాలు తమ కార్యకలాపాల కోసం ప్రభుత్వ మైదానాలు, రహదారులు, బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థల ఆవరణలను వినియోగించుకోవాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి చేసింది.ఈ మేరకు అక్టోబర్ 18న కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అన్ని జిల్లాల యంత్రాంగాలను ఆదేశించింది. అయితే రాష్ట్రంలో అరెస్సెస్‌ను నిషేధించే ఉద్దేశంతో సిద్ధరామయ్య ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

## గంగాధర పాఠశాల

## ఇష్యూపై బండి సీరియస్

కరీంనగర్ అక్టోబరు 28 కరీంనగర్ జిల్లా గంగాధరలోని ఒక పాఠశాలలో అటెండర్ చేతిలో విద్యార్థినులు లైంగిక వేధింపులకు గురైన సంఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ విషయంపై కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. వెంటనే కరీంనగర్ గ్రామీణ ఏసీపీతో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికితీయాలని ఆయన పోలీసులను ఆదేశించారు.గంగాధరలోని పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న యాకుబ్ అనే వ్యక్తి, బాలికల ఫొటోలను మార్ఫింగ్ చేసి బెదిరిస్తున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా, అసభ్యకరమైన వీడియోలు చూపిస్తూ విద్యార్థినులను లైంగికంగా వేధించినట్లు బాధితులు వాపోయారు. ఈ విషయం బయటకు తెలియడంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు.ఈ క్రమంలో దీనిపై స్పందించిన బండి సంజయ్ పోలీసులకు కీలక సూచనలు చేశారు. నిందితుడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని పోలీసులు ఆయనకు వివరించారు. నిందితుడి వద్ద ఉన్న ఫోన్‌ను, ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకోవాలని, అందులోని వీడియోలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపాలని బండి సంజయ్ సూచించారు. ఈ ఘటన వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో కూడా విచారణ జరపాలని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# కవితకు అర్వింద్ సలహా

# యాత్రతో తీహార్ కు వెళ్లండి...

హైదరాబాద్ అక్టోబరు 28 ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కవిత చేపట్టిన 'జనం బాట' యాత్రపై ఆయన తీవ్రంగా స్పందించారు.అసలు కవిత ఎవరు? జాగృతి ఏంటి?" అని ప్రశ్నించారు. కవిత 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు దారితీస్తుందని, మూడు నాలుగేళ్లలో ఆమె ఆశయం నెరవేరుతుందని ఎద్దేవా చేశారు. గతంలో కాంట్రాక్టర్లు ఆమె వేధింపులకు భయపడి పారిపోయారని ఆరోపించారు. అణగారిన వర్గాల విద్యార్థులు ఎదగకూడదనే కుటిల ఆలోచనతోనే కల్వకుంట్ల కుటుంబం బీసీ, ఎస్సీ, ఎస్టీల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆపిందని విమర్శించారు. ఒక తరాన్ని మొత్తం అణగదొక్కిన చరిత్ర వారిదని మండిపడ్డారు.ఎమ్మెల్సీ పదవికి కవిత చేసిన రాజీనామాను వెంటనే ఆమోదించాలని బీజేపీ తరఫున మండలి ఛైర్మన్‌కు లేఖ రాస్తున్నట్లు అరవింద్ తెలిపారు. "రేవంత్ రెడ్డికి, కవితకు మధ్య ములాఖత్ ఏంటి? ఆమె రాజీనామాను ఎందుకు ఆమోదించడం లేదు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కవితతో రేవంత్ రెడ్డి కొత్త పార్టీ పెట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిద్దరూ బిజినెస్ పార్ట్‌నర్లు అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.ఇదిలా ఉండగా, ఎమ్మెల్సీ కవిత 'జనం బాట' పేరుతో తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర దాదాపు నాలుగు నెలల పాటు, వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు కొనసాగనుంది. ఈ పర్యటనలో తన తండ్రి కేసీఆర్ ఫోటో లేకుండా, కేవలం ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోతోనే ఆమె ప్రజల్లోకి వెళ్లడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

## రేవంత్ సూచనలతో లొంగిపోయాము

## అజ్ఞాతం వీడిన చంద్రన్నా, బండి ప్రకాశ్

హైదరాబాద్, అక్టోబరు 28 తెలంగాణ డీజీపీ ముందు మావోయిస్టు కీలక నేతలుప్రసాదరావు అలియాస్ చంద్రన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాశ్ సరెండర్ అయ్యారు. మావోయిస్టు లొంగుబాటులో తెలంగాణ రాష్ట్ర కీలక ఆపరేషన్ నిర్వహిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు చంద్రన్న అజ్ఞాతం వీడారు. జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. చంద్రన్న కేంద్ర కమిటీలో కీలక సభ్యుడిగా పనిచేశారు. అనారోగ్య పరిస్థితులు.. ఆపరేషన్ కగార్ వల్ల తాము లొంగిపోయామని మావోయిస్టులు చెప్పారు. రేవంత్ సూచనాలతోనే జనజీవన స్రవంతిలోకి వస్తున్నామన్నారు. అయితే ఇది లొంగుబాటు కాదు.. రాబోయే రోజుల్లో ప్రజల కోసమే వస్తున్నామని స్పష్టం చేశారు. తాము ఎలాంటి డబ్బులు ఆశించడం లేదన్నారు. చాలా మంది చనిపోయారు.. మా సిద్ధాంతం మేరకు ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మావోయిస్టు పార్టీలో అంతర్గత చీలికలు జరిగాయని సరెండర్ నక్సలైట్లు తెలిపారు. దేవోజి సీపీఐ మావోయిస్టు కార్యదర్శిగా ఉన్నారు.. ఎవరి మార్గం వాళ్ళు ఎంచుకున్నారు.. మేము ఎంచుకున్నామని బండి ప్రకాష్, చంద్రన్న తెలిపారు. సోని వర్గం మమ్మల్ని వ్యతిరేకేస్తోందని.. మాకు కూడ ప్రజాల మధ్య పనిచేసే క్యాడర్ ఉంది.. దేశమంతా పనిచెయ్యడానికి ఉందని తెలిపారు. ఇప్పటివరకు ఉద్యమంలో పీడిత ప్రజల కోసమే పని చేశామని , భవిష్యత్తులో కూడా ప్రజల కోసమే పని చేస్తామని తెలిపారు. మా సిద్ధాంతం ఓడిపోలేదు, ఓడించడం ఎవరితరం కాదని వారు తెలిపారు. మా భావాజాలంతో భవిష్యత్తులో మరింత మంది ముందుకు వచ్చే అవకాశం ఉందని.. ప్రజల మధ్య ఉండి సేవ చేయాలనుకున్నామన్నారు. ఆయుధాలను పార్టీకి ఇచ్చి వచ్చామని తెలిపారు. చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని.. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుండి బయటికి వచ్చి జనజీవన స్రవంతి లో కలిశారని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. పుల్లూరి ప్రసాద్ రావ్ ఏ చంద్రన్నా ది పెద్దపల్లి మండలం , 15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడి గా ఉన్నాడు.

మొదట రాడికల్ స్టూడెంట్ గా తన ప్రస్థానాన్ని స్టార్ట్ చేశాడు . 1980 లో కిషన్ జీ కి కొరియర్ గా చేశాడు. 2008 లోనే కేంద్ర కమిటీ మెంబర్ గా చంద్రన్న ఉన్నాడు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీ గా ఉన్నాడని డీజీపీ తెలిపారు. అక్టోబర్ 21 నాడు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతి లో కలిశాడని.. చంద్రన్నా ఆరోగ్యం కూడా సహకరించకాపోవడం తో అజ్ఞాతం వీడారన్నారు.

## ప్రభుత్వ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి:

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈనెల 27 నుండి వచ్చే నెల రెండు వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం అధికారులతో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వ సేవల్లో నిజాయితీ పెంపొందించాలని అన్నారు. ప్రజా సేవలో పారదర్శకత, బాధ్యత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతి ఉద్యోగికి పనిలో జవాబుదారీతనం ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14432, లోగో కు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఆర్డీవో మహేశ్వర్, జెడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర ఇంటి నుంచి తక్షణమే ఖాళీ చేయండి.....

## తాసిల్దార్ ధోనిస్ల్రెడ్ ఆదేశం.



రుద్రవరం. మండల కేంద్రం రుద్రవరంలోని చంద్రునిపేటలో నివాసముంటున్న పోలా నారాయణ ఇంటిని మండల తాసిల్దార్ ధోనిస్ల్రెడ్ సోమవారం సాయంత్రం సందర్శించి, తనిఖీ చేశారు. పోల నారాయణ నివసిస్తున్న మట్టి పైకప్పు గృహం తీవ్ర ప్రమాదకర స్థితిలో ఉందని తాసిల్దార్,గుర్తించారు. దీంతో, ఆ ఇంటిని తక్షణమే ఖాళీ చేయాలని నివాసి అయిన పోల నారాయణకు తాసిల్దార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదం జరగకముందే నివాసిని సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు చర్యలు చేపట్టాలని, ఇంటిని వెంటనే ఖాళీ చేయించడంతో పాటు, నారాయణను అక్కడి నుంచి తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వీఆర్వో మరియు వీఆర్ఏలకు ఆదేశాలు జారీ చేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో తుడా ఛైర్మన్,

## జబర్దస్త్ నటుడు రాకేష్

శ్రీకాళహస్తి కార్తీక మాసం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, జబర్దస్త్ నటుడు రాకేష్ కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు. ముందు గా వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఛైర్మన్ కొట్టె సాయి స్వాగతం పలికారు తరువాత స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్ర పటం తీర్ధ ప్రసాదాలు ఆలయ ఛైర్మన్ అందజేశారు. ఆలయం వెలుపల రాకేష్ ను చుసిన అభిమానులు చరవాణి లో ఫొటో లు తీసుకన్నారు. మరి కొంతమంది సెల్ఫీ దిగారు

# మంత్రివర్యా మా పుల్కల్ మండల రోడ్లను సందర్శించండి

## పలుమార్లు ఈ రోడ్డు విషయమై పత్రికల్లో కథనాలు వచ్చిన స్పందించని అధికారులు

## ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే జంకుతున్న జనం

## పుల్కల్ మండలంలో పలుచోట్ల ఇదే పరిస్థితి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 28 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి పుల్కల్ మండలంలోని, రహదారులు ప్రయాణికులకు ప్రాణ సంఘటనగా మారాయి, ఈ రహదారుల వెంబడి ప్రయాణించాలంటే జంకుతున్న జనం, గత (బి ఆర్ ఎస్) ప్రభుత్వం హయాంలో, నియోజకవర్గంలోని పలు మండల గ్రామాలలో, రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది, (బిఆర్ఎస్) ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో, ఈ రోడ్ల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు, ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, మంత్రి దామోదర్ రాజనర్సింహ, నియోజకవర్గంలోని అన్ని మండలాలు తిరిగి, ఆగ మేఘాల మీద, రోడ్లకు నిధులు కేటాయించి, ఆర్ (అండ్ బి ) పంచాయతీరాజ్ శాఖ, అధికారులకు, నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ, అధికారులు, టెండర్ వేసి, కాంట్రాక్టర్కు , ఈ యొక్క రోడ్ల పనులు అప్పజెప్పారు, సదురు కాంట్రాక్టర్, ముద్దయిపేట చౌరస్తా నుండి, సంగుపేట్ ఎక్స్ రోడ్ జాతీయ రహదారి 161, వరకు తూతు మంత్రంగా రోడ్లపై కంకర వేసి వదిలేశాడు, ఈ రహదారి వెంబడి ఎమ్మెస్ ఇండస్ట్రీస్ స్పిరిట్, లిక్కర్ కంపెనీకి సంబంధించిన భారీ వాహనాలు, అలాగే ముది



మాణిక్యం,వద్ద గల శుద్ధ లారీలు, రహదారి వెంబడి వెళ్తుంటే, వాటి వెనుక వచ్చే దస్టుతో, ఈ రోడ్డు వెంబడి ప్రయాణించే వాహన చోదకులు అష్ట కష్టాలు పడుతూ ప్రాణాలు అరచేతుల పెట్టుకొని, డస్ట్ కళ్ళల్లో పడి గాయాలపాలయి, దవాఖానాలకు ఎన్నో డబ్బులు వెచ్చించుకొని, వేరే గత్యంతరం లేక ఈ రోడ్డు వెంబడి ప్రయాణిస్తున్నారు, ఈ రోడ్డు మీద కంకర వేసి సంవత్సర కాలం గడిచిపోయిన, బిటి రోడ్డు వేయకపోవడంతో, మొన్నటి వరకు కురిసిన భారీ వర్షాలకు, రోడ్డు మీద ఉన్న కంకర మొత్తం వెళ్ళిపోయి, రోడ్డు మొత్తం గుంతల మయంగా మారి వాటిలో నీరు నిలిచి, రోడ్డేదో గుంతేదో తెలియకుండా, పోయింది, దీంతో ప్రయాణికులు మరింత ప్రాణ సంఘటనగా మారింది ఇప్పటికైనా మంత్రి దామోదర్ రాజనర్సింహ, వెంటనే స్పందించి,ఈ రోడ్డును గుర్తించి, ముద్దాయి పేట్ నుండి సంగ్పేట్ ఎక్స్ రోడ్ వరకు, బీటీ రోడ్డు, పనులు ప్రారంభించి రోడ్డు వేయించగలరని, వాహనదారులు ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు........

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో ప్రతిభ కనబరిచిన సాధన విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి

### విద్యార్థి ముల్లా అక్రమ్ ను అభినందించిన స్కూల్ కరస్పాండెంట్ దండు భాస్కర్.



తుగ్గలి: 69వ స్కూల్ గేమ్స్ ఫౌండేషన్ అండర్ -14 క్రికెట్ విభాగంలో తుగ్గలి సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థి ముల్లా అక్రమ్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ తెలియజేశారు.మంగళవారం రోజున ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులకు క్రీడలు కూడా చాలా అవసరమని,క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయని ఆయన తెలియజేశారు.పెరవలి గ్రామానికి చెందిన సాధారణ గ్రానైట్ వర్కర్ ముల్లా అనీఫ్ కుమారుడు ముల్లా అక్రమ్ క్రికెట్ పోటీలలో మెరుగైన ప్రదర్శనను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ఆయన తెలియజేశారు.సాధనా విద్యానికేతన్ నందు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు గతంలో రోప్ స్కిప్పింగ్ పోటీలలో జాతీయస్థాయిలో ఎంపిక కావడం,నేడు క్రికెట్ పోటీలలో రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం చాలా సంతోషకరమని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి ముల్లా అక్రమ్ ను సాధనా విద్యానికేతన్ కరస్పాండెంట్ దండు భాస్కర్,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అళ్లగడ్డలో భారీ వర్షం

ఆళ్లగడ్డ రాష్ట్రవ్యాప్తంగా ముంతా తుఫాన్ ప్రభావం కొనసాగుతోంది. ఈ తుఫాన్ కారణంగా రాయలసీమ ప్రాంతంలో, ముఖ్యంగా సిరివె ళ్ల మండల పరిధిలోని గ్రామాలలో నిరంతర వర్షపాతం నమోదవుతోంది.

రాష్ట్ర కనీస వేతన సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ

మండల పరిధిలోని"ప్రతి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మట్టి మిద్దెలలో నివసించే వారు సురక్షిత ఇళ్లకు తరలివెళ్లాలి. పశువుల కొట్టాల వద్ద విద్యుత్ తీగల పట్ల జాగ్రత్తగా ఉండాలి. కరెంటు తీగలు, చెట్ల కింద, నీటి గుంతల దగ్గరగా వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు.

ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ గారు తమ కార్యాలయంలో "తుఫాన్ ఎఫెక్ట్ కంట్రోల్ రూమ్" ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ఆళ్లగడ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను వెంటనే తెలియజేయవచ్చు. ప్రజలు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే, కార్యాలయ సెల్ 9993339350 నంబర్కు కాల్ చేసి సహాయం పొందవచ్చని పేర్కొన్నారు. అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కలిసి తుఫాన్ పరిస్థితిని పర్యవేక్షిస్తూ, అవసరమైన సహాయం అందిస్తున్నారు అని తెలియజేశారు.

## కరకట్ట.. ప్రమాదం జరిగితే ఎట్టా

శ్రీకాళహస్తి అక్టోబర్ 28 సువర్ణముకి నదిలో ప్రస్తుతం వర్షాల కారణంగా ప్రవాహ ఉధృతి కొనసాగుతుంది. కట్టా చివరి భాగంలో నిలబడి కొందరు యువకులు చేపలు పడుతున్నారు. వాళ్లను చూసేందుకు అక్కడున్న పిల్లలు నివాస గృహస్తులు అక్కడకు చేరుతున్నారు. వర్షాలకు కట్టపై జారుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే కాపాడేందుకు కష్టతరమే మరి వీటిని నిలువరించేలా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది

## పత్తి పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభం

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాలో పత్తి పంట కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖాధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిసిఐ (%జజ×%) సంస్థ సమయానికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి పత్తి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ సౌకర్యం కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు పత్తి అమ్మకానికి సంబంధించిన స్లాట్‌లను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ఎవోలు, ఎఈవోలు రైతులకు కపాస్ కిసాన్ యాప్ వినియోగం గురించి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు తేమ శాతం కారణంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వారి పంటకు ఖచ్చితంగా మద్దతు ధర అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.



ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, కాటన్ పర్చేసింగ్ ఆఫీసర్స్ ఓం బూట్లే, ఈరన్నతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి:

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం నిర్మల్ గ్రామీణ మండలం అనంతపెట్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన టెంట్, తదితర సౌకర్యాలను పరిశీలించారు. తప్పనిసరిగా సరిపడినన్ని గన్ని సంచులు, టార్పాలిన్లు, తేమ యంత్రాలు, తూకపు యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు రైతులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. సరిపడినంత మంది సిబ్బంది ప్రతిరోజూ కొనుగోలు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వివరాలు, మద్దతు ధర, టోల్ ఫ్రీ నంబర్, తదితర వివరాలు రైతులకు తెలిసేలా బ్యానర్లను ప్రదర్శించాలని చెప్పారు. రైతులతో ప్రతి రైతు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి మాత్రమే అమ్మాలని సూచించారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని చెప్పారు. ప్రైవేటు వ్యక్తులను నమ్మి మోసపోవద్దని చెప్పారు. తప్పనిసరిగా తమ ధాన్యాన్ని శుభ్రపరచిన తర్వాతనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. దీని ద్వారా రైతులకు అధిక ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**అక్టోబర్ 28, 2025- నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలకు సంబంధించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27 వ తేదీ నుంచి, నవంబర్ రెండవ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విజిలెన్స్ ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో విజిలెన్స్ ఇన్స్ పెక్టర్ రవీందర్ సంతోషం, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు.

## వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులు వేగవంతం

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**అక్టోబర్ 28, 2025- నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో, ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో జరుగుతున్న ఈ పనులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల భవనాలు, రహదారులు, ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు.

కళాశాల ప్రధాన భవనం, రోడ్డు నిర్మాణం, బాలక, బాలికల వసతి గృహాలు, ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ వసతి గృహాలు, అతిథి గృహం, ఇతర విభాగాల పనులు ప్రస్తుతం ప్రగతిలో ఉన్నాయని తెలిపారు.

విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి, అన్ని సదుపాయాలతో కూడిన ఆధునిక కళాశాలను రూపుదిద్దుతున్నామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## సీఎంఆర్ సరఫరా వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్



**అక్టోబర్ 28, 2025 ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (CMR) సరఫరా ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులు, రైస్ మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సి.ఎం.ఆర్ సరఫరా పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సన్నబియ్యం మిల్లింగ్, సరఫరా పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని సూచించారు. సివిల్ సప్లై కమిషనర్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మిల్లర్లు సి.ఎం.ఆర్ సరఫరా చేయకపోతే ఆర్ఆర్ చట్టం కింద చర్యలు తప్పవని హెచ్చరించారు. 2023%-%24 సీజన్‌కు సంబంధించిన మిగిలిన నాన్ అకౌంటెడ్ మిల్లర్ల వద్ద ఉన్న సన్న బియ్యాన్ని తక్షణం సరఫరా చేయాలని ఆదేశించారు. డిసెంబర్ చివరి నాటికి వందశాతం సి.ఎం.ఆర్ సరఫరా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వారం మిల్లర్లు తమ సరఫరా పురోగతిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి నివేదికలు సమర్పించాలనీ ఆదేశించారు. బ్యాంకు రుణ సౌకర్యాల వినియోగంలో మిల్లర్లు తమ మిల్లింగ్ సామర్థ్యం, ఎఫ్ సి ఐ మార్గదర్శకాల మేరకే రుణాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హేచ్చరించారు. మిల్లర్లు సక్రమంగా సన్నబియ్యం మిల్లింగ్ చేసి, సమయానికి సివిల్ సప్లై గోదాములకు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.



ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, జిల్లా సివిల్ సప్లై అధికారి నందిని, డిఎం సుధారాణి, అధికారులు, పలు రైస్ మిల్లర్ల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం ప్రారంభం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు తేదీ: 22/10/2025(బుధవారం) నుండి తేదీ: 20/12/2025(గురువారం) నుండి కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏడవ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. భీమేశ్వర స్వామి ఆలయ లో సేవ సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను ఆలరించారు.

కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీకదీపం కార్యక్రమం ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సుహాసినిల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినిలకు ఆలయ అర్చకులు మరియు ఆలయ ఉద్యోగుల చేతుల మీదుగా వాయనం, పసుపు కుంకుమ, అక్షింతలు, గాజులు, స్వామి వారి ఫోటోను అందజేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఈశ్వర గారి సురేష్, ఏ ఈ ఓ జి .శ్రావణ్ కుమార్, ఏఈ రామకృష్ణారావు, పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్, జూనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్, మరియు ఇతర ఆలయ అర్చకులు వేద పండితులు పాల్గొన్నారు.

## సిపిఎం విధానాలే దేశాభివృద్ధికి మార్గదర్శం



రాయచోటి , సిపిఎం విధానాలే దేశాభివృద్ధికి మార్గదర్శకమనిసిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి తెలిపారు.మంగళవారం అన్నమయ్య జిల్లాకు చెందినమండెం సుధీర్ కుమార్ తో పాటు పలువురు సిపిఎం లో చేరారు.సుదీర్ఘకాలం పాటు వివిధ వామపక్ష పార్టీలలో, కమ్యూనిస్టుపార్టీల అనుబంధ సంఘాలలో, క్రియాశీలకంగా పనిచేసి, వామపక్ష పార్టీల విధానాలన్నింటికంటే, సిపిఎం పార్టీ విధానాలే ఈ దేశ అభ్యున్నతికి ప్రత్యామ్నాయం,ఆదర్శమని భావించిన మండెం సుధీర్ కుమార్ తో పలువురు కార్యకర్తలు సిపిఎం తీర్థం పుచ్చుకున్నారు. రాయచోటి పట్టణంలోని స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐ (ఎం) ఆఫీసులో, ఆ పార్టీ కేంద్ర కమిటీ, మరియు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు రమాదేవి, అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి రమాదేవి కండువాలు వేసి ఆహ్వానించడం జరిగింది. అనంతరం రమాదేవి మాట్లాడుతూ, సిపిఎం తో ప్రారంభించి సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్,లిబరేషన్, సిపిఐ వంటి వామపక్ష కమ్యూనిస్టు పార్టీలలో సుమారు 20 సంవత్సరాలు కాలం పాటు క్రియాశీలకంగా పనిచేసిన మండెం సుధీర్ కుమార్, తనతో కలిసి ఉద్యమాలలో పాల్గొన్న కొంతమంది, చివరికి ప్రజా అనుకూల విధానాలను అవలంబించే ఏకైక రాజకీయ పార్టీ సిపిఎం నే అని, ప్రజా సమస్యల పట్ల నిజాయితీగా, నికరంగా సిపిఎం మాత్రమే పోరాడుతున్నదని భావించి, విశ్వసించి తిరిగి పార్టీలోనికి రావాలని నిర్ణయించుకోవడం మంచి పరిణామం అని అన్నారు. సుధీర్ కుమార్ తో పాటు అతనితో కలిసి ఉద్యమాలలో పాల్గొన్న చుక్క వీరభద్ర, వండాడి రెడ్డి సుధాకర్, పులిమి వెంకటరమణ, గాలివీటి రామాంజులు, మధ్యాహ్నపు పందరయ్య, పరస రెడ్డి ప్రసాద్, నరసింహులు తదితరులను పార్టీలోకి ఆహ్వానించి, చేర్చుకోవడం జరిగిందని తెలిపారు. నేడు దేశంలో, రాష్ట్రంలో ఏర్పాటైన ప్రభుత్వాలు మనువాద మతోన్మాద విధానాలను అవలంబిస్తూ, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ప్రజలకు అనేక రకాల ఇబ్బందులను కలిగిస్తున్నాయని తెలిపారు. మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కారు చౌకగా అమ్మేస్తుంటే, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నోరెత్తకపోగా, ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవళంబిస్తున్న, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిర్వహించడానికి ప్రజానీకాన్ని పెద్ద ఎత్తున కదిలించి ఉద్యమించడానికి తగిన విధంగా పథక రచన చేసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్, పందికాళ్ళ మణి, రైతు సంఘం జిల్లా కన్వీనర్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి మాజీ ఎంపీ నామ నివాళ్లు మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు కు మాజీ ఎంపీ నామ పరామర్శ

**ఖమ్మం (ప్రతినిధి అక్టోబర్ 28 (ప్రజాబలం)** కేసీఆర్ కు బావ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి మరణ వార్త తెలిసిన వెంటనే మాజీ నామ నాగేశ్వరరావు హైదరాబాద్ నందు కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు. అనంతరం హరీశ్ రావు తో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినారు

## అవినీతి నిరోధించడంలో అందరు భాగస్వాములు కావాలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28:** విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ పై ఉద్యోగులకే కాకుండాప్రజలకు అవగాహన కల్పించి అవినీతిని నిరోధించడంలో అందరు భాగస్వాములు కావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైదరాబాద్ రూరల్ యూనిట్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ పి శ్రీనివాస్ రెడ్డి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్త, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అవగాహన వారోత్సవాల ద్వారా ఉద్యోగులలో, ప్రజలలో పూర్తి అవగాహన కల్పించి అవినీతి, అక్రమాలను నిరోధించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు విజిలెన్స్ ద్వారా ప్రభుత్వానికి రావలసిన అన్ని రకాల ఆదాయాలకు గండి పడకుండా చూడడం, ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అనవసర ఖర్చు అవినీతి జరగకుండ,ప్రభుత్వ వనరులను సహజ వనరులను దుర్వినియోగం కాకుండా కాపాడడం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ అన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా తమ తమ శాఖలలో క్రింది స్థాయి వరకు ఎక్కడ అవినీతి జరుగకుండా తమ



విధులలో పారదర్శకత, జవాబుదారీతనం తో విధులు నిర్వహించాలని సూచించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా డివిజన్, మండల మున్సిపల్ స్థాయిలో వారోత్సవాలు నిర్వహించాలని ఇందులో భాగంగా స్కూళ్లలో క్విజ్ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని విభాగాలు కూడా ఈ కార్యకలాపాలను చేపట్టి ఫోటోలు పంపాలన్నారు.



ప్రతి డిపార్ట్ మెంట్ నుండి ప్రజలకు ఏఏ సేవలు అందిస్తారనే అంశాలను ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అడిగిన సమాచారాన్ని ఏలాంటి సమస్యలు లేకుండా అందించాలన్నారు. విధి నిర్వహణలో ఏలాంటి వత్తిళ్లకు గురికాకుండా నిజాయితీగా సేవలందించాలన్నారు.

రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అవినీతిరహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వ అధికారులందరూ సహకరించాలన్నారు. ప్రభుత్వ నిధులు దారి మళ్లకుండా, అనవసరపు నిర్మాణాలు ఖర్చులు జరుగకుండా, అవినీతిని నిరోధించడమే విజిలెన్స్ ప్రధాన లక్ష్యమని అన్నారు. విజిలెన్స్ డిపార్ట్ మెంట్ కు ప్రతి డిపార్ట్ మెంట్ సహాయ సహకారాలు అందించాలన్నారు. అన్ని శాఖలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తూ అవినీతిరహిత సమాజానికి తోడ్పడాలన్నారు. విజిలెన్స్ శాఖ వారు ప్రారంభించిన టోల్ ఫ్రీ నెం.14432 ను ప్రజలందరు వినియోగించుకొని అవినీతి సమాచారాన్ని అందించాలని కోరారు.

అనంతరం కలెక్టర్ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు పోస్టర్ ను రిలీజ్ చేసి, సిబ్బందితో విజిలెన్స్ పరిపాలన ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, విజిలెన్స్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన మాటేటి కిరణ్



**ఖమ్మం (ప్రతినిధి అక్టోబర్ 28 (ప్రజాబలం)** ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ 2025 -28 కు 16 -11 -2025న జరగబోయే ఎన్నికలలో శ్రీ కురివెళ్ల ప్రవీణ్ కుమార్ గొడవర్తి శ్రీనివాసరావు ల ప్యానెల్ నుండి సెంట్రల్ ఈసీ మెంబర్గా పోటీ చేస్తున్న మాటేటి కిరణ్ కుమార్ మంగళవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో కొప్పు నరేష్ చిన్ని కృష్ణారావు చెరుకూరి కృష్ణమూర్తి గుర్రం ఉమా మహేశ్వరరావు గొడవర్తి నాగేశ్వరరావు కాంతారావు తూము లక్ష్మీనారాయణ బాదే రవి పొట్ల రామనాథం వంగవీటి హరీష్ నేరెళ్ల శేషగిరి మేడపైన లింగయ్య వీరితోపాటు వారి కుటుంబ సభ్యులు మాటేటి రామారావు మాటేటి నాగేశ్వరరావు మాటేటి రాకేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 :** ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.కేంద్ర విజిలెన్స్ కమిషన్ నిర్వహిస్తున్న విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో విజిలెన్స్ వారోత్సవాల సంబంధిత గోడ ప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 27వ తేదీ నుండి నవంబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులు,అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని,బాధ్యతగా పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.నిబద్ధతతో పనిచేస్తూ అవినీతి, అక్రమాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి.ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్,రెవెన్యూ, రవాణా,జాతీయ రహదారులు,రోడ్లు భవనాలు,విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని,ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు,తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని,జాతీయ రహదారుల సంస్థ అధికారులు హైదరాబాదు కరీంనగర్ చంద్రాపూర్ రహదారిపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, బాసర%-%లక్సెట్టిపేట్ రహదారిపై (రాష్ట్రీయ రహదారి%-%24) ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నందున భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, టోల్‌గేట్ వద్ద నిలిపి వున్న వాహనాలను తక్షణమే తొలగించాలని,ట్రాఫిక్ పోలీసు అధికారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని, నాళాలపై అనధికార నిర్మాణాలను వెంటనే తొలగించాలని, సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363 పక్కన ఉన్న అక్రమ హోటళ్ళు ,,వ్యాపార కార్యకలాపాలను వెంటనే తొలగించాలని, విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని, మిషన్ భగీరథ పైపులైన్లు రహదారి అంచుల్లో పాతే ముందు ఆర్ %ఁ బి శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు,హెచ్చరిక బోర్డులు,జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారాలు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శ్రీరాంపూర్ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు బస్ స్టాండ్ వెనుక భాగానికి మార్పులు,బస్ స్టాండ్‌కు సంబంధించిన అటవీ అనుమతి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మందమర్రి వంతెన వద్ద కూరగాయల వ్యాపారులు ఆక్రమించిన ప్రదేశాలను క్లియర్ చేయాలని, హైవేలకు వెళ్లే రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి మండల,గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులు,డ్రైవర్లు, ప్రజలను రోడ్డు భద్రత నియమాలపై చైతన్య పరచాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో లైసెన్సులు రద్దు అయిన వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను ప్రతి వారం ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన గడిపెద్దాపూర్ పాఠశాల ఆందోళనలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 28 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** అల్లాదుర్గం మండల పరిధిలోని, గడిపెద్దాపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శిథిలావస్థకు చేరుకుంది, వర్షం కురుస్తున్న సమయంలో, పాఠశాలలో ఉండేవారు, తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని, గడపాల్సిన దయనీయ దుస్థితి, దాపురించిందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు, పాఠశాల నిర్మించి 6, దశాబ్దాలు పూర్తయినందున, భవనం గోడలు పైకప్పు పెచ్చులు ఊడిపోతున్నాయి, పాఠశాలకు సందర్శనకు వచ్చే అధికారులుగాని, పాలకులుగాని, పట్టించుకుని, పాఠశాల మరమ్మతులకు సిఫారసు చేసిన దాఖలు లేకుండా పోయాయని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, విద్యార్థుల సంఖ్యకు, తరగతి గదులు అనుగుణంగా లేవని, విచారం వ్యక్తం చేస్తున్నారు, విద్యార్థుల ఉపాధ్యాయుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, పాఠశాలకు నూతన భవనాన్ని మంజూరు చేయించి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా, తరగతి గదులు నిర్మించాలని తల్లిదండ్రులు సూచిస్తున్నారు.

# జీవశాస్త్రాలలో నూతన ఆవిష్కరణలు నిరంతరం జరగాలి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 28** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ %ఱ% పి.జి. కళాశాల లో జంతుశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో జీవశాస్త్రాలలో నూతన ఆవిష్కరణలపై జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ డా.ఓదెలు కుమార్ అధ్యక్షత వహించి విద్యార్థులు ఎప్పుడికప్పుడు జీవశాస్త్ర రంగంలోని మార్పులను నేర్చుకోవాలని సూచించారు. జంతుశాస్త్ర విభాగాధిపతి డా.కె. గణేష్ మాట్లాడుతూ జీవశాస్త్రములో కృత్రిమ మేధస్సు ( ఏఐ), కొత్త మాలిక్యుల్ డిజైన్ చేయడం, మందుల ప్రభావాన్ని అంచనావేయడం సుస్థిరమైన ఉత్పత్తి విధానాల గురించి వివరించారు. సదస్సులో పాల్గొనిన స్పీకర్స్ డా.బి. విజయపాల్ రెడ్డి,డా.వి. అనిల్ కుమార్ బాక్టీరియాలు, ఈస్ట్ సెల్స్ ద్వారా మనకు కావలసిన పదార్థాలు ఎలా తయారు చేయబడుతాయో, ఏఐ ఆధారితత ఔషధ పరిశోధన ప్లాట్ ఫాం, జీనోమిక్ విశ్లేషణ పద్ధతుల గురించి తెలియజేసారు. అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.కె.రాజేంద్రం మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు విద్యార్థిని విద్యార్థులకు దోహదపడుతాయని సదస్సు నిర్వాహకులను అభినందించారు. సదస్సులో దాదాపు 100 మంది విద్యార్థులు, వివిధ రకాల విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. సదస్సు ముగింపులో జంతుశాస్త్ర అధ్యాపకులు ఎన్. మమత, రమేష్, వృక్షశాస్త్ర అధ్యాపకులు ప్రశాంత్, సాయికుమార్, అరుణ్ పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు.



# బద్ది పోచమ్మ ఆలయంలో నెత్తిన బోనాలతో బారులు తీరిన భక్తులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయంలో మంగళవారం రోజున భక్తులతో కిక్కిరిసిపోయింది. సోమవారం రోజున తమ ఇష్ట దైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు మంగళవారం రోజున బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని, బోనాలు సమర్పించడం ఆనవాయితీ గా వస్తున్నది. మంగళవారం వేకువజాము నుండే భక్తులు నెత్తిన బోనాలతో భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి డప్పు చప్పుల మధ్య లయబద్ధంగా నృత్యాలు చేస్తూ అంగరంగ వైభవంగా బద్ద పోచమ్మ ఆలయం వద్దకు చేరుకొని తమ తమ మొక్కులు చెల్లించుకుని, బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో క్యూ లైన్లు మొత్తం కిక్కిరిసిపోయాయి. బద్ది పోచమ్మ ఆలయం చుట్టూ నూతన నిర్మాణాలు జరుగుతున్నందున బద్దిపోచమ్మ ఆలయానికి వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. భక్తుల రద్దీ కారణంగా ఆలయ పరిసరాలు మొత్తం సందడిగా మారినాయి. బద్దిపోచమ్మ అమ్మవారి దర్శనానికి సుమారుగా రెండు గంటలకు పైగా సమయం పట్టింది. మంగళవారం రోజున ఆకాశం మేఘావృతమై ఉండటం వల్ల భక్తులకు కొంత ఊరట లభించింది.



## కె. కె 1 డిస్పెన్సరీ ని సందర్శించిన జి.ఎం రాధాకృష్ణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 28:**మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మంగళవారం మందమర్రిలోని కే.కే డిస్పెన్సరీని సందర్శించారు.

ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. సింగరేణి ఉద్యోగులకు ఎల్లవేళలా మంచి వైద్య సౌకర్యాలను కల్పించాలని, పరిశుభ్రత పాటించాలని వారు అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, మరియు ఐ ఈ డి (ఎస్.సి) కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



# సికాస కార్యదర్శి బండి ప్రకాష్ లొంగుబాటు



**చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 28** :మావోయిస్టు అనుబంధ సంఘం సికాస కార్యదర్శి బండి ప్రకాష్ ఏ ప్రభాత్ లొంగుబాట పట్టారు. మంగళవారం హైదారాబాద్ లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ఆయన లొంగిపోయారు. మంచిర్యాల జిల్లాలోని కోల్ బెల్ట్ ప్రాంతమైన మందమర్రి పట్టణంలోని పోచమ్మ ఆలయం ఏరియాకు చెందిన సింగరేణి కార్మికుడు బండి రామారావు, అమృతమ్మ దంపతుల రెండో కుమారుడైన ప్రకాశ్ 1982-84 మధ్య అప్పటి పీపుల్స్ వార్ అనుబంధ విద్యార్థి విభాగమైన రాడికల్ స్టూడెంట్ యూనియన్? (ఆర్.ఎస్.యూ) 'గ్రామాలకు తరలండి' కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. సింగరేణి కార్మిక సమాఖ్య(సికాస) ఆవిర్భావం తరువాత అందులో మిలిటెంటుగా పనిచేశారు. 1984 నవంబర్?లో మందమర్రికి చెందిన ఏఐటీయూసీ లీడర్ వీటీ అబ్రహం హత్య కేసులో జైలు జీవితం గడిపారు. ఆ తర్వాత వరంగల్? జైలు నుంచి ఆదిలాబాద్ సబ్ జైలుకు తరలించగా పీపుల్స్?వార్ నేతలు నల్లా అదిరెడ్డి, హుస్సేన్, ముంజం రత్నయ్యతో కలిసి జైలు నుంచి తప్పించుకున్నారు. కొంతకాలానికి బయటకు వచ్చి హేమను పెండ్లి చేసుకొని సాధారణ జీవితం గడిపారు. తిరిగి హైదరాబాద్?లో అరెస్టు అయిన ఆయనకు చర్లపల్లి జైలులో పీపుల్స్ వార్ అగ్రనేత శాకమూరి అప్పారావు తదితరులతో ఏర్పడిన పరిచయంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) పునరుద్ధరణ బాధ్యతను మావోయిస్టు పార్టీ ఆయనకు అప్పగించింది. ఇందులో భాగంగా రిక్రూట్‌మెంట్ కూడా నిర్వహించారు. అనేక కార్మక పోరాటాలకు నాయకత్వం వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మావోయిస్టులతో శాంతిచర్చల నేపథ్యంలో ఆసిఫాబాద్ సమీపంలోని మోవాడ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రకాశ్ అధ్యక్షత వహించారు. అయితే శాంతి చర్చలు విఫలమవడంతో మళ్లీ అజ్ఞాతంలో వెళ్లారు. కాగా, వయస్సు మీద పడటంతో పాటు షుగర్ వ్యాధితో బాధ పడుతున్న ఆయన అనారోగ్య సమస్యలతో లొంగిపోవాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. ఆయనపై తెలంగాణ ప్రభుత్వం రూ.25లక్షల రివార్డు ప్రకటించింది.



# అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు,

## రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ.

## దర్గా-కోటిలింగాల అంశంపై స్పష్టత ఇవ్వాలి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రాజన్న క్షేత్రంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న రీనోవేషన్ పనులు భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. మంగళవారం రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు, ఐదు నెలలుగా దేవాలయ పనులు ఎప్పుడు మొదలవుతాయి, ఎప్పుడు అభివృద్ధి పనులు పూర్తి అవుతాయి అనే అంశంపై స్పష్టత లేకుండా పనులు జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదు. అధికార పార్టీ మాత్రం తాము అభివృద్ధికి అడ్డుగా మారుతున్నామనే తప్పుడు ప్రచారం చేస్తుంది. కానీ మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధికి వ్యతిరేకం కాదని ప్రతాప రామకృష్ణ స్పష్టం చేశారు.

గత పది, 15 రోజులుగా పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్న ఆయన మేము వాటికి వ్యతిరేకం కాదు, అయితే కనీసం భక్తులకు రెండు నుంచి మూడు గంటలైనా రాజన్న ప్రధాన ఆలయంలో దర్శన భాగ్యం కల్పించాలని మేం, మే 14వ తేదీన బంద్ సమయం అఖిలపక్ష కమిటీ తరఫున డిమాండ్ చేసాం అని గుర్తు చేశారు.

కోటిలింగాలను తొలగించే ఆలోచన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని అదే సమయంలో ఆలయంలో ఉన్న దర్గాను అలాగే ఉంచి, కోటిలింగాలను మాత్రమే తొలగిస్తే మతపరమైన ఉద్విక్తలు తల ఎత్తే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం రెండు అంశాలపై సమాన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేకుంటే కోట్లాది మంది హిందువుల ఆత్మగౌరవం దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు.

దేవాదాయశాఖ సెక్యులర్ శాఖన, లేక మతపరమైన శాఖన..? అని ప్రశ్నించిన ప్రతాప రామకృష్ణ. పవర్ ప్రజెంటేషన్ రోజున కూడా అధికారులు దర్గా అంశంపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇది భక్తుల్లో అనుమానాలు కలిగిస్తుందని విమర్శించారు.

వేములవాడలో హిందూ, ముస్లిం వర్గాలు శతాబ్దాలుగా సామరస్యంగా జీవిస్తున్నప్పటికీ, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆ సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఈ అంశంపై స్పందించాలని కోరారు.

భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా, రెండు వర్గాల మధ్య సమతౌల్యం ఉండేలా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. దేవాదాయ శాఖ ఒక వారం రోజుల్లో దర్గా అంశంపై స్పష్టత ఇవ్వాలి, లేకపోతే బీజేపీ భవిష్యత్ కార్యాచరణలో రాజీ ఉండదన్నారు. ఇది కేవలం బిజెపి సమస్య కాదు, యావత్ హిందూ సమాజ ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయం. అవసరమైతే మళ్లీ వేములవాడ బంద్ కు పిలుపునిస్తామని ప్రతాప్ రామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, వివేక్ రెడ్డి, సాయి, బిల్లా కృష్ణ హరి, మహంకాళి శ్రీనివాస్, రేగుల రాజ్ కుమార్, రేనికింది అశోక్, కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కురిక్యాల జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు సస్పెన్షన్

కరీంనగర్ గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ ఎండి.యాకుబ్ పాషా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటనలో సంఘటనను ఉన్నతాధికారులకు నివేదించడం, వాస్తవాలు దాచడం, నిర్లక్ష్యం కారణంగా జడ్పీహెచ్ఎస్ కురిక్యాల గ్రేడ్-2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధులనుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో వెంటనే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముగ్గురు సభ్యుల అధికారుల బృందాన్ని విచారణకు ఆదేశించారు.విచారించిన బృందం తమ నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించింది. ప్రధానోపాధ్యాయురాలు కమల జరిగిన సంఘటనను దాచిపెట్టాల్సిందిగా పాఠశాల సిబ్బందిని బెదిరించారని, విద్యార్థుల భద్రతను ఆమె విస్మరించారని, జరిగిన సంఘటనను ఉన్నతాధికారులకు తెలియజేయకుండా వాస్తవాలు దాచారని విచారణ కమిటీ తమ నివేదికలో వెల్లడించింది.దీంతో కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.కమలను విధులనుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అమలులో ఉన్నంతకాలం ప్రధానోపాధ్యాయురాలు కమల ముందస్తు అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళరాదని ఆదేశించారు. ఈ ఘటనలో ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా ఇదివరకే సస్పెన్షన్ అయిన విషయం తెలిసిందే.

# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!

**ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు**
**బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా**
**రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ**
**వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం ఎంపీ ఆర్ఆర్ఆర్**













**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 28 (ప్రజాబలం)** ఖమ్మం వర్ధిల్లు వెయ్యేళ్లు జీవించు నూరేళ్లు తరించే నీవాళ్లు స్మరిస్తూ అయినోళ్లు నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతీ పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో

మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా....

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో వెంపటి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలో బెల్లం శ్రీను ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిగొండ మెయిన్ సెంటర్ లో దేవరపల్లి అనంత రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఎం.వి. పాలెంలో మందపల్లి నాగమణి ఆధ్వర్యంలో శీనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. గ్రెయిన్ మార్కెట్ ఏరియాలో భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో, ఖమ్మం ఖానాపురంలో ని శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అయ్యప్పస్వాములకు డీసీసీ నాయకులు గుర్రాల శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కాల్వఒడ్డులో అన్న క్యాంటీన్ లో మద్ది కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ ఆధ్వర్యంలో రామన్నపేటలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఖమ్మం నగరంలో పారా ఉదయ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బాణాసంచాలను కాల్చారు. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథబాబు ఆధ్వర్యంలో వెంకటగిరిలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో ఉడుముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. సింగరేణి మండలంలో జరిగిన శీనన్న జన్మదిన వేడుకల్లో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఇంకా అనేక ప్రాంతాల్లో శీనన్న జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు

## పండితాపురం లో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేస్తున్న మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి అక్టోబర్ 28 (ప్రజాబలం)** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు పొంగులేటి ముఖ్య అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పొంగు లేటి అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పొంగులేటి శ్రీనన్న అభిమానులకు ఈరోజు ఒక పండుగ రోజు అని పుట్టినరోజులు అందరికీ వస్తాయి, సంవత్సరాలు క్యాలెండర్లు మాత్రమే మారుతుంటాయని, పుట్టినందుకు జీవితంలో ఏదైనా సేవ చేయాలని తపన పడేవాళ్లు కొంతమంది మాత్రమే ఉంటారని, అలాంటి వ్యక్తుల జాబితాలో మన పొంగులేటి శ్రీనన్న అన్నా నాకు ఆపద ఉందని పిలిస్తే ఎక్కడ ఉన్నా మనకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సహాయం చేసే వ్యక్తి అని, అభివర్ణించారు. ప్రజల కోసం నిత్యం శ్రమిస్తూ, చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి వ్యక్తిని గుర్తుపట్టి పలకరించుకుంటూ క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ ఎవరికి ఏమి కావాలో తెలుసుకుని వాటిని అక్కడికక్కడే పరిష్కరించుకుంటూ ముందుకెళ్తే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు పొంగులేటి అని, నేడు మంత్రిగా



ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తూ గతంలో ఎవరు చేయలేని విధంగా భూ సంస్కరణలు చేపట్టి ప్రతి యజమానికి భూమిపై శాశ్వతమైన హక్కు కల్పించే విధంగా సంచలనమైన నిర్ణయాలు తీసుకున్నారని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇల్లు లేని పేదలను గుర్తించి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా, ఎవరికి డబ్బులు ఇవ్వకుండా ప్రతి సోమవారం ఇండ్ల యొక్క స్థితిని బట్టి డైరెక్ట్ గా ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు వేయడం జరుగుతుందని, ఒక మంత్రి గానే కాకుండా ఒక మహా వ్యక్తిగా దమ్ము ధైర్యం ఉన్న కీర్తిశేషులు దివంగత నేత డాక్టర్ వైయస్సార్ తర్వాత ఇలాంటి వ్యక్తిని చూస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ జక్కంపూడి వెంకటేశ్వర్లు అంబడిపూడి సత్యం, మేకల మల్లికార్జునరావు ఎస్ కే రబ్బానీ పాషా, మేకల మహేష్ బాబు శీలం పుల్లయ్య గుగులోత్ రవి దే రంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ చల్ల మల్లయ్య భూక్య నాగేంద్రబాబు పాడబండ్ల ప్రసాదు బండి లక్ష్మీనర్సు బండి ఉపేందర్ చల్ల పెద్ద మల్లయ్య బండి ఎల్లయ్య జలగం శ్రీను మేకల లక్ష్మీనారాయణ బానోతు లక్ష్మ చింతల వెంకటేశ్వర్లు బొడ్డు లక్ష్మీనారాయణ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రాతన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సిరి

**ఆశ్రమ పాఠశాలలో తెలుగు టీచర్ ను నియమించాలని అధికారులకు ఆదేశాలు జారీ.**
**ఉల్లి రైతుల గ్రేడింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్.**







తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ.సిరి మంగళవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భాగంగా పాఠశాల తరగతి గదులను,వసతి గృహాలను మరియు వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె మాట్లాడుతూ పిల్లలకు ప్రభుత్వ మెనూ ఆధారంగా భోజన సౌకర్యాన్ని కల్పించాలని,పాఠశాల యందు అన్ని మెరుగైన వసతులను కల్పించాలని, వంటశాల యందు పరిశుభ్రతను పాటించాలని ఆమె తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో సంభాషిస్తూ ఆశ్రమ పాఠశాలలో గల వసతుల గురించి, లోటుపాటుల గురించి విద్యార్థుల ద్వారా అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాల యందువిద్యార్థుల కోసం వండిన భోజనాన్ని భుజించి ఇదేవిధంగా భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆశ్రమ పాఠశాల యందు తెలుగు టీచర్ లేనందున విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి వెంటనే తెలుగు టీచర్ ను నియమించాలని మండల విద్యాధికారికు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల యందు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు తెలియజేశారు. ఆశ్రమ పాఠశాల యందు గల విద్యార్థులకు సంబంధించి మరుగుదొడ్ల మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే వాటి సమస్యలను పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అదేవిధంగా రాతన గ్రామ సమీపంలో ఉల్లి రైతులు చేస్తున్న ఉల్లిగడ్డ గ్రేడింగ్ ను పరిశీలించారు. రైతుల ద్వారా వారి సమస్యలను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. రైతులందరూ ఉల్లిగడ్డను సరిగ్గా గ్రేడింగ్ చేసుకొని మార్కెట్ కు తరలిస్తే ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని ఆమె రైతులకు తెలియజేశారు. త్వరలోనే ప్రభుత్వం అందజేసే ఉల్లి పంట నష్టపరిహారం కూడా రైతులు ఖాతాలో జమవుతుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్,తుగ్గలి తహసిల్దార్ రవి,తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్,ఈఓఆర్డి శ్రీహరి, మండల విద్యాధికారులు రమా వెంకటేశ్వర్లు, మాలతి,మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు,ఏపీవో హేమ సుందర్,ఆర్ఐ వెంకటరాముడు,రాతన విఆర్ఓ నాగేంద్ర,పంచాయతీ కార్యదర్శి శివ, రాతన గ్రామ టిడిపి నాయకులు మనోహర్ చౌదరి,వ్యవసాయ శాఖ అధికారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com